సాధన
గత వారం జిల్లాల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-8-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 198 పేజీలు: 12 వెల: 6.50

తెరచుకున్న శబరిమలై ఆలయం

గాజా పౌరులకు వీసాలు నిలిపివేసిన యుఎస్

9లో



ఆదివారం న్యూఢిల్లీలో ప్రాజెక్టులు ప్రారంభించి, నిర్మాణ రంగ కార్మికులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## వికసిత్ భారత్‌కు 'ఢిల్లీ' ఒక నమూనా

### రూ. 11వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించాం

### దేశంలో మొట్టమొదటి 8 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేలు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశరాజధాని ప్రాంతం, రాజధాని నగరం చుట్టూ బిజెపి పాలన కొనసాగుతోందని, దీన్ని చూసే కొందరు ఓర్వలేకపోతున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బిజెపి భారీ ఎత్తున చేపట్టిన అభివృద్ధిని చూసి వారికి వణుకు ప్రారంభం అయిందన్నారు. మనకే ఢిల్లీ ప్రజల ఆశీర్వాదాలు ఉన్నాయని చూపిస్తుందని కొందరు దీన్ని తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వారంతా ప్రజలకుదూరంగా ఉన్నారన్నారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో దాదాపు రూ.11 వేల కోట్ల విలువైన రెండు కీలకమైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. వీటిలో ఢిల్లీ సెక్షన్ లోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ 2 ఉన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ, హర్యానా ముఖ్యమంత్రులు రేఖ గుప్తా, నయాబ్‌సింగ్ సైనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ముండ్కాలో రోడ్ షో నిర్వహించారు. ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కనెక్టివిటీ లభించనున్నది. >>2

# వర్షపు నీరు రిజర్వాయర్లకు మళ్లింపు

## జలవనరుల సంరక్షణతోనే భూగర్భ జలాల పెంపు

## వచ్చే 10,15 రోజుల్లోగా చెరువులకు, కాల్వలకు, చెక్ డ్యామ్‌లకు మరమ్మత్తులు!: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు 17, ప్రభాతవార్తప్రతినిధి:** నీటి వనరులను పూర్తి స్థాయిలో సంరక్షించిన్నపుడే భూగర్భ జలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో సాగు నీటి సంఘాల నిర్వహణపై సిఎం చంద్రబాబు తరచు సంబంధిత శాఖాధికారులతో ఇంటరాక్ట్ అవుతున్నారు,అందులో భాగంగా సమర్ధ నీటి నిర్వహణాంశంపై ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సిఎంఒ అందించిన సమాచారాన్ని అనుసరించి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలని సిఎం చంద్రబాబు అన్నారు. వెంటనే కాల్వల్లో పూడిక తీయాలన్నారు. పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహరణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీఆర్గనైజ్ చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 1000 టిఎంసిలు సర్ఫేస్ వాటర్ ఉండాలి... భూగర్భ జలాలు పెరగాలి. భూమిని జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు లేకుంటే.. వేయి అడుగులలోతు నుంచి నీటిని తోడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీని వల్ల మంచినీటి అవసరనాలకు ఉపయోగపడని ఫ్లోరైడ్ నీరు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే నీటిని తోడేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం కూడా అవుతుంది. సాగునీటి సంఘాలు భూగర్భ జలాలను పెంచే బాధ్యతనూతీసుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 40 లక్షల ఎకరాల బోర్ వెల్స్ మీద ఆధారపడ్డాయి. రాష్ట్రంలోని 19 లక్షల బోర్లు ఉంటే.. వాటి కోసం రూ. 8250 కోట్లు విద్యుత్ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. భూగర్భజలాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటే ఇందులో 50 శాతం ఖర్చును తగ్గించుకోవచ్చు.

వర్షాకాలంలో ముందు భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతున అందుబాటులో ఉండాలి. వర్షాకాలం తర్వాత ఎనిమిది మీటర్లకు తగ్గకుండా చూడాలి. ఈ విధంగా నీటిని సమర్ధవంతంగా నిర్వహించుకుంటే కరవు నివారణ అనేదే ఉండదు. సాగు నీటి సంఘాలు అంటే నీటిని తీసుకోవడమే కాదు.. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాల పైనా సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. నదీ తీర ప్రాంతంలో ఉన్న కొన్ని జిల్లాల్లో భూగర్భ జలాలపై దృష్టి పెట్టడం లేదు. తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో భూగర్భ జలాలు మరింత పెరగాలి. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగాం. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్ధంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం విజయవంతమైంది. హంద్రీనీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసిపట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని >>2



## కేంద్ర మంత్రులతో నారా లోకేష్ భేటీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈరోజు రాత్రి ఢిల్లీ వెళ్లనున్నారు. మంత్రి లోకేష్ సోమవారం ఈమేరకు పలువురు కేంద్రమంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రులతో భేటీఅయిన లోకేష్ రాష్ట్ర ప్రయోజనాలకోసం నిరంతరంశ్రమిస్తున్నారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టుల రాకతోపాటు వేగవంతంగా >>2

## నేడు ఢిల్లీకి సిఎం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు రాత్రికి ఢిల్లీ వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలోని పలు కీలక శాఖలకు చెందిన మంత్రులతో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కూడ చర్చించే ఛాన్స్ ఉందని సమాచారం. కాగా, ఈ రోజు జరుగుతున్న బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలోనే ఉపరాష్ట్రపతి అభ్యర్థి పేరును భారతీయ జనతా పార్టీ ఖరారు చేయనుంది. ఆ తర్వాత ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఈ నెల 21వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల సిఎంలు,ఉప ముఖ్యమంత్రులు, అలాగే కీలక నేతలు హాజరు కానున్నారు. ఇక,ఉప రాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముందుగా 20వ తేదీన ఎన్డీయే నేతల భేటీ జరుగనుంది. ఆ సమావేశంలో కూడ సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

## ఐటీ కంపెనీలను ఆకర్షించేలా టెక్‌హబ్స్ పాలసీ - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ప్రముఖ ఐటీ కంపెనీలను ఆకర్షించేలా ఎపి ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్స్ (ఎల్ఐఎఫ్‌టీ) పాలసీ (4.0)ని ప్రకటిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్చ్యూన్-500,ఫార్చ్యూన్-500 యూరప్,ఫార్చ్యూన్ గ్లోబల్-500,ఫారూ ్చ్యన్-1,000,ఫోర్బ్స్ గ్లోబల్-2000లో గత మూడేళ్ళలో ర్యాంకింగ్ పొందిన సంస్థలు ఐటి, ఐటిఇఎస్,గ్లోబల్ కేపబుల్ సెంటర్స్(జిసిసిల) ఏర్పాటుకు రాయితీతో భూములు కేటాయిస్తారు. ఒక బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉండాలనే నిబంధన విధించారు. వీటికి రాష్ట్రంలో ఎక్కడైనా నామమాత్ర ధరకింద ఎకరా 99 పైసలకు కేటాయిస్తారు. ఐటి,ఐటిఇఎస్‌లు ఏర్పాటు చేయాలనుకునే సంస్థలు మూడేళ్లలో కనీసం 3వేల మందికి ఉపాధి కల్పించాలని పాలసీలో పేర్కొన్నారు.

# రూ. 85 కోట్లతో ఫుడ్ టెస్టింగ్ కేంద్రాలు

## 5 రాష్ట్ర స్థాయి పరీక్షా కేంద్రాలు: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఆరోగ్యదాయక జీవనానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో సుమారు రూ.86 కోట్లతో 5 ఆహార నాణ్యతా పరీక్షా కేంద్రాల్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆ మేరకు మంత్రి తన కార్యాలయం ద్వారా ఒకప్రకటన విడుదల చేసారు. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ. 20 కోట్ల వరకు ఖర్చుపెడుతున్నామని చెప్పారు.

ఈ కేంద్రాల్లో సమకూరే అత్యాధునిక యంత్ర పరికరాల ద్వారా ఆహార పదార్థాల నమూనాలను పరీక్షిస్తారని చెప్పారు. వీటిల్లో తిరుమల, విశాఖలోని ల్యాబొరేటరీ నమూనాల పరీక్షలు మరో నెల రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ)తో కుదిరిన ఒప్పందం మేరకు ఈ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు.తిరుమల భక్తుల కోసం ప్రత్యేక రాష్ట్ర స్థాయి ల్యాబొరేటరీ అందుబాటులోకి వస్తుందన్నారు. శ్రీవారి భక్తుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా తిరుమలలో స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ ఏర్పాటు పనులు తుది దశకు చేరుకున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వచ్చే నెలాఖరునాటికి ఈ ల్యాబొరెటరీని వినియోగానికి సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యి ఘటన వల్ల భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు.

ఈ నేపథ్యంలో తిరుమలలో ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి ల్యాబొరేటరీని ఏర్పాటుచేసేందుకు నిర్ణయం జరిగిందన్నారు. ఎఫ్ఎస్ఎస్ఎఐతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి తిరుమలలో ల్యాబొరేటరీ ఏర్పాట్ల పనుల్ని గత ఏప్రిల్ నుంచి ప్రారంభించినట్లు చెప్పారు. తిరుమలలోని పిండి మిల్లు వద్ద అక్కడి అధికారులు అందజేసిన భవనాన్ని (12,000 చదరపు అడుగులు) ల్యాబొరేటరీ ఏర్పాటుకు అనుగుణంగా మారుస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.19 కోట్ల వ్యయం చేసే ఆహార నమూల పరీక్షలు చేసేందుకు గాను యంత్ర పరికరాలను ల్యాబొరెటరీలో సమకూరుస్తున్నామని చెప్పారు. ఈ ల్యాబొరెటరీలో అన్ని రకాల ఆహార పదార్థాల నమూనాలను పరీక్షిస్తారన్నారు. 24 గంటల పాటు ఈ ల్యాబబొరెటరీ పనిచేసేలా అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు. దేశవిదేశాల నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఈ కేంద్రం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఆహార పదార్థాల నాణ్యతా >>2



## ఉపరాష్ట్రపతి ఎన్డీయే అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్

### ఖరారుచేసిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీయే పక్షాల తరపున మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను ఎంపికచేసారు. ఆదివారం జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో సుదీర్ఘ చర్చల అనంతరం రాధాకృష్ణన్‌పేరును ఖరారు చేసారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా రాధాకృష్ణన్ పేరును అధికారికంగా ప్రకటించారు. 1957 మే 4న జన్మించిన సిపి రాధాకృష్ణన్ తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానంనుంచి రెండుసార్లు బిజెపి తరపున ఎంపిగా ఎన్నికయ్యారు. తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. 2016 నుంచి 2019వరకూ ఆల్ ఇండియా కాయిర్‌బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు బిజెపి సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి జార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టారు. గతంలో తెలంగాణతోపాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపికచేసే అధికారాన్ని ఎన్డీయే పక్షాలు ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాకు అప్పగించిన సంగతి తెలిసిందే. ఈనెల21వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరితేదీ. ఎన్డీయే పదవికి ఎవరెవరు వస్తారా అన్న ఉత్కంఠలో ఇంతకాల నడిచిన అధికార కూటమి సభ్యుల ఉత్కంఠకు తెరపడింది. రేసులో జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా వంటి ప్రముఖులపేర్లు తెరపైకి వచ్చాయి. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళిసై సౌందరరాజన్ 2024 మార్చి 18న రాజీనామాచేయడంతో తెలంగాణ గవర్నర్‌గా సిపిరాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆసమయంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న సిపిరాధాకృష్ణన్ తెలంగాణ గవర్నర్‌గా కూడాపనిచేసారు. 2024 జూలై 31వరకూ తెలంగాణ గవర్నర్‌గా పనిచేసారు.

2024 ఆగస్టు 6వరకూ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గాపనిచేసినతర్వాత మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఉపరాష్ట్రపతి ఎంపికలో బిజెపి ఎన్డీయే కూటమి సమతుల్యతను పాటించింది. రాష్ట్రపతి ముర్ము ఒడిశా వాసి కాగా రాధాకృష్ణన్ దక్షిణాది వాసి. కాగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక సెప్టెంబరు 9న జరగనున్నది. ఆగస్టు 22వ తేదీతో నామినేషన్ల ఉపసంహారణ గడువు కూడా ముగుస్తుంది. ఇపుడు ఇండియా కూటమి అభ్యర్థి ఎవరన్నది ఆపార్టీ సమిష్టి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.



## 22న త్రైపాక్షిక భేటీ

### ఒకే వేదికపైకి పుతిన్, ట్రంప్, జెలెన్‌స్కీ

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల అలాస్కాలో భేటీ అయ్యారు. అనంతరం త్రైపాక్షిక సమావేశం గురించి ట్రంప్, జెలెన్‌స్కీ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య త్రైపాక్షిక సమావేశం ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని ట్రంప్ యోచిస్తున్నట్లు ట్రూత్‌లో పోస్టుచేసారు. పుతిన్‌తో సమావేశం అనంతరం ఈ విషయాన్ని ట్రంప్ యూరోపియన్ యూనియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం. >>2

## 'ఉగ్ర' గ్రూపు సభ్యుడి అరెస్టు

### జిల్లా ఎస్‌పి వి.రత్న



**శ్రీ సత్య సాయి జిల్లా, ఆగస్టు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో చురుకుగా పాల్గొని, జిహాదీ సిద్ధాంతాలకు సంబంధించిన ప్రచార పుస్తకాలను ఉంచుకున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఎస్పీ మీడియా సమావేశంలో ధర్మవరం ఇంచార్జ్ డిఎస్పీ నరసింగప్పతో కలిసి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్‌కు రాబడిన సమాచారం మేరకు ఈనెల 16వ తేదీన ఉదయం 05:00 గంటలకు, ధర్మవరం ఇంచార్జి డిఎస్‌పి ఎ.నరసింగప్ప, స్థానిక పోలీస్ >>2

## కూంబింగ్ టీమ్ అదుపులో మావోయిస్టు

### కూంబింగ్ బలగాలపై కాల్పులకు ప్రయత్నించిన మావోయిస్టు అరెస్ట్



ఆదివారం మీడియాతో ఎస్పీ అమిత్ బర్దర్

### 303 తుపాకీ,9ఎంఎం పిస్తోల్, సామాగ్రి స్వాధీనం: ఎస్పీ అమిత్ బర్ధర్

**పాడేరు, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ, చింతగుప్ప పరిసర ప్రాంతాల్లో శనివారం కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీస్‌బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించి నఘటన ప్రదేశం నుండి తప్పించుకొని కొంతమంది మావోయిస్టులు పారిపోయే ప్రయత్నించగా అందులో ఒక మావోయిస్టును అదుపులోకి తీసుకుని ఆ మావోయిస్టు వద్ద లభ్యమైన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు.ఆదివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వివరాలను వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ, చింతగుప్ప పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించి అక్కడ నుండి తప్పించుకొని పారిపోయే ప్రయత్నంలో బలగాలు చాకచక్యంగా ఒక మావోయిస్టును అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

పోలీస్ బలగాలు అదుపులోకి తీసుకున్న మావోయిస్టు ఒడిశా రాష్ట్రంకోరాపుట్ జిల్లా భాలియాపూట్టు గ్రామానికి చెందిన చైతో (ఆలియాస్ నరేష్, సంతు) గుర్తించినట్టు ఎస్పీ తెలిపారు. మావోయిస్టు చైతో (ఆలియాస్ నరేష్, సంతు) 2011లో జననాట్య మండలి బృందంలో నరేష్ విప్లవాలకు ఆకర్షితుడై 15 సంవత్సరాలకే మావోయిస్టు పార్టీ సభ్యత్వం పొందాడన్నారు. మావోయిస్టు దళంలో చేరి 2017లో కట్ ఆఫ్ బోయిపరిగూడ మావోయిస్టు దళ కమెండర్‌గా బాధ్యతలు చేపట్టిన నరేష్ ప్రస్తుతం డిసిఎం మెంబర్ మరియు పెదబయలు కోరుకొండ ఏరియా కమిటీ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టి మావోయిస్టు కార్యకలాపాలు చేస్తున్నాడని మావోయిస్టు చైతో 8 ఎన్కౌంటర్లో పాల్గొన్నాడని ఎస్పీపేర్కొన్నారు. అదుపులో తీసుకున్న మావోయిస్టు చైతో వద్ద 9 ఎమ్ఎమ్ పిస్టల్,9 ఎమ్ఎమ్ లైవ్ అమ్మునిషన్ 04,303 రైఫిల్‌మ్యాగజైన్, 01,303 >>2

## పోలీసులపై గంజాయి స్మగ్లర్ దాడి

### రెండు రౌండ్లు కాల్పులు జరిపిన సిఐ

### భయంతో లొంగిపోయిన స్మగ్లర్



ఆదివారం మీడియాకు వివరాలు అందజేస్తున్న ఈగల్ టీం ఐజి ఆర్‌కె రవికృష్ణ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్లు రోజురోజుకీ బరితెగిస్తున్నారు. గతంలో నెల్లూరు పరిధిలో జాతీయ రహదారిపై గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వాహనాన్ని అడ్డుకున్న డిఎస్పీని వాహనంతో గుద్ది తప్పించుకునే ప్రయత్నం చేసిన ఘటన మరువక ముందే మరోసారి అదే స్థాయిలో స్మగ్లర్లు బరితెగించారు. అయితే స్థానిక సిఐ సాంబశివరావు తక్షణమే స్పందించి ఫైరింగ్ చేపట్టడంతో స్మగ్లర్‌చేతులు పైకెత్తి పోలీసులకు సరెండర్ కావడంతప్ప మరోగత్యంతరం లేకపోయింది. ఈ సంఘటనకు సంబం >>2

18-8pg2exHMNWJQE 2nd_18-8pg2exHMNWJQE.qxd 8/18/2025 12:41 AM Page 1





బీహార్‌లోని ససారాంలో ఆదివారం జరిగిన ఓటర్ అధికార్ యాత్రలో ప్రసంగిస్తున్న రాహుల్ గాంధీ

# ఫుడ్ టెస్టింగ్ కేంద్రాలు

>> పరీక్షల నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు నమూనాలు పంపిస్తున్నారన్నారు. సిబ్బందికి నమూనాల పరీక్షలపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. తిరుమల ఆహార పదార్థాల తయారీకి దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చే నిత్యావసర వస్తువుల(పాలు, పెరుగు వగైరా) నమూనాలను ఈ కేంద్రంలో పరీక్షించి నాణ్యత ఉన్నట్లు నిర్ధారణ జరిగిన తర్వాతే వాటిని వినియోగిస్తారని చెప్పారు. విశాఖపట్నంలోని రాష్ట్ర స్థాయి ఫుడ్ ల్యాబొరేటరీ కూడా వచ్చే నెలలో ప్రారంభం కానుందని, ఇందులో అవసరమైన అన్ని రకాల యంత్రపరికరాల్ని అందుబాటులోకి తీసుకొచ్చే పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో అలాగే తిరుపతిలో రాష్ట్ర స్థాయి ఫుడ్ ల్యాబొరేటరీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కర్నూలులో ఇప్పటికే ప్రాంతీయ ఫుడ్ ల్యాబొరేటరీ ఉందన్నారు. దీని స్థాయిని పెంచి కొత్తగా భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. దీనికోసం స్థలాన్వేషణ జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే కాంట్రాక్టర్లు పనులు మొదలు పెడతారని చెప్పారు. ఒంగోలు, ఏలూరులో ఉన్న పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను ఉన్నతీకరణిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పటికే నడుస్తున్న ల్యాబుల్లో సుమారు రూ.13 కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాల్ని సమకూరుస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి పరికరాల కొనుగోలుకు పర్చేజింగ్ ఆర్డర్ కూడా ఇచ్చామని మంత్రి చెప్పారు.



జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఆదివారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రవాస భారతీయులు

# 22న త్రైపాక్షిక భేటీ

>> ఇదిలా వుంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోమవారం ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. జర్మన్ ఛాన్సెలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య సోమవారం సమావేశం జరుగుతుందని, ఆ తర్వాత ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక సమావేశం జరిగే అవకాశం ఉందని అన్నారు. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా ఉక్రెయిన్‌తో యుద్ధం గురించి ఇటీవల అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్‌లు భేటీ అయ్యి రెండున్నర గంటలకుపైగా చర్చించారు. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందానికి రాలేదు. అయితే చర్చలు సానుకూలంగా జరిగాయని సమావేశం అనంతరం ఇరువురు నేతలు ప్రకటించారు. ట్రంప్ మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్‌స్కీ చేతుల్లోనే ఉందన్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు తనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ఉక్రెయిన్ అధినేత తెలిపారు. త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నట్లు జెలెన్‌స్కీ వెల్లడించారు. కీలక అంశాలపై చర్చించుకునేందుకు అది మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే సోమవారం ట్రంప్, జెలెన్‌స్కీ సమావేశం నేపథ్యంలో ఐరోపా నేతలు అప్రమత్తమయ్యారు. గతంలో అమెరికా అధ్యక్షుడితో సమావేశమైన జెలెన్‌స్కీకి చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. అలాంటి ఘటన పునరావృతం కాకుండా ఉండేందుకు ట్రంప్‌తో స్నేహపూర్వకంగా మెలిగే ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌ను, ఇతరులను ఉక్రెయిన్ అధ్యక్షుడికి సాయంగా వాషింగ్టన్‌కు పంపనున్నట్లు యూరప్ దౌత్యవేత్తలు తెలిపారు. ఇరువురి మధ్య ఘర్షణ పునరావృతం కాకుండా చర్చలు సజావుగా జరిగేలా వారు చూసుకోనున్నట్లు సమాచారం. నాటో సెక్రెటరీ జనరల్ కూడా ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉందని ఉక్రెయిన్ వర్గాలు చెపుతున్నాయి.

# నారా లోకేష్ భేటీ

>> అనుమతులు మంజూరవుతున్నాయి. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు లోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రేపటి పర్యటనలో రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు చెబుతారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డు రవాణా, రహదార్ల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్‌గోయల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో మంత్రి లోకేష్ సమావేశమవుతారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వంతరపున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేస్తారు.

# సభ్యుడి అరెస్టు

>> సిబ్బందితో కలిసి డి.నెం.20/511 వద్ద గల ఇంటిని రైడ్‌సెర్చ్, తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో కొత్వాల్ నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. అతను పాకిస్థాన్‌లోని బ్యాన్ చేసిన ఉగ్రవాద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న అనేక వాట్సాప్ గ్రూపుల్లో సభ్యత్వం కలిగి ఉన్నట్లు అంగీకరించడం జరిగిందన్నారు. ఈ గ్రూపుల్లో ఉగ్రవాద భావజాలం, దేశ వ్యతిరేక ప్రచారం, జిహాదీ ప్రేరేపణ జరుగుతున్నట్లు వెల్లడైందన్నారు. అతని వద్దనుండి ఒక మొబైల్ ఫోన్, జిహాదీ భావజాలం, ఉగ్రవాద సంస్థల ప్రచారం ఉన్న నిషేధిత సాహిత్యం గల ఒక పుస్తకాన్ని స్వాధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.170/2025 అండర్ సెక్షన్ 152, 196 (1)(ఏ), 196 (2) ఆర్/డబ్ల్యు 3(5) బి.ఎన్.ఎస్ మరియు సెక్షన్ 13, 38, 39 అన్ లా ఫుల్ ఆక్టివిటీ (ప్రివెన్షన్)యాక్ట్ 1967 ప్రకారం నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి కదిరి కోర్టులో హాజరపరచగా జడ్జి 14 రోజులు రిమాండుకు ఆదేశించడంతో కడప సెంట్రల్ జైలుకు ముద్దాయిని తరలించడం జరిగిందన్నారు.

# రిజర్వాయర్లకు మళ్లింపు

>> చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగు నీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగు నీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీన్ని అదే స్ఫూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలి." అని చంద్రబాబు సూచించారు.

రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్మెంట్ ఏరియా బాధ్యతలను అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10 15 రోజుల్లోగా చెరువలకు, కాల్వలకు,చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి అని సూచించారు.

# 'మిగులు' వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

## తెలంగాణ డి.సిఎం భట్టి విక్రమార్క



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు17:** గోదావరినదిపైఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఆదివారం 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంకు వెళ్లిన భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. మా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం, ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్, దేవాదుల వంటి గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తికాలేదు. మా ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత వాటాలుతేల్చి మిగిలిన వాటిని సమృద్ధిగా వాడుకోవచ్చునని చెప్పారు. మా అవసరాలు తీరకుండా దిగువ ప్రాజెక్టులు నిర్మాణం జరిగితే ఆ తర్వాత కేటాయింపులు సమస్యలు ఎక్కువవుతాయి. సముద్రంలోకి వెళ్లే జలాల అని మాట్లాడటం అర్థం చేసుకోలేని అమాయకులు ఎవరు లేరు అని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పటిష్టంగా ఉంది. అసంతృప్తి అనేది కొందరు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు, రేవంత్,రాహుల్ హాట్‌లైన్‌పై జగన్ వ్యాఖ్యలు వ్యక్తిగతమైన రాజకీయ ఆరోపణ, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి గా పార్టీ విధానాలు విశాలమైన ప్రయోజనాలతో ఉంటాయి తప్ప సంకుచితమైన మనస్తత్వంతో ఉండవు అని తెలిపారు. కాగా, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

# గంజాయి స్మగ్లర్ దాడి

>> ధించిన వివరాలను ఈగల్ టీం ఐజి ఆర్‌కే. రవికృష్ణ ఆదివారం నెల్లూరు నగర శివార్లలో సంఘటన జరిగిన ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. గంజాయిని సమూలంగా నిర్మూలించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం మేరకు ఎక్కడికక్కడ గంజాయి స్మగ్లర్ల పై ఈగల్ టీంతో పాటు స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా నుండి నెల్లూరులోని గంజాయి విక్రేతలకు గంజాయిని అందించేందుకు కొందరు కారులో బయలుదేరి వస్తున్నట్లు సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు, స్టేషన్ సిబ్బందితోపాటు ఈగల్ టీం సిబ్బందితో జాతీయ రహదారి పెన్నా వంతెన వద్ద నిఘా ఉంచారు. మారుతి స్విఫ్ట్ కారులో స్మగ్లర్ రావడాన్ని గమనించి కారును సిఐ తన సిబ్బందితో కలిసి వెంబడించారు. స్థానిక ఎస్వీజిఎస్ కళాశాల సమీపంలో ఉన్న అమ్మకం దారులకు గంజాయిని స్మగ్లర్ అందించే క్రమంలో సిఐ తమ వాహనాన్ని స్మగ్లర్ వాహనానికి అడ్డుగా పెట్టే ప్రయత్నం చేశారు. ఒక్కసారిగా పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో దిక్కుతోచని స్మగ్లర్ తన వాహనంతో పోలీసు వాహనాన్ని గుద్దడంతోపాటు అడ్డువచ్చిన కానిస్టేబుల్‌ని కూడా తొక్కించే ప్రయత్నంచేశారు. అతన్ని నియంత్రించే ప్రయత్నం చేసిన కానిస్టేబుల్ ఫిరోజ్‌కు ఈ సంఘటనలో ఈ గాయాలయ్యాయి. వెంటనే తేరుకున్న సిఐ తన సర్వీసు పిస్టల్‌తో రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో భయాందోళనకు గురైన స్మగ్లర్ పోలీసులకు లొంగిపోయాడు. రాజమండ్రి ప్రాంతానికి చెందిన బీరక ప్రకాష్ అలియాస్ సూర్యప్రకాష్ గత కొన్ని ఏళ్లుగా గంజాయి స్మగ్లింగ్ చేయడమే వృత్తిగా పెట్టుకున్నాడు. పలుసార్లు జైలుకు వెళ్లినప్పటికీ అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేదు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి నెల్లూరు జిల్లాలోని పలు స్టేషన్లలో అతనిపై కేసులు నమోదై ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం కూడా స్మగ్లింగ్ చేస్తూ బాలాజీ నగర్ పోలీసులకు చిక్కాడు. ముద్దాయి వద్ద నుండి 22 కిలోల గంజాయి, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్సనిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన డిఎస్పీ సింధు ప్రియ, సిఐ సాంబశివరావు, ఇతర సిబ్బందిని ఈగల్‌టీం ఐజి రవికృష్ణ, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ అభినందించారు.

# షిండే పాల్గొన్న వేడుకలో కుప్పకూలిన వేదిక

**థాణె, ఆగస్టు 17:** శ్రీకృష్ణుడి జన్మదినం సందర్భంగా మహారాష్ట్రలో దహి హండి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం జన్మాష్టమి సందర్భంగా మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో ఈ సంప్రదాయ వేడుకలు జోరుగా జరిగాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే థానే సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. కానీ, గన్స్‌లిలో జరిగిన ఒక ఈవెంట్‌లో ఊహించని సంఘటన ఒకటి జరిగింది. షిండే వేదికపై నుంచి దిగుతుండగా, ఉత్సాహంతో ఉన్న కార్యకర్తలు ఒక్కసారిగా వేదికపైకి ఎక్కారు. దీంతో అధిక బరువు వల్ల వేదిక అకస్మాత్తుగా కూలిపోయింది. ఆ క్షణంలో అక్కడ ఉన్న జనం మధ్య గందరగోళం నెలకొంది. అయితే, షిండేని వెంటనే సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లారు. ఈ సంఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన చిత్రాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముంబై, థానేలలో జరిగిన అనేక దహిహండి ఈవెంట్‌లలో పాల్గొన్నారు. వీరిద్దరూ తమ శ్రీ ఖాతాల్లో ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను షేర్ చేశారు. ఈ ఉత్సవాల్లో యువత ఉత్సాహంతో పాల్గొన్నారు. షిండే, థానేలోని మాజీ శివసేన ఎమ్మెల్యే రవీంద్ర ఫటక్ నేతృత్వంలో సంకల్ప్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో జరిగిన ఒక ప్రతిష్ఠాత్మక దహిహండి వేడుకలో పాల్గొన్నారు.

# 24గంటల్లో వాయుగుండం

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**విజయవాడ, ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ ఒడిశా,ఉత్తరాంధ్ర తీరప్రాంతంపై అల్పపీడనం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని, ఈ నెల 19న దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర మధ్య తీర ప్రాంతాన్ని దాటవచ్చని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి సవ్వడి తెలిపారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే విశాఖపట్నం, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు ప్రకటించారు. అదే సమయంలో, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఐఎండి సూచనల ప్రకారం దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలోమరోక అల్పపీడనం.. ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.రాయలసీమలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు... భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్లక్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# వికసిత్ భారత్‌కు 'ఢిల్లీ' ఒక నమూనా

>> కొత్త ఎక్స్‌ప్రెస్‌వే నుంచి ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందనున్నది. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ఈ రోడ్లు ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ఎన్‌సీఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని ఈ కార్యక్రమం జరుగుతున్న ప్రదేశం రోహిణి అని, జన్మాష్టమి ఆనందం అని, యాదృచ్ఛికంగా ద్వారకాధీశ భూమి నుంచి వచ్చానని మోడీ పేర్కొన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు దేశ రాజధాని ఢిల్లీ దేశంలో జరుగుతున్న అభివృద్ధి విప్లవాన్ని చూస్తోంది. కొద్దిసేపటి క్రితం ఢిల్లీ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో అనుసంధానంతో ఢిల్లీ, గురుగ్రామ్, ఎన్‌సీఆర్ ప్రజల సౌకర్యాన్ని పెంచుతుందని.. ప్రతి ఒక్కరి సమయం ఆదా అవుతుందన్నారు. మన వ్యాపారులు, వ్యాపారవేత్తలు, రైతులు ప్రత్యేక ప్రయోజనాలను పొందబోతుందన్నారు. ప్రపంచం భారతదేశాన్ని చూసినప్పుడు.. మూల్యాంకనం చేసిన సమయంలో మొదటి దృష్టి మన రాజధాని ఢిల్లీపై పడుతుందన్నారు. మనం ఢిల్లీని అభివృద్ధి నమూనాగా మార్చాలని పిలుపునిచ్చారు. ఢిల్లీని గొప్ప నగరంగా మార్చడానికి మనం చేపట్టిన పని నిరంతరం కొనసాగుతోందన్నారు. నేటికీ మనమందరం దీనికి సాక్షులమని.. అది ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ అయినా ఈ రెండు రోడ్లు అద్భుతంగా నిర్మించినట్లు పేర్కొన్నారు. పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే తర్వాత ఇప్పుడు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ఢిల్లీకి చాలా సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌కు మరో ప్రత్యేకత ఉందని ఇది ఢిల్లీని చెత్త నుంచి విముక్తి చేయడంలో సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌ను తయారు చేయడంలో లక్షల టన్నుల చెత్తను ఉపయోగించారని వ్యర్థ పదార్థాలను రోడ్డు తయారీలో ఉపయోగించారన్నారు. రేఖ గుప్తా నాయకత్వంలోని ఢిల్లీ బిజెపి ప్రభుత్వం యమునను శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండడంపై సంతోషంగా ఉన్నానని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమయంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారని ఢిల్లీలో చాలా తక్కువ సమయంలో 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభమయ్యాయన్నారు. భవిష్యత్తులో ఈ ఎలక్ట్రిక్ బస్సులు సుమారు 2వేల సంఖ్యను దాటుతాయని,. గ్రీన్ ఢిల్లీ - క్లీన్ ఢిల్లీ మంత్రాన్ని మరింత బలపరుస్తుందన్నారు. దేశంలోనే మొదటి ఎనిమిది లైన్ల అర్బన్ ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే అయిన ఈ ప్రాజెక్టు ఢిల్లీగురుగ్రామ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. 10.1 కిలోమీటర్ల మార్గాన్ని రూ.5,360 కోట్లతో నిర్మించారు.

ఈ మార్గం యశోభూమి, ఢిల్లీ మెట్రో బ్లూ, ఆరెంజ్ లైన్లకు, రాబోయే బిజ్వాసన్ రైల్వే స్టేషన్‌కు అనుసంధాస్తుంది. గతేడాది మార్చిలో ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని 19 కిలోమీటర్ల హర్యానా విభాగాన్ని ప్రధాని ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ విభాగం సైతం అందుబాటులోకి వచ్చింది. దాంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు కేవలం 20 నిమిషాల్లో చేసే అవకాశం ఉంటుంది. ఇక రూ.5,580 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ఢిల్లీకి మూడో రింగ్ రోడ్‌గా పని చేయనున్నది. ఢిల్లీ, సోనిపట్, బహదూర్‌గఢ్ వంటి నగరాలను కలుపుతోంది. అలీపూర్ నుంచి డిచాన్ కలాన్ వరకు నిర్మించారు. నిర్మాణానికి ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన రెండు మిలియన్ టన్నుల వ్యర్థాలను ఉపయోగించడం విశేషం.

## వారం - వర్జ్యం

18-08-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
దశమి సా.5.24
మృగశిర రా.2.06
వర్జ్యం : ఉ.10.10-11.42
దు.ము.12.38-1.29, 2) ము.3.10-సా.4.01
శుభసమయం: ఉ.9.20-9.50,సా.6.30-7.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. ఆస్తి తగాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి విదేశీపర్యటనలు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. వాహనాలు కొనుగోలుచేస్తారు.

**సింహం:** ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. ఇళ్లకు సంబంధించిన నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టి సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**తుల :** ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం. ఉద్యోగ, వ్యాపారాలలో పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. వస్తు లాభం.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మకరం:** ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. భాగస్వామ్య వ్యాపారులలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా ఉంటాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మీనం :** కొత్త పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇంజినీరింగ్‌లో భారీగా సీట్లు ఖాళీ

## కన్వీనర్ కోటాలో మిగిలిపోయినవే 22.27%

## ఉన్న సీట్లు 1.53 లక్షలు, సీటుకు అర్హులైన వారు 1.28 లక్షలు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్లు నాలుగో వంతు ఖాళీగా ఉండిపోనున్నాయి. కన్వీనర్ కోటాలో విద్యార్థుల కంటే సీట్లే అధికంగా ఉండటంతో 34,298 సీట్లు మిగిలిపోయాయి. విశ్వవిద్యాలయాల్లోనూ 1,381 సీట్లు ఖాళీగా ఉన్నాయి. యాజమాన్య కోటా కలిపితే ఈ సంఖ్య మరింత భారీగా పెరుగుతుంది.ప్రభుత్వ కన్వీనర్ కోటా సీట్లకు సాంకేతిక విద్యా శాఖ రెండు విడతలుగా ఇ-కౌన్సిలింగ్ నిర్వహించింది. రెండు విడతలు పూర్తయిన తర్వాత చూస్తే...ప్రైవేటు కళాశాలల్లో ఏకంగా 31,811 సీట్లలో ఎవరూ చేరలేదు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లోనూ 1,126 సీట్లు మిగిలాయి. కౌన్సిలింగ్‌కు రిజిష్టర్ చేసుకున్న విద్యార్థుల కంటే సీట్లే అధికంగా ఉన్నాయి. ఇఏపి సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు 1,84,248 మంది ఉండగా...వీరిలో కన్వీనర్ కోటాలో చేరేందుకు రిజిష్టర్ చేసుకున్న వారు 1,29,012 మంది. వీరిలో అర్హత సాధించిన వారు 1,28,712 మంది...కానీ ప్రైవేటు వర్సిటీలు,కళాశాలలు,ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కలిపి కన్వీనర్ కోటా కింద 1,53,964 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కౌన్సిలింగ్‌కు అర్హత సాధించిన వారందరికీ సీట్లు కేటాయించినా 25 వేలకు పైగా మిగిలే పరిస్థితి. కొంత మంది అభ్యర్థులు కోరుకున్న కళాశాలల్లో సీట్లు పొందకపోవడంతో మిగులు సంఖ్య మరింత పెరిగింది. ప్రైవేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 70% కాగా యాజమాన్య కోటా 30% ఉంటుంది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఇది 35%,65%గా ఉంది. యాజమాన్య కోటా సీట్లలోనూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సిఎస్ఈ) మినహా మిగతా బ్రాంచిల్లో సీట్లు భారీగా మిగిలాయి. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) సీట్లు,కొత్త కళాశాలల మంజూరుపై స్టే నిషేధం ఎత్తివేసింది. మౌలిక సదుపాయాలు చూపిస్తే సీట్లు మంజూరు చేస్తోంది.డీమ్డ్ విశ్వవిద్యాలయాల్లో వంద శాతం సీట్లను యాజమాన్యమే భర్తీ చేసుకుంటోంది. ఎఐసిటిఇ డీమ్డ్ టు బీ వర్సిటీలకు కొత్త అనుమతులు ఇస్తో_ంది. చాలా మంది వీటిలోనూ ప్రవేశాలు పొందుతున్నారు. ఆయా వర్సిటీలు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించుకుంటున్నాయి. సిఎస్ఇ బ్రాంచికి డిమాండ్ ఉండటంతో ఇప్పుడు అన్ని విద్యా సంస్థల్లోనూ ఈ సీట్లే అధికంగా ఉన్నాయి.ఈ ఎపి సెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు స్థానికంగా ప్రవేశాలు పొందడం లేదు. ఎన్ఐటి,ఐఐటి,ట్రిపుల్‌ఐటిలు లేదా ఇతర రాష్ట్రాల్లోని పేరొందిన వర్సిటీలు, కళాశాలల్లో చేరుతున్నారు. ఈఎపిసెట్‌లో 200 లోపు ర్యాంకుల్లో ఇద్దరు,టాప్-500 ర్యాంకుల్లో 12 మంది మాత్రమే కౌన్సిలింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం.

# కూంబింగ్ టీమ్ అదుపులో మావోయిస్టు

>> లైవ్ అమ్మునిషన్ 023 కిట్ బ్యాగులు,విప్లవ సాహిత్యాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ అమిత్ బర్దర్‌తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిజం అనేది ఒక నిషేధిత సిద్ధాంతమని దానిని విడిచిపెట్టి మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. స్వచ్ఛందంగా లొంగిపోయిన మావోయిస్టులపై ఎటువంటి కేసులు నమోదు చేయకుండా ప్రభుత్వ పునరావాసం కల్పించడంజరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఎవరైనా మావోయిస్టులకు ఆశ్రయం ఇచ్చిన వారికి సహాయ సహకారాలు అందించిన వారిపై సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ దీనబంధు పాల్గొన్నారు. జి.మాడుల మండలం కిల్లంకోట పరిసరాల్లో మావోయిస్టుల కదలికలు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు.కూంబింగ్ వెళుతున్న పోలీస్ బలగాలపై మావోయిస్టులు కాల్పులకు ప్రయత్నించగా వాటిని చాకచక్యంగా బలగాలు అప్రమత్తం వ్యవహరించి ఒక మావోయిస్టును అదుపులోకి తీసుకోవడంతో పాటు తుపాకీలు స్వాదీనం చేసుకున్నారు.ఈ ఘటనకు పాల్పడిన మావోయిస్టులు ఎంతమంది ఉన్నారో సమాచారం లేకపోయినా మళ్లీ మావోయిస్టులు కదలికలు ఈ ప్రాంతంలో కనిపిస్తుండటంతో పోలీస్ యంత్రాంగంలోనే కాకుండా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ కదనం ప్రకారం అరెస్ట్ అయిన మావోయిస్టు చైతో కిళ్లంకోట ప్రాంతంలో ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు వచ్చే అవకాశాలు ఉన్న దృష్ట్యా క్నిల్లకోట ప్రాంతంలో స్థానిక గిరిజనుల సహకారంతో మావోయిస్టుల సమావేశం నిర్వహించడానికి ముందస్తుగా గిరిజనుల సహకారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసిందని ఎస్పీ తెలిపారు.దీంతో కిళ్లంకోట ప్రాంతాన్ని బలగాలు ప్రత్యేక దృష్టి సారించనున్నారు.ఇదిలా ఉండగా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సొంత గ్రామం కిల్లంకోట కావడంపై పోలీసులు మరింత అప్రమత్తం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

18-8Pg3exHMNWJQE 3rd_18-8Pg3exHMNWJQE.qxd 8/18/2025 12:40 AM Page 1



# ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు

## ప్రశాంతతను చెడగొట్టే కుట్రలను సహించమని మంత్రి సత్యకుమార్ హెచ్చరిక



**ధర్మవరం,ఆగస్టు17 ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. కేంద్ర నిఘా సంస్థల ఆధారాలు, స్థానిక పోలీసుల అప్రమత్తతతో ఈ అరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కుట్ర కోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం శాంతియుత వాతావరణాన్ని భంగపరచే యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాయని. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అలజడులకు తావివ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘా సంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయని. అప్పటి వరకు ఊహాగానాలకు తావివ్వకుండా, సహనంతో ఉండాలని ప్రజ్నలదరినీ కోరారు. అంతేకాక, ధర్మవరం ప్రజల భద్రత, సమాజంలో శాంతివాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు మంత్రి యాదవ్.



## సినిమాల్లో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాలి : మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** సినిమాలు,సీరియళ్ళలో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. లింగ వివక్ష,అవమానకరమైన సంభాషణలను నియంత్రించాలన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. మహిళల పట్ల గౌరవం నిజమైన నాగరికర సమాజానికి పునాది అని తెలిపారు. పిల్లలు చూసే విధంగా సినిమాలు సీరియళ్ళు రూపొందాలన్నారు. ఇంట్లో తెరపై చూసేదే వారు నేర్చుకునే అవకాశముందని వివరించారు. ప్రస్తుతం సినిమాల్లో,సీరియళ్ళ అనుచిత అంశాలతో కూడిన అంశాల్లో స్త్రీలను చేర్చడం వారిని కించపరిచే దిశలో వివక్ష చూపించడం సరికాదన్నారు.ఇటువంటి ప్రసారాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు.

# తిరుమల సమాచారం

## సెప్టెంబర్ 24నుండి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారుచేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి అధ్యక్షతన ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతామన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దు చేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ కు భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు.

**సెప్టెంబర్ 24న సిఎం పట్టువస్త్రాలు:** ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలయ్యే తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసుల తో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

# డిజిటల్ మీడియాలో పర్యాటక ప్రాంతాల విస్తృత ప్రచారం

## పర్యాటకులను ఆకట్టుకునేలా ఎపిటిడిసి చర్యలు

**విజయవాడ.ఆగస్టు17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పర్యాటక,చారిత్రక,వారసత్వ సందకు ప్రతీకగా నిలిచిన ప్రదేశాల వైపు పర్యాటకులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ప్రత్యేక చర్యలు చేపట్టింది. డిజిటల్ మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ అంతర్జాతీయ పర్యాటకులనూ ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల ప్రత్యేకతలపై వేర్వేరుగా రూపొందించి వీడియోలతో ప్రచారం చేస్తోంది. వీటిని అందరూ లైక్,షేర్ చేసి మన ప్రాంతాల ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పాలని ఏపీటీడీసీ ఒక ప్రకటనలో కోరింది.కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపం లోని పెడన కలంకారీ ప్రత్యేకతను వివరిస్తూ రూపొందించిన వీడియోలో సహజ రంగులతో కూడిన అద్దకం,భారతీయ హస్తకళల్లో ప్రాచీనమైన కలంకారీ చిత్రకళను,కళాకారుల నేపుణ్యాన్ని వివరించింది.బాపట్ల జిల్లా లోని భట్టిప్రోలు బౌద్దస్తూపం నిర్మాణం క్రీ.పూ.3వ శతాబ్ధంలో జరిగిందని తెలుగులో లభ్యమైన తొలి శాసనబంగా ఇక్కడి శాసనాలకు పేరుందని మరో వీడియోలో పేర్కొంది. అలనాడు వాణిజ్య, విద్యా కేంద్రంగా విరాజిల్లిన భట్టిప్రోలను సందర్శించాలని కోరింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో జాతీయస్థాయిలో పేరున్న మంగళగిరి చేనేత, ఫ్యాబ్రిక్ ఉత్పత్తుల గొప్పతనాన్ని...పానకాల లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ప్రాశస్త్యాన్ని ఓ వీడియోలో వివరించింది. చీరల అల్లిక,నిజాం డిజైన్ బోర్డర్,నాణ్యమైన రంగుల అద్దకం తదితర అంశాలు ఇందులో పొందుపర్చింది. ఇక్కడి చేనేతకు జాతీయస్థాయిలో భౌగోళిక గుర్తింపు (జీఐ) దక్కిందని పేర్కొంది. మానవ కృషి,కళానైపుణ్యం కలిసి తయారయ్యే ఈ చీరలు వస్త్రాలు మాత్రమే కావని, జ్ఞాపకాలు, భావోద్వేగానికి ప్రతీకలని పేర్కొంది

గుంటూరు జిల్లా ఉండల్లి గుహల గొప్పతనం వివరిస్తూ ఉండవల్లిలో ఉలితో చెక్కిన గుహలను తప్పక సందర్శించాలని పర్యాటకులను మరో వీడి యోలో ఆహ్వానించింది. విజయవాడ సమీపం లోని ఈ ప్రాంతంలో విష్ణుకుండినుల కాలానికి చెందిన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల ఆలయాలతో పాటు 20 అడుగుల ఏకశిల అనంత పద్మనా భస్వామి విగ్రహం ప్రత్యేక ఆకర్షణఅని పేర్కొంది. జాతీయ ప్రాముఖ్యత కల్గిన కేంద్ర రక్షిత స్మారక కట్టడాల్లో ఒకటని ఏపీటీడీసీ తెలిపింది.

## క్వాంటం టెక్నాలజీస్‌పై శిక్షణ

### నేటి నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు శిక్షణ

### ఉన్నత విద్యామండలి చైర్మన్ కె మధుమూర్తి

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** క్వాంటం టెక్నాలజీస్‌పై అధ్యాపకులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ ఇస్తున్నామని ఉన్నత విద్యామండలి చైర్మన్ కె మధుమూర్తి వెల్లడించారు. జైపూర్‌లోని మాలవ్య నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎన్ఐటి), సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం(డిఎస్‌టి), ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్మఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, మద్రాస్ ఐఐటీల సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి సెప్టెంబర్ 11వ తేది వరకు 20 రోజుల పాటు ఆన్‌లైన్‌లో 40 గంటలు జరుగుతుందని వెల్లడించారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్ర, కంప్యూటర్ సైన్స్, గణితం, లైఫ్ సెన్సెస్, ఆర్థిక శాస్త్రం, వాణిజ్యం, వ్యవసాయం, వైద్య శాస్త్రాలు, మత్స్య, ఉద్యానవన, ఫార్మాస్యూటికల్స్ వంటి బహుళ విభాగాల్లో 1000 మంది అధ్యాపకులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. 2026 ఏప్రిల్ వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## ఆన్‌లైన్‌లో నేటి నుండి నవంబర్‌నెల ఆర్జితసేవా టిక్కెట్లు

### 21న వర్చువల్ సేవా టిక్కెట్లు , 23న అంగప్రదక్షిణ టోకెన్లు

**తిరుమల, ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి రోజువారీ,వారాంతపు ఆర్జితసేవలకు సంబంధించి నవంబర్‌నెలకోటా టిక్కెట్లు సోమవారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లుచేసింది. కాగా నవంబర్ నెలనుండి శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల దర్శన సమయం సాయంత్రం 4.30గంటలకు నిర్ణయించింది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్‌లైన్‌విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. నేడు 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 21వ తేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది. 21న ఆన్‌లైన్‌లో వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షిణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గం టలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 25న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కె ట్లను 'టిటిదేవస్థానమ్స్. ఎపి.జివొవి.ఇన్'వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

# సాహిత్యరంగం బలహీనపడుతున్నప్పుడు నిబద్ధతగల సంస్థలు తప్పనిసరి

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** సాహిత్యరంగం బలహీనపడుతున్నప్పుడు నిబద్దత గల సాహిత్య సంస్థలు తప్పనిసరిగా అవసరమవుతాయని వక్తలు అన్నారు. స్థానిక ఐఎన్ఏ హాలులో విశ్వసాహితీ కళావేదిక ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభను బహుగ్రంథకర్త, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచందు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. అనంతరం పూర్ణచందు మాట్లాడుతూ సాహిత్యం ప్రవహించే నది అనుకుంటే ఆ నదిని పరిరక్షించే పచ్చని చెట్లు సాహితీ సంస్థలేనన్నారు.

డా గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ ఆధునిక సాహిత్యానికి మూలం ప్రాచీన సాహిత్యమేనని, ఈ తరం కవులు ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నారు. నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ రాజకీయాలకంటే ముందు సాహిత్యరంగంలో ప్రజాస్వామ్యం అవసరమన్నారు.

స్వేచ్ఛాజీవు లైన కవులపై కొన్ని సంస్థల నిర్వాహకులు నిర్బంధం విధిస్తున్నారన్నారు. సాహిత్యరంగంలో ప్రజాస్వామ్య విలువలపై చర్చజరగాల్సిన అవసరముందన్నారు. సీనియర్ జర్నలిస్టు డా. విజయకుమార్ మాట్లాడుతూ కవులు లౌకికవా దులు కావాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సంస్థల మధ్య సమన్వయం వుండాలన్నారు. పరసంస్థ సహనం పాటించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు కొల్లి రమావతి మాట్లాడుతూ భాషాభివృద్ధి లక్ష్యంగా తాము విశ్వసా హితీ కళావేదికను ఏర్పాటు చేసామన్నారు. కవులకు,సాహిత్యవేత్తలు తమ సంస్ద అండగా ఉంటుందన్నారు. సంస్ద బాధ్యులు రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన శతాధిక కవి సమ్మేళనంలో కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం సభకు డా.గజల్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు భాషా వికాసానికి కృషి చేయాల్సిన బాధ్యత సాహిత్య సంస్దపై ఉంద న్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవుల్ని సత్కరించారు.

## సెప్టెంబర్ 5నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు



**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 5వతేదీ శుక్రవారం నుండి 7వతేదీ ఆదివారం వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబర్ 2వతేదీ మంగళవారం సాయంత్రం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం ,అంకురార్పణ చేపట్టనున్నారు. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలిసీతెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. సెప్టెంబర్ 5వతేదీ పవిత్రప్రతిష్ట, 6న పవిత్ర సమర్పణ, 7వతేదీ పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. 750 రూపాయలు చెల్లించి పవిత్రోత్సవాలు టిక్కెట్ పొందే గృహస్థభక్తులకు 2లడ్డూలు, 2వడలు బహుమానంగా అందజేస్తారు. ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబర్ 4న అంకురార్పణ సందర్భంగా అమ్మవారికి జరిగే తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 5వతేదీ అభిషేకానంతరం దర్శనం, లక్ష్మీపూజ సేవలు రద్దుచేశారు. అలాగే సెప్టెంబర్ 5,6,7 తేదీల్లో మూడురోజులు కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవలు టిటిడి రద్దు చేసింది.

# ఏసీఏ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్

## కార్యదర్శిగా సానా సతీష్‌బాబు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు,కోశాధికారిగా దండమూరి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శిగా బి.విజయ్‌కుమార్, కౌన్సిలర్‌గా గౌర్ విష్ణుతేజ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడి పదవికి నామినేషన్ వేసిన బండారు నర్సింహారావు సమర్పించిన ధృవీకరణ పత్రాల్లో వివరాలు సరిగ్గా లేకపోవడంతో తిరస్కరణకు గురైనట్లు రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ సతీష్‌కుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి లోని విజయవాడ క్లబ్‌లో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషణ్ అధికార ప్రతినిధి మ్యాంచో ఫెర్రర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికైన సభ్యులకు రమేష్‌కుమార్ ధృవీకరణ పత్రాలు అందచేశారు. వచ్చే నెలలో ఉపాధ్యఓ పదవికి ఎన్నికలు నిర్వహిస్తామని ఏసిఏ సభ్యులు తెలిపారు. ఈ కార్యవర్గం పదవీకాలం 2028 వరకు ఉంది. వైకాపా హయాం లోని ఎపెక్స్ కౌన్సిల్ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజీనామా చేయడంతో మిగిలిన ఏడాది కాలానికి అప్పట్లో ఏసిఏ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్,కార్యదర్శిగా సానా సతీష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ కార్యవర్గ పదవీకాలం ఇటీవల ముగియడంతో తాజాగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## దసరా ఉత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో 2025 దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి సివి చారిటీస్‌లో రూపొందించిన క్యూలైన్ నమూనాను ఇఒ వికె శీనానాయక్ ఆదివారం పరిశీలించారు. కొన్ని మార్పులను అధికారులకు సూచించారు.

అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 02 వరకు జరిగే దసరా ఉత్సవాలకు భక్తులకు మరిన్ని సదుపాయాలు కల్పించడానికి గతంకంటే మరింత మెరుగుగా, అధునాతనంగా దసరా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం తణుకుకు చెందిన కందుల లక్ష్మణరావు, విజయవెంకట లక్ష్మిలు రు.1,00,116ల విరాళంగా అందించారు. దాతల కుమారుడు రామప్రసాద్, కోడలు ప్రభాచంద్ర, మనుమలు శ్రీయాన్స్ లక్ష్మణ అభిరాం, కుమార్త లక్ష్మి సహస్రల పేరిట ఈ విరాళాన్ని ఇచ్చారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



నమూనా క్యూలైన్లు పరిశీలిస్తున్న ఇఓ

## అందరికీ మంచి జరగాలని వేడుకున్నా



**తిరుమల,ఆగస్ట 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు జార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అంబుజనాథ్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ అంబుజనాథ్‌కు ఆలయ అధికారులు స్వామి వారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమలలో ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్టు17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఆదివారం సాయంత్రం గోకులాష్టమి పర్వదినం మరుసటిరోజు ఉట్లోత్సవం వేడుకగా జరిగింది.సాంప్రదాయంగా ఆనవాయితీ ప్రకారం మధ్యాహ్నం ఆలయం నుండి శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై ఉత్సవమూర్తులను ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయర్ మఠానికి మంగళవాయిద్యాల నడుమ వేంచేపు చేశారు.. ఇక్కడ వేదోక్తంగా ఆస్థానం చేపట్టారు. పెద్దజీయర్‌స్వామికి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి పరివట్టంతో స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ప్రసాద నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు. అక్కడ నుండి బేడి ఆంజనేయస్వామి ఆలయం మీదుగా బయలుదేరిన మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి ఆలయం ముందుకు వచ్చారు. ఇక్కడ హాథీరాంజీమఠం వారినుండి ప్రత్యేక పూజలు, నివేదనలు అందుకుని యువకులు ఉట్టికొట్ట డాన్ని పర్యవేక్షించారు. ఆలయం ఎదురుగా తోలుత ఉట్లోత్సవం ఉత్సాహంగా సాగింది. ఆ తరువాత వరుసగా దక్షిణమాఢవీధి, పడమరమాఢవీధి, ఉత్తరమాఢవీధుల్లో ఏర్పాటు చేసిన ఉట్లను యువత ఆద్యంతం కోలాహలంగా ఉట్లోత్సవంలో ఉట్టికొట్టి గోవిందనామస్మరణ చేశారు. చిరుజల్లులు పలకరించగా ఉట్లోత్సవం వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనానికి 40గంటలుపైనే..



**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రోజులు వరుససెలవులు, వారాంతం కలసి రావడంతో తిరుమల భక్తజనసంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా తరలివ స్తున్నారు. ఆదివారం ఉదయం కూడా యధావిధిగా భక్తుల లైన్లు ఆలయం వెలుపల ఐదుకిలోమీటర్లు చేరాయి. శిలాతోరణం వద్ద నుండి సామాన్యభక్తులు వైకుంతమ్ 2 క్యూకాంప్లెక్స్‌కు చేరుకునే పరిస్థితి ఉంది. ఆదివారం ఉదయానికి వైకుంతం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్నారు. దీంతో స్వామివారి సర్వదర్శ నానికి 25గంటలు కంపార్టుమెంట్లలో ఉన్నవారికి కేటాయించగా, వెలుపల వున్న భక్తులకు 40గంటలుపైగానే నిరీక్షణ తప్పడం లేదు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి పదిగంట లపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 30వేలమందివరకు భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రివరకు 87,759 మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. కానుకల రూపంలో హుండీ ఆదాయం 4.16కోట్లు చేకేరింది. గత 15రోజులు భక్తులు రద్దీ కొనసాగుతుండటంతో ఇప్పటివరకు 12.12లక్షలమంది భక్తులు ఈనెలలో స్వామివారిని దర్శించుకున్నారు. హుండీ ఆదాయం 63.24కోట్ల రూపాయలు లభించింది. సాధారణంగానే వారాంతం శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. అయితే వరుసగా మూడురోజులు సెలవులతో దేశం నలుమూలలనుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో సామాన్య భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరాయంగా పాలు, కాఫీ, తాగు నీరు,అన్నప్రసాదాలు, అల్పాహారం అందిస్తున్నారు.

## సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం

**తిరుమల, ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం, ప్రజల ఐశ్వర్యం ఆయురారోగ్యం సంపదలు కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరి వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠంలో సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం మొదలైంది. ఆదివారం సాయంత్రం వేదోక్తంగా ఈ యాగాన్ని 32మంది వేదపండితుల సమక్షంలో నిర్వహిస్తున్నారు. ఈ మహాయాగంలో వేదపారాయణం, సుందరకాండపారాయణం తదితర వైదిక క్రతువులు చేపడతారు. ఆగస్టు 20వతేదీ పూర్ణాహుతితో యాగం పరిసమాప్తమవుతుంది. నాలుగురోజులపాటు జరిగే ఈ యాగంలో ఆదివారం సాయంత్రం ఆచార్యవరణం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ, వేదారంభం కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు. ఈ యాగంలో టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఎస్వీవేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యం అవధాని, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.



# 'శ్రీవాణి'కి ఐదింతలు డిమాండ్

## జారీచేసేది 800 టిక్కెట్లు, క్యూలో ఐదువేలమంది భక్తులు

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రోజులు వరుససెలవులు, వారాంతం రద్దీపెరగడంతో తిరుమలలో ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఆఫ్‌లైన్‌లో ప్రత్యేక కౌంటర్‌లలో 800 టిక్కెట్లు జారీచేస్తుండగా ఐదింతలు రెట్టింపయిన భక్తులు ఈ టిక్కెట్లకు ఐదువేల మంది వరకు క్యూలైన్లలో బారులుతీరి నిలబడు తున్నారు. ఆదివారం సాయంత్రం దర్శనానికి సంబంధించి శనివారం రాత్రి 9గంటల ప్రాంతంలో శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే కౌంటర్ ప్రాంతంలో భక్తులు బారులు తీరారు. అయితే గత రాత్రి జరిగిన తోపులాట, రద్దీతో ఆదివారం ఉదయం 10గంటలకే భక్తులకు దర్శన టిక్కెట్లు జారీచేశారు. శనివారం రాత్రి క్యూలో ముందు గానే వచ్చిన భక్తులను విజిలెన్స్ సిబ్బంది ముందుగా సమాచారం అందించి అక్కడకు వెనక్కుపంపారు. దీంతో




ఆదివారం వేకువజామున 4గంటలనుండే భారీగా భక్తులు ఈ కౌంటర్‌వద్ద నిలబడ్డారు. ఓవైపు చిరుజల్లులు కురుస్తున్నా,విపరీతమైన చలిగాలులు వున్నా భక్తులు ఖాతర్‌చేయలేదు. తమకు ఆ దేవుని దర్శనం చేసుకుంటే చాలనే విశ్వాసం వ్యక్తం చేశారు. సాధారణరోజుల్లోకూడా శ్రీవాణికి విపరీతమైన డిమాండ్ ఉంది. పైగా ఉదయం టిక్కెట్లు జారీచేస్తే సాయంత్రం ఆలయంలోపల కులశేఖరపడివద్ద మొదటిగడప నుండి శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రశాంతంగా, కళ్లారా మరీ దగ్గరగా దర్శనం చేసుకునే భాగ్యం ఉండటంతో చాలావరకు భక్తులు ఈ దర్శనాలపై ఆధారపడుతున్నారు. టిటిడి అధికారులు ఈ టిక్కెట్లను పెంచాలని భక్తులు కోరుతున్నారు. సాదారణరోజుల్లోనూ 1,500మంది వరకు భక్తులు శ్రీవాణికోసం డిమాండ్ ఉంది. ఇక వారాంతం,ప్రత్యేక సెలవురోజుల్లో ఈ రద్దీ ఐదింతలు రెట్టింపవుతోంది. మరీ టిటిడి అధికారులు భక్తుల అవసరానికి ఎలా స్పందిస్తారనేది చూడాల్సిందే. రానున్న రోజుల్లో సామాన్య భక్తులు కూడా దేవదేవుడిని మరింత దగ్గరగా ప్రశాంతంగా దర్శనం చేసుకునే వీలుకలిగేలా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపైనే ఆధారపడే సూచనలు లేకపోలేదు. ప్రస్తుతం రోజువారీగా 2వేలమంది భక్తులు శ్రీవాణి బ్రేక్ దర్శనం చేసుకుంటున్నారు.

జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించిన గౌరవించతగినవారు లేరని తెలుసుకో.

-తిరుక్కురళ్

# కాలుష్య కౌగిలిలో నగరాలు!

ఒర్లి ఒర్లి వారుపోతారు, వందుక తిని మనం పోదాం అన్నట్లుగా ఉంది కాలుష్య నియంత్రణ విషయంలో కొందరు అధికారులు, మరికొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా, ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కబెడుతూ జాప్యం చేస్తే కాలుష్య రక్కసి కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించమని కోరుతూ కొందరు ఈ కలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు అది నగరాల పరిసర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ఈ కారణంగానే దేశరాజధాని ఢిల్లీలో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. అక్కడ వాయు కాలుష్యం కారణంగా గాలి పీల్చితే పొగ అలవాటులేకపోయినా కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందనే సంకేతాలు వెల్లడవుతున్నాయి. మరికొందరు ఢిల్లీ నివాసులు వర్ష, చలికాలాల్లో నగరాన్ని వదిలి రెండు,మూడు నెలల పాటు దూరంగా వెళ్లిపోతున్నారు. ఢిల్లీయే కాదు దేశంలో అనేక నగరాల్లో అదే పరిస్థితి. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగర జనాభా అదనంగా మూడువందల కోట్లకు పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు, మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలోవిస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఏమేరకు ఉందో చెప్పనవసరం లేదు. ప్రధానంగా వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తుండడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాల్లో, నగరాల్లో జనాభా యేడాది యేడాదికి ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. భారత దేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా పెరుగుతున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లకు ఉంటే ఇప్పుడది నలభై కోట్లకుపైగా పెరిగిపోయిందని చెబుతున్నారు. ఈ నగరాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం కనీస వసతులు కూడా కల్పించలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా అవి అవసరాలను తీర్చలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్ఎన్‌యుఆర్ఎం) కింద పట్టణ ప్రాంతాల్లో మరికొన్ని సౌకర్యాలు కల్పించి జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నా పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో గతంలో ఆరు మెట్రోనగరాలు చెన్నై, ఢిల్లీ, బెంగలూరు, కోల్‌కతా, హైదరాబాద్, ముంబయిలలో ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం ప్రజారోగ్యంపై చూపుతున్నదనేది ఆ నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా నగరాల్లో వాయు, నీటికాలుష్యంవల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుతుస్తుందని హెచ్చరించారు. చెన్నై, కోల్‌కతా, ముంబాయిలలో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరొక రకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయికి చేరినట్లు ఆ సర్వేలో బయటపడింది. ఇక వాహనాలు, నీటి కాలుష్యంలో హైదరాబాద్ అగ్ర స్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల గాలిలో దుమ్ము, ధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారింది. హైదరాబాద్ మహానగరంలో ఈవాయు కాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. నగర శివార్లలోని పరిశ్రమల నుండి గాలిలోకి వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. ఇక నీటి కాలుష్యం పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. నగరశివార్లలోని పరిశ్రమల నుండి విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలు శుద్ధి చేయకుండా మూసీలో కలిసిపోతున్నాయి. వాస్తవానికి ఈ సమస్య ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు పెరిగిపోతున్నది. ఫలితంగా మూసీతోపాటు ఎన్నో చెరువులు, కుంటలు, కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. కొన్ని చెరువులు అయితే చేపలు, ఇతర జలచరాలు ఏవీ జీవించలేని పరిస్థితి ఏర్పడింది. పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా ఈ కాలుష్య నియంత్రణ విషయంలో పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. అవి త్రికరణశుద్ధిగా అమలుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.



రాగూర్

ఒక పనిని బాగా చేయడం మాత్రమే కాకుండా మరింత బాగా చేయాలన్న అదనపు కోరికను సామర్థ్యం అంటారు.



హెచ్. గిల్బర్ట్

# ప్రజావాక్కు



### కఠిన శిక్షలు వేగవంతం చేయాలి

ఈమధ్య ఇళ్ళల్లోకి దొంగలు యధేచ్ఛగా ప్రవేశించి ఇంట్లోని వారిని హింసించి బీరువాలను పగలగొట్టి దొరికినంత దోచుకుని పారిపోతున్నారు. ఇళ్లకు తాళాలు వేసి గుడికి వెళ్ళినా ఏదైనా ఊరికి వెళ్ళినా రెక్కీలు నిర్వహించి చటుక్కున వచ్చి ఏదోవిధంగా వారొచ్చిన పనిని నిర్విఘ్నంగా చేసుకుపోతున్నారు. ఆడవారి మెడలో చైన్ స్నాచింగ్‌లు నిత్యకృత్యం అయిపోతున్నాయి.బ్యాంకు ఎ.టి.ఎమ్. మిషన్లను చాకచక్యంగా ఓపెన్ చేసి అందులోని కాష్ మొత్తాన్ని దోచుకువెడుతున్నారు.నిన్నగాక మొన్న హైద్రాబాద్ చాందానగర్‌లోనున్న ఖజానా నగల దుకాణంలో పట్టపగలు పిస్టళ్లతో మొహాలకు గుడ్డలు కట్టుకుని నగలను దోచుకెళ్లారు.సిసికెమెరాల్లో కనిపించిన వారి ఆచూకి ఇంతవరకు తెలియరాలేదు. ఇందుకు కారణాలు ఈజీగా డబ్బు సంపాదించవచ్చనే దురాలోచన. చట్టాలను కొత్తగా మారిస్తే సరిపోదు. కఠిన శిక్షలు వేగవంతం చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రాజెక్టులు నిర్మించాలి

తెలంగాణ సాధారణ వర్షాపాతం ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు ఎక్సెస్ రైన్ ఫాల్ వచ్చి ఉంటుంది అలా వచ్చిన నీటిని ఎంత వరకు స్టోర్ చేస్తున్నాం అనే దాని మీద తెలంగాణ భవిత ఆధారపడి ఉంటుంది అని గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే తెలంగాణకు సముద్ర మార్గం కానీ అంతర్జాతీయ నీటి ప్రవాహం మార్గం కానీ లేదు. భూమి లోపలికి నీటినిఇంకేటట్టు చేయడం,చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలి. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు అనేదిఒక మేజర్ ఆబ్జెక్టివ్‌గా ఉన్నప్పుడు గత ప్రభుత్వం కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్‌లు నిర్మించినప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు ఆ పని చేయకూడదు.

- భారత అవినాష్, జనగామ

### మద్యం కేంద్రాలను నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జనవాడల మధ్య ఉంటున్నాయి.మద్యసేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతి మించి కొట్టుకుంటూ ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కొత్త షాప్‌లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

- కె.రామారావు, విశాఖపట్నం

### పరిష్కారం చూపాలి

ఇటీవల జాతీయ స్థాయిలోనడుస్తున్న కేంద్ర ఉద్యోగుల ఆరోగ్య పథకం మొత్తం ఆన్లైన్ సదుపాయాన్ని వేరే కొత్త సి డాక్ అనే సాఫ్ట్వేర్‌కి మార్చారు. మార్పు ఏదైనా మెరుగైన సదుపాయం, సులువు ఉంటే లబ్ధిదార్ల సేవలకు ఇబ్బంది ఉండదు. ఇది ఉచిత పథకం కాదు. ఒక వ్యక్తి సుమారు 35000 చొప్పున కట్టిన తర్వాత గుర్తింపు కార్డులు జారీచేశారు. సుమారు ఐదు సంవత్సరాలు సేవలు జరిగిన పథకంలో ఇప్పుడు కొత్త విధానంవారి అర్హత,వాలిడిటీలు తప్పుగా చూపిస్తూ తప్పుడు సమాచారంతో లబ్ధిదారులకు వైద్యం కోసం సేవలు నిరాకరించడం జరిగింది. స్థానిక కేంద్ర అధికార్లు సదరు ఫిర్యాదుని ముఖ్యంగా భావించి , డేటా మార్పిడి కోసం వారి పరిశీలనతో త్వరగా ఎగువ స్థాయి కేంద్రానికి నివేదికతో పాటు ,ఆన్లైన్ వ్యవస్థను వాడుకోవాలి. ఇది చాలా మందికి ఇదే సమస్య వచ్చిందనడం, తాము సరిచేయలేమని చెప్పడం కన్నా పరిష్కారం చూపాలి.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### ఉచిత బస్సు అందరికి ఇవ్వకూడదు

ఆడ, మగ సమానం అని చెప్పడానికి ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ ఒకటిమాత్రం కాదు.ఆడవారి దుస్తులు వేరు మగ వారు దుస్తులువేరు. ఆడవారి అవసరాలు వేరు మగవారి అవసరాలు వేరు.ఆడవారు చేయగలిగిన పనులకు మగవారు చేయగలిగిన పనులకు వ్యత్యాసం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రియాతి ప్రియమైన శిష్యుడైనటువంటి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన స్త్రీలకు ఉచిత బస్సు పథకం ఆర్థిక కష్టాలకు కారణమై అభాసుపాలయ్యింది. హైదరాబాదులో ఆటో డ్రైవర్ల ఆగ్రహానికి హేతువయ్యింది. ఉచిత బస్సు ప్రయాణం ఆర్థికంగా వెనకబడిన వారికి అనుమతించాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### రైళ్ల హాల్ట్ పునరుద్ధరణ మాట గాలికేనా?

వ్యాపార, వ్యవసాయ విద్యారంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిన పశ్చిమ గోదావరి జిల్లాఅత్తిలిలో టిక్కెట్లు విక్రయాలు తక్కువగా ఉన్నాయన్న సాకుతో 2021 సంవత్సరం కరోనా సమయంలో అత్తిలి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దు చేశారు. కరోనా భయం పూర్తిగా తొలగి ప్రయాణికుల సంఖ్య పెరిగినా, హాల్ట్‌ల పునరుద్ధరణ విషయం మాత్రం గాలికి వదిలివేసినట్లుగా కనిపిస్తుంది.

-డి. వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తిని కాపాడాలి!

**ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అయినప్పటికీ ఎన్నికల కమిషన్ నిర్వహణకు, కమిషన్ సభ్యుల వ్యక్తిగత అవసరాలకు అవసరమైన నిధులన్నీ ప్రభుత్వమే మంజూరు చేయాల్సి రావడం వల్ల వారు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. అందువల్ల ఎన్నికల సంఘానికి, సంఘం సభ్యులకు అవసరమైన నిధులు అధికారంలో వున్న ప్రభుత్వంపై ఆధారపడకుండా బడ్జెట్టులోనే ప్రత్యేకంగా కేటాయించే విధంగా చట్టంలో ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా ఎన్నికల కమిషన్ సభ్యులుగా పదవీ విరమణ చేసినఅనంతరం ప్రభుత్వ పరమైన పదవులు ఆశించడంవల్ల కూడా నిస్పాక్షికంగా వ్యవహరించ లేకపోతున్నారు. ఇదేసమయంలో పదవీ విరమణఅనంతరం ఎన్నికల కమిషన్ సభ్యులు ఎటువంటి ప్రభుత్వ పదవులు స్వీకరించడానికి అవకాశం లేకుండా చట్టాన్ని సవరించాలి. అంతేకాకుండా ఎలక్షన్ కమిషన్ సభ్యుల నియామక కమిటీలో ప్రతిపక్ష నాయకునితోపాటు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా చేర్చాల్సిన అవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ పాల్పడిన అక్రమాలపై దేశవ్యాప్తంగా అలజడి చేస్తున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు భారతదేశంపై విధించిన పన్నుల అంశం బిజెపి ప్రభుత్వాన్ని కాపాడుతోంది. ప్రతిపక్షనేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీహార్ ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలేకాకుండా కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఒక లోక్‌సభ నియోజకవర్గంలో లక్షకు పైగా దొంగ ఓటర్లను చేర్పించడం, ఒకే ఇంటి నెంబరులో వందల సంఖ్యలో ఓటర్లను నమోదు చేయడం వంటి అంశాలను వెలుగులోకి తీసుకువచ్చినప్పటికీ ఈ అంశాలు పూర్తిస్థాయిలో ప్రజల దృష్టికి వెళ్లడం లేదు.అధికారం దుర్వినియోగం చేసి, ఎన్నికల కమిషన్‌ను తమ చెప్పుచేతలలో పెట్టుకోవడం అధికారంలో వున్న రాజకీయ పార్టీలకుకొత్తమే కాదనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఉదాహరణకి 1971లో సార్వత్రిక ఎన్నికల్లో రాయబరేలి నియోజకవర్గం నుంచి ఇందిరాగాంధీ గెలిచారు. ఆమెపై పోటీచేసి ఓడిపోయిన రాజ్ నారాయణ్ ఎన్నికలలో అక్రమాలు జరిగాయని, ఇందిర ఎన్నికను సవాల్ చేస్తూ అలహాబాద్ హై కోర్టులో కేసు వేశాడు. అలహాబాద్ హైకోర్టు జూన్ 12, 1976న తీర్పు చెబుతూ ఎన్నికలలో అక్రమాలు జరిగాయని నిర్ధారిస్తూ ఇందిరా గాంధీని దోషిగా భావించి ఆరు సంవత్సరాల పాటు ఎన్నికలలో పాల్గొన రాదని కూడా తీర్పు చెప్పింది. జూన్ 24న సుప్రీం కోర్టు ఈ తీర్పు అమలు కాకుండా స్టే విధించడం, ఆ తర్వాత పరిణామాలలో 1975లో ఎమర్జెన్సీ విధించడం అందరికీ విదితమే. ఈ కారణంగానే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటుఇండియా కూటమి నేతలు చేస్తున్న ఆందోళనకు ప్రాధాన్యత లేకుండా పోతుందని కొంతమంది మేధావులు అభిప్రాయపడుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ వ్యవస్థ నియంత్రణ లేకుండా స్వతంత్రంగా వ్యవహరించే వ్యవస్థలలో భారత ఎన్నికల కమిషన్ ఒకటి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950వ సంవత్సరంలో భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. ఈ చట్టం ప్రకారం ఒకే వ్యక్తి ఎన్నికల కమిషన్‌గా వ్యవహరించేవారు. అయితే 1989, అక్టోబరులో భారత ఎన్నికల సంఘం చట్టంలో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు ప్రకారం ఎన్నికల సంఘంలో ఒకరే కాకుండా మొత్తం ముగ్గురు సభ్యులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ముగ్గురిలో ఒకరు ప్రధాన ఎన్నికల అధికారిగా, మిగిలిన ఇరువురు సభ్యులుగా వుంటారు. ముగ్గురిలో ఒకరు ప్రధాన అధికారి అయినప్పటికీ ఇతర సభ్యులపై పెత్తనం చేయకూడదు. ఏ నిర్ణయమైనా ముగ్గురు కలిసి తీసుకోవాలి. నిజానికి శేషన్ బాధ్యతలు స్వీకరించడానికి ముందే ముగ్గురు సభ్యులను నియమించాలని నిర్ణయించినప్పటికీ అది ఆచరణలోకి రాలేదు. ఈలోగా 1990లో శేషన్ ఎన్నికల అధికారిగా అధికారంలోనికి వచ్చాడు. 'నీతివంతు



లు సింహం వలే జీవింతురు' అనే సూక్తికి నిదర్శనం మాజీ ఎన్నికల కమీషనర్ టి.ఎన్.శేషన్ అని చెప్పవచ్చు. ఇప్పటి వరకు 31 ఎన్నికల సంఘాలు పనిచేయగా వీరిలో శేషన్‌కు ముందు లేదా తర్వాత పనిచేసిన ఏ ప్రధాన ఎన్నికల అధికారి శేషన్ మాదిరిగా పేరు తెచుకోలేకపోయారు. 1990 నుంచి 1996 డిసెంబరు వరకు భారత ప్రభుత్వ ఎన్నికల కమీషనర్‌గా పనిచేసిన శేషన్ తీసుకు వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, పనిచేసిన విధానం దేశం ఎప్పటికీ మర్చిపోలేదు. ఆయన పనిచేసినంతకాలం రాజకీయ పార్టీల నాయకుల గుండెల్లో దడ పుట్టించాడు. ఎన్నికల అధికారిగా శేషన్ తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పులు, కచ్చితంగా వ్యవహరించిన తీరుతో భీతిల్లిన రాజకీయవేత్తలు 1993లో అక్టోబర్ 1, నుంచి దాన్ని ముగ్గురు సభ్యులు ఉన్న కమిషన్‌గా మార్పుచేశారు. ఎన్నికల సంఘం సభ్యులను ఎంపిక చేయడానికి ప్రధాన మంత్రితోపాటు ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి వర్గంలోని ఒక సభ్యునితో ఒక కమిటీ ఏర్పడాలని భారత రాష్ట్రపతి నిర్దేశించారు. దేశానికి ఒక్కరే ప్రధాని ఒక్కరే రాష్ట్రపతి ఒక్కరే ముఖ్యమంత్రి ఉన్నట్లుగా ఒక్కరే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఉండాలని ఆ సమయంలో కొంతమంది మేధావులు అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై సుప్రీమ్ కోర్టులో కేసుదాఖలైంది. ఎన్నికల సంఘం సభ్యుల ఎంపికపై నిర్దిష్టమైన చట్టం చేసే వరకు ప్రధాన మంత్రితోపాటు ప్రతిపక్ష నాయకుడు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల సంఘం సభ్యులను సూచించాలని సుప్రీం కోర్టు ప్రకటించింది. ఎన్నికల సంఘం సభ్యుల నియామకం విషయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యునిగా వుండటం ఇష్టంలేని కేంద్రప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల సంఘం సభ్యుల నియామక చట్టానికి సంబంధించిన సెక్షన్ 7ను సవరిస్తూ 2023లో చట్టం చేసింది. ఈ సవరణ చట్టం ప్రకారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తావన లేకుండా ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడితోపాటుప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి వర్గంలోని ఒక సభ్యునితో ఒక కమిటీ ఏర్పడాలని భారత రాష్ట్రపతి నిర్దేశించారు. సవరించిన చట్టం ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు సభ్యులను ఎంపికచేసే ముగ్గురు సభ్యుల కమిటీలో ఇరువురు (ప్రధానమంత్రి, ఆయన సూచించే మరో కేంద్రమంత్రి అధికార పార్టీకి చెందినవారే కావడం, ప్రతిపక్ష నాయకుడు ఒక్కరే సభ్యునిగా వుండటం వల్ల ఆయన మాటకు విలువ లేకుండా పోతోంది. ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అయినప్పటికీ ఎన్నికల కమిషన్ నిర్వహణకు, కమిషన్ సభ్యుల వ్యక్తిగత అవసరాలకు అవసరమైన నిధులన్నీ ప్రభుత్వమే మంజూరు చేయాల్సి రావడం వల్ల వారు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. అందువల్ల ఎన్నికల సంఘానికి, సంఘం సభ్యులకు అవసరమైన నిధులు అధికారంలో వున్న ప్రభుత్వంపై ఆధారపడకుండా బడ్జెట్టులోనే ప్రత్యేకంగా కేటాయించే విధంగా చట్టంలో ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా ఎన్నికల కమిషన్ సభ్యులుగా పదవీ విరమణ చేసినఅనంతరం ప్రభుత్వ పరమైన పదవులు ఆశించడంవల్ల కూడా నిస్పాక్షికంగా వ్యవహరించ లేకపోతున్నారు. ఇదేసమయంలో పదవీ విరమణఅనంతరం ఎన్నికల కమిషన్ సభ్యులు ఎటువంటి ప్రభుత్వ పదవులు స్వీకరించడానికి అవకాశం లేకుండా చట్టాన్ని సవరించాలి. అంతేకాకుండా ఎలక్షన్ కమిషన్ సభ్యుల నియామక కమిటీలో ప్రతిపక్ష నాయకునితోపాటు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా చేర్చాల్సిన అవసరం వుంది. •

# మహిళా రక్షణ మాటల్లోనేనా?

ఎస్.సీతారామయ్య

అర్ధరాత్రి వేళ మహిళ వీధిలో ఒంటరిగా తిరగ్గలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అన్న మహాత్మా గాంధీ మాటకు ఇంకెప్పుడు సార్థకత? కొంత కాలంగా విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతి భద్రతలపరంగా మన వెనుకబాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య ధోరణులను ఎత్తి చూపుతున్నాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం, జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగుతుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18 ఏళ్లలోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు ఉంటున్నారు. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడి వేధింపులకు పాల్పడితే కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగత జీవిగా తుప్పల్లో పడి ఉంటే మహిళలకు ఇంకేం భద్రత? తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగిస్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు,సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్యకృత్యంగా మారుతోంది. ఎటుపోతున్నది మన సంప్రదాయం? మన ఆచార వ్యవహారాలతో వచ్చిన సంస్కారం, మన కట్టుబాట్లు ఏమైపోతున్నాయి? మన యువత, అసలు మనమంతా ఎటుపోతున్నాం? ఏది పరిష్కార మార్గం? మన దేశ సంపదగా భావించిన మన జీవన విధానాన్ని గురించి, మన విద్యా వ్యవస్థలతో పాటు మన ప్రభుత్వాల నిర్వాకం గురించి మాట్లాడాల్సిన అవసరం ఆసన్నమయింది. క్షణం ఆలస్యం చేస్తే ప్రతిక్షణం ఇక బాధపడక తప్పదు. స్కూళ్ళల్లో,కాలేజీలల్లో, పని ప్రాంతాల్లో మహిళలపై ఈమధ్య జరుగుతున్న దాష్టీకాలు లెక్కకు మిక్కిలి అవుతున్నాయి. నిజానికి విద్యాలయాలల్లో ఇంతకు మునుపు సేఫ్ అనుకున్న ప్రదేశాలల్లో ఇలాంటి ఘోరాలు జరుగుతుండటంతో సభ్య సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈసంవత్సరం జులై 14న, బాలాసోర్ లోని ఫకీర్ మోహన్ అటానమస్ కాలేజీలో బి.ఈడీ చదివే 20 సంవత్సరాల విద్యార్థిని సెల్ఫ్ ఇమ్మొలేషన్‌కు పాల్పడి 80శాతం కాలిన గాయాలతో మరణించింది. ఆమెకు జరిగిన అవమానం హృదయ విదారకం. ఆ కాలేజీలో ఒక సీనియర్ ఆధ్యపకుడు తనను లైంగికంగా అనేక సార్లు వేధించటానికి పాల్పడటం, ఆ విషయాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి అనేకసార్లు తీసుకోచ్చినా ఫలితం లేకపోవటంతో ప్రిన్సిపాల్ ఆఫీసు ముందే ఆమె బలవన్మరణానికి పాల్పడింది. ఆ తర్వాత వేధింపులకు పాల్పడిన వారిని అరెస్టు చేశారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవటంఅంటే ఇదే! ఆ చర్యే ఆ అమ్మాయి చనిపోకమునుపు, ఫిర్యాదు చేసిన వెంటనే తీసుకున్నట్లయితే ఒక విలువైన ప్రాణం దక్కేది. కోల్‌కతా లా కాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం, ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి.గతేడాది కోల్‌కతాలోని ఆర్జికర్ హాస్పిటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం ఒక వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు గతనెలలో వచ్చినవార్తలు సంచలనం కలిగించాయి. అధ్యాపకులు విద్యార్థినులను మానసికంగా, శారీరకంగా అవమానిస్తున్న తీరు బాధాకరం. చదువు చెప్పటంఅటుంచి, ఇలాంటి అమానుషాలకు తలపడే పంతుళ్లు ఇంకేం విద్యా బుద్ధులు నేర్పుతారు? అసలు ఎందుకు విద్యా సంస్థలలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి? ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యంచేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమవుతుంది.సంచలనం కలిగించిన అయేషామీరా, రిపితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు ఇప్పటికీ శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. దీనికితోడు సినిమాల్లో, వెబ్‌సిరీస్లో, సోషల్ మీడియాలో అడ్డూ అదుపూలేని విషసంస్కృతి ప్రవహిస్తోంది. దీనిని నియంత్రించడంతో పాటు పనిప్రాంతాల్లో, విద్యా వైద్యకేంద్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలి. స్త్రీ పురుష సమానత్వ భావనను ఇంటా బయటా పెంపొందించాలి. అప్పుడే ఆడపిల్లలపై అకృత్యాలకు అడ్డుకట్ట పడుతుంది. •

# ట్రంప్ టారిఫ్ తుఫాన్‌తో మత్స్య రైతులు విలవిల

అప్పన్న గొనప

డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన 50 శాతం అధిక సుంకం నిర్ణయం, భారత్‌అమెరికా వాణిజ్య సంబంధాల్లో ఇప్పటివరకు సంభవించిన అత్యంత తీవ్రమైన పరిణామంగా నిలిచింది. ఈ చర్యతో భారతదేశం నుంచి అమెరికాకు జరిగే సముద్ర ఆహార ఎగుమతులపై తీవ్రమైన ఆర్థిక భారంపడనుంది. సుమారుగా 60,000 కోట్ల రూపాయల విలువైన భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో దాదాపు 40 శాతం అమెరికా మార్కెట్‌కి చెందుతున్నదిగా పరిశ్రమ వర్గాల అంచనా.తాజా సుంకాల ప్రభావంతో రూ. 24,000 కోట్ల మేర నష్టంవాటిల్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రభావం కేవలం దిగుమతిదారులకే పరిమితం కాకుండా, భారతదేశంలోని లక్షలాది మంది మత్స్యకారులు, రైతులు, ప్రాసెసింగ్ కార్మికులు, రవాణాదారులు, శ్రింక్ రైతుల జీవనాధారాలపై నేరుగా ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారతదేశం ప్రపంచంలో సముద్ర ఆహార ఎగుమతుల ప్రధాన కేంద్రంగా ఉన్నప్పటికీ, అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య సమతుల్యతకు విఘాతం కలిగించేదిగా మారింది. భారత్‌కు పోటీగా ఉన్న ఎక్వెడార్‌కు 10శాతం, ఇండోనేషియాకు 19శాతం, వియత్నాం దేశానికి 20 శాతం మాత్రమే దిగుమతి సుంకాలు ఉండగా, భారతదేశంపై 50శాతం సుంకం విధించడం భారత ఉత్పత్తులను అమెరికన్ మార్కెట్ నుంచి తప్పించివేసే విధంగా ఉంది. ఇది మన రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధరలు పొందలేని పరిస్థితిని కలిగిస్తుంది. పెట్టుబడులకు భద్రత లేకపోవడం వల్ల రైతుల ఉత్సాహం క్షీణిస్తోంది. వ్యవసాయ రంగంపై పెట్టుబడి పెట్టాలన్న సంకల్పాన్ని కూడా ఇది ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత తరుణంలో రైతుల్లో తీవ్రమైన సందిగ్ధత నెలకొంది. మార్కెట్‌పై స్పష్టత లేకపోవడం, తక్కువ ధరల భయం, పెట్టుబడి తిరిగి వచ్చే నమ్మకం లేకపోవడం వలన కొందరు రైతులు సాగును పూర్తిగా నిలిపివేశారు. ఇది కేవలం వ్యక్తిగత ఆదాయ నష్టమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకూ ఆర్థిక సంక్షోభాన్ని తలపెట్టే ప్రమాదం. భారత ప్రభుత్వం ఈచర్యను తీవ్రంగా ఖండించింది. ఇది కేవలం వాణిజ్య చర్య మాత్రమే కాకుండా, దేశ వ్యవసాయ స్వావలంబనకు నేరుగా దెబ్బ తీసే చర్యగా భావించింది. ప్రధాని చేసిన వ్యాఖ్యలు 'రైతుల సంక్షేమం కోసం ఏదైనా త్యాగానికి సిద్ధంగా ఉన్నాను' అన్నవి రైతులకు ధైర్యాన్ని ఇచ్చేలా ఉన్నాయి. వ్యవసాయ రంగం, మత్స్యకారుల హక్కులు, గ్రామీణ జీవన విధానం ఇవన్నింటిపై ప్రభుత్వం అమరంగా నిలవబోతున్నదన్న సంకేతం ఇచ్చింది. అమెరికాతో వాణిజ్య చర్చలు విఫలమైన నేపథ్యంలో, భారత్ తన ప్రాథమిక నిబంధనలను తాము రాజీపడబోమన్న స్పష్టతతో ముందుకు సాగుతోంది. దేశ



ప్రయోజనాల పరిరక్షణకు ఇది తప్పనిసరి. ఈ పరిణామాలు భారత్ విదేశీ మార్కెట్లపై అధికంగా ఆధారపడే విధానాన్ని పునఃపరిశీలించే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే కొత్త మార్కెట్లను అన్వేషించే దిశగా అడుగులు వేసింది. యూరోప్, జపాన్, కొరియా, రష్యా వంటి దేశాల్లో భారత సముద్ర ఆహార ఉత్పత్తులకు అవకాశాలు ఉన్నాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఆయా దేశాల నిబంధనలకు అనుగుణంగా ప్రాసెసింగ్, క్వాలిటీ, ట్రేసబిలిటీ వంటి అంశాల్లో మెరుగుదల చేయాల్సిన అవసరం ఉంది. దేశీయంగా కూడా వినియోగాన్ని పెంపొందించేందుకు ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలన్న దిశగా ప్రభుత్వ ఆలోచనలు సాగుతున్నాయి. ఈ రంగంలో ముఖ్యంగా చిన్న రైతులు, మహిళా కార్మికులు పెద్ద ఎత్తున ఆధారపడుతున్నారు. ఈ ఆదాయ ప్రవాహం ఆగిపోవడం గ్రామీణ జీవనరీతిని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టే ప్రమాదాన్ని కలిగిస్తోంది. పరిశ్రమల్లో సగటున 15 శాతం నిల్వగా ఉన్న ఉత్పత్తులు తక్కువ ధరలకు అమ్మకానికి దారి తీయడం, ప్రాసెసింగ్ యూనిట్ల మూతలు పడే ప్రమాదం, ఈ వ్యవస్థలో పనిచేస్తున్నవేలాది మందికి ఉద్యోగ నష్టం కలిగే ప్రమాదం కూడా గమనించదగినది. ప్రస్తుతం ఈ సమస్యకు తక్షణ పరిష్కారం అవసరం. ప్రభుత్వం ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టినప్పటికీ, రుణ మాఫీలు, ఉత్పత్తి సబ్సిడీలు, స్థిరమైన మార్కెట్ లింకేజీలు, ఎగుమతులకు ప్రమాణపత్రాలు, సాంకేతిక మద్దతు వంటి అంశాల్లో మరింత ప్రభావవంతమైన చర్యలు అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమన్వయంతో వ్యవహరించి రైతులకు ప్రత్యక్ష సహాయాన్ని అందించాల్సిన బాధ్యతను మరిచిపోవద్దు. ఈ సంక్షోభం మానవీయ ప్రభావంతో పాటు వ్యవసాయ విధానాలలో ఉన్న లోపాలను బయటపెడుతోంది. పరిమిత మార్కెట్లపై ఆధారపడటం ఎంత ప్రమాదకరమో ఇది బలంగా చాటింది. వ్యవసాయ రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాలంటే మార్కెట్ విస్తరణ, నిల్వ సదుపాయాల పెంపు, విలువ ఆధారిత ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వ్యూహాలు వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు తాత్కాలికంగా కనిపించినా, దీర్ఘకాలికంగా పరిశ్రమపై తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు. మత్స్య పరిశ్రమ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భాగంగా ఉంది. ఈ రంగానికి తగిన ప్రోత్సాహం లభించకపోతే గ్రామీణ ఆదాయ భద్రత ప్రమాదంలో పడుతుంది. ప్రభుత్వం, పరిశ్రమలు, రైతులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగినప్పుడే ఈ సంక్షోభానికి స్థిర పరిష్కారం దొరుకుతుంది. ఈ సమస్యను అవకాశంగా మలచుకోవడం మన చేతుల్లోనే ఉంది. ధైర్యవంతమైన నిర్ణయాలు, వ్యూహాత్మక ఆలోచనలు, సమర్థవంతమైన కార్యాచరణ ద్వారా రైతుల జీవనోపాధిని కాపాడుకోవడమే కాకుండా, దేశ ఆర్థిక భద్రతను నిలబెట్టుకోవచ్చు. ఇప్పుడు తీసుకునే చర్యలు, రైతుల పట్ల మన గౌరవాన్ని సూచించేవే కావాలి. మన భవిష్యత్తు వ్యవసాయ రంగాన్ని పునర్నిర్మించేందుకు ఇదే సరైన సమయం. •

5_5.qxd 8/18/2025 12:04 AM Page 1



# పవన్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారా...

## - ఇక క్యాడర్‌కు పండగేనా..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్టు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీనిమరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఒక లెక్క ఈ నాలుగేళ్లు మరొక లెక్క జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖలకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కళ్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు.

**మంత్రిత్వ శాఖపైనే :**

తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్‌కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ పీరియడ్ ముగిసిపోవడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవంకూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కళ్యాణ్ పై గతంలో విమర్శలు చేసే వెంటనే సోషల్ మీడియా ద్వారానో మీడియా సమావేశాలు ద్వారానో ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు.

**అసలుకే ఎసరు అని :**

ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు..? అసలుకే ఎసరు వస్తుందని భావించి పవన్ కళ్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కళ్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీల్లో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు.

**ఈ ప్రతిపాదనలతో :**

దీంతో పాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబునాయుడు ముందు పవన్ కళ్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరుసగా అనేక నియోజకవర్గాల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒక సారి కూటమి పార్టీల అగ్రనేతల సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కళ్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కళ్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు.

# మద్దిపాడు పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

- పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ, సిబ్బంది పనితీరుపై ఆరా తీసిన జిల్లా ఎస్పీ
- పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి
- సిబ్బంది పనితీరుపై ఆరా








**మద్దిపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మద్దిపాడు పోలీసు స్టేషన్‌పై వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణలు మేరకు, స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు,రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, మహిళా సహాయక కేంద్రం, రికార్డ్స్, సిడీ ఫైల్స్ తదితర అంశాలను సమీక్షించారు. పోలీసు స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు.174 సీఆర్ పీసీ, మిస్సింగ్ కేసులు, పాత పెండింగ్ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్ధేశం చేశారు. గ్రేవ్ కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసి, తగిన సాక్షాధారాలతో ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చేయాలన్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని కనుక దానికి అనుగుణంగా పోలీసు స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చేయాలని, డయల్ 100 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత ముందస్తు చర్యలు తీసుకోవాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, పోలీసు స్టేషన్‌లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సీసీ కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఇంకా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విస్తృతంగా స్కూల్/ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని,గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులు దారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై బి.శివరామయ్య, సిబ్బంది ఉన్నారు.

# ఒంగోలు పుస్తక మేళాలో ఎన్.బి.టి బాల సాహిత్యం ఆవిష్కరణ

**ఒంగోలుటౌన్ ప్రభాతవార్త**

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియాను భారత ప్రభుత్వం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధీనంలో 1957లో స్థాపించింది. దేశ వ్యాప్తంగా పుస్తక సంస్కృతిని పరివ్యాప్తం చేయడంతో పాటు సామాన్యునికి పుస్తకం సరసమైనధరలకు అందాలన్న సంకల్పంతో ప్రారంభించబడిన ట్రస్టు గత అరవ్కైయేడు సంవత్సరాలుగా ఈ దిశగా పనిచేస్తోంది. అందులో భాగంగా జిల్లాలు మొదలుకుని జాతీయ, అంతర్జాతీయ పుస్తక మేళాలు, సదస్సులు, కార్యశాలతో పాటు దేశవ్యాప్తంగా పుస్తక వికాస కార్యక్రమాలు, కార్యశాలలను జరుపుతోంది. వాటిలో భాగంగా ఒంగోలు పుస్తక మహోత్సవంలో పిల్లల కోసం రెండు కార్యశాలలతో పాటు ఇటీవల ప్రచురించిన బాల సాహిత్యాన్ని ఆవిష్కరించింది. ఇందులో భాగంగా 17 అగస్టు, 2025 ఆదివారం సాయంత్రం 6 గంటలకు పుస్తక మహీత్సవ మైదానంలోని మాదాల రంగారావు వేదిక మీద ఎన్.బి.టి. బాల సాహిత్యం ఆవిష్కరణ జరిగింది. ఈ పుస్తకాలన్నీ గతంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖతో కలిసి జరిపిన కార్యశాలల్లో రూపొందించబడిన పుస్తకాలు.



ప్రకాశం



తెలుగు వారి దినపత్రిక
వార్త

# చందు శ్రీనివాస్, బాబూరావులకు సత్కారం



**ఒంగోలుటౌన్ ప్రభాతవార్త**

ఒంగోలు నగరానికి వచ్చిన అమెరికన్ ప్రోగ్రసీవ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాప అధ్యక్షులు చందు శ్రీనివాస్,కనిగిరి మాజీ ఎమ్మెల్యే,కదిరి బాబూరావులను మాజీ ఎ.ఎం.సి.ఛైర్మెన్ ఐనాబత్తిన ఘనశ్యాం మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూల్ రోడ్‌లోని తులసి రామ్ హాల్ సెంటర్ సమీపంలో గల ఎ గ్రాండ్ హోటల్‌లో చందుశ్రీనివాస్,బాబూరావులు స్థానిక పరిస్థితులను ఘనశ్యామ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చందుశ్రీనివాస్‌ను కదిరిబాబురావులను పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఘనశ్యాం వెంట బాలకృష్ణ,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం అంత ఈజీ కాదా..?

## - సర్వీసులు ఎక్కువ ఉన్నా




**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నిన్నటి నుంచి ప్రారంభమైంది. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి విధివిధానాలను ఆర్టీసీ అధికారులు విడుదల చేశారు. ఐదు రకాల బస్సుల్లో మాత్రమే ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్నా తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు, మంత్రుల బృందం అక్కడ అధ్యయనం చేసి వచ్చి లోటుపాట్లను గమనించిన తరువాత విధి విధానాలను విడుదల చేసింది. ఐదు బస్సుల్లో అనుమతించడాన్ని ఎవరు తప్పు పట్టరు. ఎందుకంటే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్ని బస్సుల్లోనూ అమలు చేయాలంటే అది ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారుతుంది. మరో వైపు డబ్బులు చెల్లించి ప్రయాణం చేస్తున్న వారికి ఇబ్బంది కలుగుతుంది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే సప్తగిరి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కుదరదని చెప్పడం సరైన చర్య అని అంటున్నారు. రోజు తిరుపతి నుంచి వేల సంఖ్యలో తిరుమలకు భక్తులు వెళ్తుంటారు. సప్తగిరి బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం అమలు చేస్తే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడతారు. ఎక్కువ బస్సులు ఉన్నప్పటికి వేగంగా తనిఖీలు చేయడం సిబ్బందికి కత్తిమీద సాము అవుతుంది. అమరావతి, ఇంద్ర, వెన్నెల, గరుడ, డీలక్స్, ఆల్ట్రా డీలక్స్ వంటి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తే ఇక అందరూ అవసరం లేకపోయినా ప్రయాణాలు పెట్టుకుంటారు. అందుకే కొన్ని సర్వీసులకు మాత్రమే ఈ ఉచిత ప్రయాణం అమలు చేయడం సబబేనని అంటున్నారు. ప్రస్తుతం కేవలం పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగులు, సిటి ఆర్డినరీ, సిటి మెట్రో, ఎక్స్‌ప్రెస్ వంటి సర్వీసులకు మాత్రమే ఏపీ ప్రభుత్వం ఉచిత ప్రయాణం అమలు చేసింది. అంటే ఇవి ఎక్కువగా జిల్లాల పరిధి దాటవు. రాష్ట్రంలో పర్యటించాలంటే ఈ బస్సుల్లో ప్రయాణిస్తూ అనేక చోట్ల దిగి గమ్య స్థానానికి చేరుకోవాల్సి ఉంటుంది. ఎవరో కొందరు తప్పింది అలాంటి సాహసం చేసే అవకాశం ఉండకపోవచ్చు. దూర ప్రయాణం చేయాలంటే అమరావతి, ఇంద్ర, వెన్నెల, గరుడ, డీలక్స్, ఆల్ట్రా డీలక్స్ వంటి బస్సుల్లో టిక్కెట్ చెల్లించి ప్రయాణం చేయవచ్చు. అయితే ఇందులోనూ తొలి నాళ్లల్లో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నగర పరిధిలో ప్రయాణాలకు మాత్రం వీటిని ఎక్కువ మంది వినియోగించుకునే అవకాశం ఉంది. ఉచిత ప్రయాణం మొదలైన తరువాత ఎదరయ్యే ఇబ్బందులను గుర్తించి వాటిని తొలగించుకుంటూ ముందుకు వెళ్లాలని భావించాలని తెలియవచ్చింది. మొత్తం మీద ఉచిత బస్సు ప్రయాణం దగ్గర ప్రయాణం చేసే వారికి మాత్రమే సులువు. అదే దూర ప్రాంతాలకు వెళ్లాలంటే కష్టమే. దూర ప్రాంతాల మహిళలకు ఎక్కువగా కుటుంబ సభ్యులతో ప్రయాణించాలనుకుంటారు. అందులోనూ 6వేల బస్సులు మాత్రం అందుబాటులో ఉండటంతో అందరూ మహిళలు ఈ ఉచిత ప్రయాణం సాహసానికి ఒడిగట్టే అవకాశం లేదన్న అంచనాల్లో అధికారులు ఉన్నారు. అందుకే ఆగష్టు నెలాఖరుకు కాని ఈ ఉచిత బస్సుప్రయాణాన్ని ఎంత మంది వినియోగించు కున్నారన్న దానిపై స్పష్టత రానుంది.

# ఆర్టీసీ బస్టాండు విషయంలో అవగాహన కలిగి మాట్లాడండి : ఎమ్మెల్యే చంద్రశేఖర్

## - కూటమి నాయకుల చురకలు, హితవు



**పెద్దదోర్నాల, ఆగష్టు 17, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే హోదాలో ఉన్న తాటిపర్తి చంద్రశేఖర్ దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ స్థలం విషయంలో అవగాహన లేకుండా టీడీపీ కూటమి నాయకులను విమర్శిస్తే సహించేది లేదని, సబ్జెక్ట్ తెలుసుకుని మాట్లాడాలని పెద్దదోర్నాల మండల టీడీపీ కూటమి నాయకులు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు చురకలు అంటించారు.పెద్దదోర్నాల మండలంలో పెద్ద బొమ్మలాపురం, ఎడవల్లి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్ దోర్నాలలోని ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని శనివారం సందర్శించి కూటమి నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్పందించిన పెద్దదోర్నాల మండల టీడీపీ కూటమ ఇ నాయకులు ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించి తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్అండ్‌బి శాఖకు డబ్బు చెల్లించి ఆ స్థలాన్ని ఆర్టీసీకి విలీనం చేశామని గొప్పలు చెప్తున్నావు ఎవరు చెల్లించారో పేరు ఉచ్చరించలేకపోతున్నావు. ఆర్టీసీ బస్టాండ్ విషయంలో నీకు ఎంత అవగాహన ఉందో ఇట్టే అర్థమయిపోతుందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న ఆదిమూలపు సురేష్ ఆర్అండ్‌బి శాఖకు 7 లక్షల 70 వేలు చెల్లించి ఆ స్థలాన్ని ఆర్టీసీకి విలీనం చేయించారు. మీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అది జరగలేదు. ముందు అది తెలుసుకో. అంతకంటే ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు, ఒంగోలు ఎంపీ కరణం బలరాం, జంకె వెంకటరెడ్డి, అప్పటి టీడీపీ మండల కన్వీనర్ స్వర్గీయ గంట కేశవ బ్రహ్మానందరెడ్డి ఆ స్థలంలో ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపించి అప్పటి టీడీపీ మండల కన్వీనర్ స్వర్గీయ గంట కేశవ బ్రహ్మానందరెడ్డి ఆ స్థలంలో ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపించి బస్టాండ్ చేశారు. మీ 5 సంవత్సరాల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ బస్టాండు నిర్వహించడానికి చేతకాలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టలేకపోతే కనీసం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలోనైనా ప్రజలకు అవసరమైన ఆర్టీసీ బస్టాండ్ నిర్మించుటకు మీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మా టీడీపీ నాయకులు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు మొరపెట్టుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూకుమ్మడిగా గూడూరి ఎరిక్షన్‌బాబు వెళ్లి వినతిపత్రం ద్వారా విన్నవించుకుంటే అది జీర్ణించుకోలేని నీవు కూటమి నాయకులు ఆర్టీసీ స్థలాన్ని కబ్జా చేసేందుకు పన్నాగం చేస్తున్నారని విమర్శిస్తావా..? ఏమి తెలిసి మాట్లాడుతున్నావ్ ఎమ్మెల్యే చంద్రశేఖర్..? కూటమి నాయకుల్లో ఎవరు కబ్జా చేస్తున్నారో పేరు చెప్పే దమ్ము ధైర్యం నీకుందా..? మా నాయకుడు గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. నీవు అలా చేయలేక కిందపడ్డ పై చేయి మాదే అని అంటున్నావ్. నీ వ్యవహారం ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉంది. వెలుగొండ ప్రాజెక్టు విషయంలో పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేస్తున్నామని మీ వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ప్రజలు మోసం చేసింది వాస్తవం కాదా..? మీరు వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తే బడ్జెట్లో డబ్బులు ఎందుకు అడుగుతున్నారు..? పనులు ఎందుకు చేయమంటున్నారు..? నిర్వాసితులకు పునరావాసం కల్పించారా..? ముంపు గ్రామాలను తరలించారా..? నష్టపరిహారం చెల్లించారా..? ఇటువంటివి ఏదీ చేయకుండా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేశామని ప్రజలను మోసం చేయలేదా..?ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకుని వాస్తవాలతో ప్రజల్లోకిరండి. తప్పుడు ఆరోపణలు, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని కూటమి నాయకులు విమర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు షేక్ మాబు, టీఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, బీసీ నాయకులు ఇరిగే దేవయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అంధకారంలో దొడ్డవరం గ్రామ పంచాయతీ కార్యాలయం




- గ్రామంలో వీధి దీపాలు వెలగని పరిస్థితి
- పారిశుధ్యం కార్మికులకు అందని జీతభత్యాలు
- 15 రోజుల నుంచి గ్రామ పంచాయతీలో కరెంట్ నిల్
- కరెంట్ లేక ఉద్యోగులు చెట్ల కిందనే విధులు
- కనీసం కరెంటు బిల్లు కూడా కట్టించుకోని పరిస్థితి
- ప్రధాన వీధుల వెంట చెత్త కుప్పల దర్శనం
- సర్పంచ్ సహకరించట్లేదంటున్న కార్యదర్శి, గ్రామస్తుల ఆరోపణ
- స్థానిక పోలీసు స్టేషన్‌లో కార్యదర్శి కంప్లైంటు
- నాయకుల ఒత్తిడితో విత్ డ్రా

**మద్దిపాడు, ఆగష్టు 17, ప్రభాతవార్త**

దొడ్డవరం గ్రామ పంచాయతీ అంటేనే గ్రామస్తులు ఫిర్యాదులు, అధికారుల విచారణ, అవినీతి, చెక్ పవర్ పోవటం, ఉద్యోగుల సస్పెండ్, అక్కడ పని చేయాలంటే మరొక గ్రామం నుంచి ఉద్యోగులు రానటువంటి పరిస్థితి ఇలాంటి మాత్రమే గుర్తుకొచ్చే గ్రామమే దొడ్డవరం గ్రామపంచాయతీ, కూటమి ప్రభుత్వం రాష్ట్రంఒ ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న తరుణంలో పూర్తిగా వ్యతిరేకం విధానంలో కొనసాగే గ్రామ పంచాయతీ జిల్లాలోనే గుర్తుకొచ్చే పంచాయతీ ఏదైనా ఉంది అని అంటే అది దొడ్డవరం గ్రామ పంచాయతీ అని జిల్లా, మండల ఉన్నత స్థాయి అధికారుల నోళ్ళల్లో జపించే పదమే దొడ్డవరం గ్రామ పంచాయతీ. ప్రధాన కారణం గతంలో పని చేసినటువంటి పంచాయతీ కార్యదర్శి, స్థానిక సర్పంచ్ పాలకవర్గం సభ్యులకు తెలియకుండానే గ్రామంలోని తాగునీటి సరఫరా నిమిత్తమై ఏర్పాటు చేసిన స్కీం నగదును మాయం చేయడంతో గ్రామస్తుల్లోనూ నమ్మకం పోయి గ్రామాలలో చెల్లించవలసినటువంటి పన్నులు చెల్లించకపోవడం ఒక విధానం అయితే, మరొక పక్క అవినీతి ఆరోపణలతో అధికారులు సక్రమైన విధానంలో విచారణ చేపట్టిన కూడా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సరైనటువంటి చర్యలు తీసుకోపోవడమే ప్రధాన కారణంగా నిలిచాయి. గత 15 రోజుల నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయానికి విద్యుత్ సరఫరా ఆగిపోయి కార్యాలయ నిర్వహణ పనులకు ఆటంకం ఏర్పడింది. దీంతో విధులు నిర్వహించాల్సిన అటువంటి గ్రామ పంచాయతీ ఉద్యోగులు విధులను పంచాయతీ ఆవరణంలోని చెట్ల కిందనే పని చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామంలోని ప్రజలు విమర్శలు చేయడంతో మండల ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయంలోనే పంచాయతీ అధికారులు తాత్కాలిక విధులు నిర్వహించారు. కార్యాలయానికి వచ్చి కనీసం కరెంటు బిల్లు కడదాం అన్నా కూడా అధికారులు కరెంట్ బిల్లు కూడా కట్టించుకోలేని పరిస్థితి. దీనిపై కూటమి ప్రభుత్వంలోని టీడీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శి అయిన రాజా రమేష్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్యాలయానికి సంబంధించిన కరెంట్ లైన్ తాలూకా మీటర్లు రికార్డులు రూము నందు ఉన్నాయని ఆ రూమ్‌కి తాళాలు వేసి ఉన్నాయని ఆ తాళాలు తన వద్ద లేవని సర్పంచ్ వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఆ నాయకులు రికార్డ్ రూమ్ తాళాలు పగలగొట్టి రిపేరు చేయి వద్దా అనే ఆలోచనతో రూము తాళాలు పగలగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో స్థానిక సర్పంచ్ ఒత్తిడి మేరకు పంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకు తెలియపరుస్తామంటూ ఒత్తిడి తీసుకొచ్చి పంచాయతీ కార్యదర్శి ఇచ్చినటువంటి ఫిర్యాదును విరమించుకునే విధంగా చేశారని ఆరోపణలు ఉన్నాయి. గత వారం రోజుల కిందట డిప్యూటీ ఎంపీడీఓ కే.రఘుబాబు పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్‌కు కార్యాలయంలో విద్యుత్ మరమ్మత్తులు చేయించాలని ఆదేశాలు జారీ చేయడంతో విద్యుత్ మరమ్మత్తులు చేపట్టారు అవి ఒక రోజు మాత్రమే పని చేశాయి. అనంతరం యధారాజా తధా ప్రజా అన్నట్టుగానే పంచాయతీ కార్యాలయంలోనే విధులు నిర్వహణకు ఆటంకం యధావిధిగానే కొనసాగింది. గ్రామంలోని పారిశుధ్య పనులు కుంటుపడ్డాయి. వీధిలైట్లు వెలగట్లేదు. ప్రధాన వీధులేమట ఎక్కడ సర్దుకుప్పలు అక్కడే దర్శనమిస్తున్నాయి. దీనిపై అనేక పర్యాయాలు 8వ వార్డు నెంబర్ అయినటువంటి భీమవరపు వెంకటరావు ఫిర్యాదు చేసి నాకూడా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేశారు. గత ఐదు నెలల నుంచి పారిశుధ్య కార్మికులకు జీతభత్యాలు పంచాయతీ వారు చెల్లించలేదని, దీనిపై పంచాయతీ కార్యదర్శి రాజా రమేష్‌ను అడుగుగా తాను అన్ని విదాలుగా ఫైల్స్ రెడీ చేశానని స్థానిక సర్పంచ్ ఓటిపి చెప్పట్లేదని కార్యదర్శి తెలుపుతున్నాడని ఈ విషయంపై జిల్లా మండల ఉన్నత స్థాయి అధికారులకు అనేక పర్యాయాలు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదని సెడ్ మిత్రా మోరబోయిన సురేష్ ఆరోపించారు. పంచాయతీ పరిధిలోని గ్రామస్తులు గ్రామంలోని అభివృద్ధి పనులు కుంటుపడటంతో పన్నుల చెల్లించే పరిస్థితి కూడాలేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో తమ గ్రామాన్ని అభివృద్ధి పరిచే విధానంలో రాష్ట్ర , జిల్లా, మండల ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయానికి విద్యుత్ సరఫరాను నిమిత్తమై మరమ్మత్తులు చేపట్టి పంచాయతీ కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వహణకు సహకరించగలరని, గ్రామంలోని జరిగిన అవినీతిపై సక్రమమైన విధానంలో విచారణ చేపట్టి, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వగలరని దొడ్డవరం గ్రామస్తులు కోరుచున్నారు.

### - గ్రామంలో వెలగని వీధి దీపాలు :



**భీవరపు వెంకటరావు, 8వ వార్డు మెంబరు, దొడ్డవరం**

గత కొన్ని నెలల నుంచి గ్రామంలోనే వీధి దీపాలు వెలగట్లేదని, దీంతో గ్రామంలో అంధకార పరిస్థితుల్లో గడుపుతున్నాం.

### - కార్మికులకు జీతాలు లేవు :



**మోరబోయిన సురేష్, దొడ్డవరం**


పారిశుధ్య కార్మికులకు కొన్ని నెలల నుంచి జీతాలు ఇవ్వట్లేదు అని అనేక పర్యాయాలు జిల్లా, మండల ఉన్నత స్థాయి అధికారులకు తెలియపరిచినా కూడా ఫలితం శూన్యం.

## నూతన వధువరులను ఆశీర్వదించిన పానెం



**బల్లికురవ , ఆగస్టు 17 ,ప్రభాతవార్త**
మండలంలోని,వల్లాపల్లి గ్రామం నందు వైఎస్ఆర్సీపీ నాయకులు మంచాల శ్రీనివాస రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులు కృష్ణారెడ్డి , ప్రశాంతిలను అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ పాణెం చిన్న హనిమి రెడ్డి సోదరుడు, వైఎస్ఆర్సీపీ నాయకులు నరసింహారెడ్డి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్లికురవ మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, సర్పంచ్లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## గూడా వారి వివాహానికి హాజరైన పానెం



**అద్దంకి , ఆగస్టు 17 ప్రభాతవార్త**
సింగరకొండలోని వేమారెడ్డి సేవా సమితి (రెడ్ల సత్రం)లో వైఎస్ఆర్సీపీ నాయకులు గూడా శ్రీనివాస రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులు శంకర్ రెడ్డి , సాయి చందన లను, అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ పాణెం చిన్న హనిమిరెడ్డి సోదరుడు, వైఎస్ఆర్సీపీ నాయకులు నరసింహ రెడ్డి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట పట్టణ పార్టీ కౌన్సిలర్స్, వార్డు ఇంచార్జ్ లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**అద్దంకి , ఆగస్టు 17 ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో మొండితోకపాలెంకు చెందిన పేద కుటుంబం బందారు కుమార్ వద్దుల వారి కుమార్తె బందారు శివాని వివాహ ఖర్చులు నిమిత్తం, రోటరీని సంప్రదించగా, రోటరీ ఆఫీస్ లో బందారు శివాని వివాహ ఖర్చుల నిమిత్తము 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణచంద్రరావు, సెక్రటరీ ఆకురాతి హరి ప్రసాద్, చప్పిడి వీరయ్య, పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రహదారిని తవ్వేశారు

### - వాహన దారులకు తప్పని తిప్పలు



**బల్లికురవ, ఆగస్టు 17, ప్రభాతవార్త**
బల్లికురవ, అద్దంకి రహదారిలో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. 33 ఒక మైలు వద్ద అద్దంకి బ్రాంచ్ కెనాల్ పై హైలెవల్ వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. స్లాబ్ దశకు ఆ పనులు చేరుకున్నాయి. అయితే ఆదివారం ప్రత్యామ్నాయ రహదారిని తవ్వేశారు. రోజు ఆ వైపు వెళ్లే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు యధావిధిగానే అక్కడి వరకు వెళ్ళాయి. తీరా అక్కడికి వెళ్లిన తర్వాత ప్రత్యామ్నాయ రహదారిని తవ్వేస్తున్నారు. కనీస సమాచారం కూడా లేకుండా ఈ విధంగా వ్యవహరించడంపై వాహనదారులు మండిపడుతున్నారు. శ్రావణమాసపు శుభకార్యాల కారణంగా శుభ కార్యాలకు హాజరయ్యేవారు అధిక సంఖ్యలో అక్కడిదాకా వచ్చి, తిట్టుకుంటూ కాలువలో దిగి మరి ద్విచక్రవాహనాలను ఆ వైపుకు చేర్చుకుంటున్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న గుత్తేదారుని వ్యవహార శైలి పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధూవరులకు పానెం ఆశీర్వాదం

**బల్లికురవ, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని వల్లాపల్లి గ్రామానికి చెందిన వైకాపా నేత మంచాల శ్రీనివాసరెడ్డి కుమారుడు కృష్ణారెడ్డి, ప్రశాంతిల వివాహం ఆదివారం వల్లాపల్లిలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి అద్దంకి వైకాపా ఇన్ఛార్జీ పాణెం హనీమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి,హాజరైవధూవరులను ఆశీర్వదించారు .వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజయ్యారు. మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చంగలయ్య, టీడీపీ క్లస్టర్ ఇన్ఛార్జీ మల్లినీడి గోవిందరావు, మాజీ ఎంపీపీ గుర్రం రంగారావు, కన్వీనర్ దేవినేని కృష్ణబాబు,జిల్లాకార్యదర్శి ప్రసాద్రెడ్డి,తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



## జర్నలిస్టులకు అక్రిడిడేషన్లు వెంటనే మంజూరు చేయాలి

### - ఘనంగా జరిగిన ఏపియూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### - యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ





**మార్కాపురం రూరల్, ఆగస్టు 17 ,ప్రభాతవార్త**
జర్నలిస్టుల సమ్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిసునతన్న ఏపియూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా సర్వజన ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ మాట్లాడుతూ జర్నలిస్ట్ ఉద్యమ పితామహుడు నేషనల్ హెరాల్డ్ పత్రిక సంపాదకుడు మానికొండ చలపతిరావు ఆధ్వర్యంలో 1957వ సంవత్సరం ఆగస్టు 17వ తేదీన ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియూడబ్ల్యూజే)ను స్థాపించడం జరిగిందన్నారు. నాడు కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 17మంది సభ్యులతో ఏర్పడిన సంస్థ నేడు తెలంగాణ రాష్ట్రంలో 10వేలమంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10వేలమంది సభ్యులకు పైగా నేడు దేశంలోనే అతిపెద్ద జర్నలిస్ట్ సంఘంగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ల హక్కులు, సంక్షేమం కోసం పత్రికా ప్రమాణాలు, విలువల కోసం యూనియన్ నిరంతరం కృషిచేస్తుందని అన్నారు. జర్నలిస్టులకు వెంటనే త్వరితగతిన అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ పాలసీ సౌకర్యాన్ని, ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కె బాజీవలి, కోశాధికారి దారివేముల బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె అన్ను, బి సుబ్రమణ్యం, యూనియన్ నాయకులు డి జగన్మోహన్ రెడ్డి, ఎస్కె రఫి, ఎస్కె మస్తాన్, బి బాలకృష్ణ, కల్లూరి వెంకటేశ్వర్లు (వార్త), వై సుబ్బారావు, ఎస్కె ముకుందర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ప్రజా సంకల్ప వేదిక సమావేశం



**మార్కాపురం రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త**
ప్రజా సంకల్ప వేదికను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయుటలో భాగంగా ఆదివారం ప్రకాశం జిల్లా మార్కాపురంలోని ప్రజా సంకల్ప వేదిక కార్యాలయంలో దక్షిణ కోస్తా జిల్లా ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మదిరె రంగసాయి రెడ్డి హాజరై క్షేత్రస్థాయిలో ప్రజా సంకల్ప వేదిక బలోపేతానికి సభ్యులు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలకు మన రాజ్యాంగం కల్పించిన హక్కులను క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి ప్రజలను చైతన్యపరచాలని కోరారు.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి




**మార్కాపురం రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫి, పట్టణ కార్యదర్శి పి.రూబెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, కానీ సమస్యలు పరిష్కరించకుండా, కార్మికుల ఉపాధి దూరం చేసే వర్క్ ఔట్సోర్సింగ్ విధానాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి టెండర్ విధానాన్ని తీసుకువచ్చి కాంట్రాక్టర్లకు కట్టబెట్టే ప్రయత్నంను వ్యతిరేకించారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60సంవత్సరాలు నిండిన వారికి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా తొలగించడం జరుగుతుందని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని మరియు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కాలపు ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, షరతులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పధకాలను కార్మికులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. మహాసభలో గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలు, కార్యక్రమాలను కార్యదర్శి ప్రవేశపెట్టగా మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె సుబ్బరాయుడు, జి హరి, పి సలాంఖాన్, పి శ్రీను, ఎం చెన్నకేశవులు, ఏ రమణ, చిన్నరాయుడు, బ్రహ్మాం, ఇమాంసా, మహేష్, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తితో కళకళలాడుతున్న ఆర్టీసీ బస్సులు, బస్టాండులు

### - మహిళలతో కిక్కిరిసిన ఆర్టీసీ డిపో ప్రాంగణం


### - ఉచిత బస్సా మజాకా అంటున్న ప్రయాణీకులు

**మార్కాపురం రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆదివారం సాయంత్రం మహిళా ప్రయాణీకులతో కిక్కిరిసి పోయింది. మార్కాపురం టు మాచర్ల బస్సులో మొత్తం మహిళలే ఉండటం, ఎక్కటం కోసం, సీటు కోసం అందరూ ఎగబడటంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సాటి ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారింది అంటూ బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. బస్సుకు బస్సు మొత్తం మహిళలే ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచింది. కూటమి ప్రభుత్వం ఆగస్టు 15నుంచి మహిళలకు స్త్రీశక్తి పథకములో భాగంగా 5రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు వెసలుబాటు కల్పించింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరి, ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది. మూడు రోజులు సెలవు దినాలు కావటం, ఉచిత బస్సు ప్రయాణం అవకాశం రావటంతో బస్సులలో, బస్టాండులలో మహిళలు కిక్కిరిసి ఉన్నారని, భవిష్యత్లో రద్దీని దృష్టిలో పెట్టుకొని సర్వీసులు పెంచకపోతే ప్రయాణీకులు ఎదుర్కోవలసి వస్తుందని ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలని పలువురు గుసగుసలాడుకోవడం గమనార్హం.






## ఉస్తేల వారి వివాహ వేడుకలో గాయం తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని హాజీపురం గ్రామం ఎస్సీ కాలనీ నంనదు ఉస్తేల కొండయ్య కుమారుడు కృపారావు వివాహ వేడుకల్లో మండల టీడీపీ క్లస్టర్ ఇన్ఛార్జీ గాయం తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వరుడికి అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాచర్ల గురుకులంలో ప్రత్యేక వైద్యశిబిరం



**రాచర్ల, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన రాచర్ల బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం అనుములవీడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కె రమేష్ తమ సిబ్బందితో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువు కుంటున్న బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ కె రమేష్ మాట్లాడుతూ బాలికలకు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలలో 35మంది బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని ముగ్గురికి సాధారణ జ్వరాలు ఉన్నట్లు గుర్తించి అవసరమైన చికిత్సలు నిర్వహించామని తెలిపారు. వైద్యశిభిరాన్ని ఇన్చార్జి డిసిఓ అరుణ, మండల విద్యాశాఖాధికారి వి.గిరిధరశర్మలు సందర్శించి బాలికల ఆరోగ్య స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మేరీ మంజుల, వైద్యసిబ్బంది జి వెంకటేశ్వర్లు, వై రంగనాయకులు, ఎం ప్రసాద్, శ్రీనివాసులు, ప్రీతి,ఎన్.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంలో 200 మందికి చికిత్సలు

**సంతనూతలపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 200 మంది రోగులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెగా వైద్య శిబిరాన్ని వెంకట రమణ హాస్పిటల్కు చెందిన ప్రముఖులు నరములు, వెన్నుపూస, మెదడు వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ కోరారు. ఈ శిబిరంలో ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలను రోగులకు ఉచితంగా అందించారు. ఈ మెగా వైద్య శిబిరంలో వైద్యులు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యేశ్వరి, సుధాకర్, వేద వ్యాస్, సయ్యద్ జహీ దమ్మద్లు రోగులకు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో పీర్లమాన్యం అభివృద్ధి కమిటీ నాయకులు షేక్ కాలేశా, హాస్పిటల్ మేనేజర్ షేక్ అహ్మద్, పీఆర్ఓలు ఆలపాటి సూర్యప్రకాష్, సుగుణరావులు హాస్పిటల్ వైద్య సిబ్బంది లక్ష్మణ్, కళ్యాణ్, యశ్వంత్, ప్రశాంత్, మౌనిక, జెస్సీ తదితరులు పాల్గొన్నారు.






## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై మాధవరావు




**హనుమంతునిపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని రౌడీషీటర్లకు అనుమానస్పద వ్యక్తులకు ఎస్సై కే.మాధవ రావు ఆదివారం పోలీసు స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వారిని ఉద్దేశించి మండలంలోని గ్రామాల్లో మంచి వాతావరణం కోసం పోలీసులకు సహకరించాలి, రౌడీయిజం చేసిన ప్రజలను మహిళలను ఇబ్బంది పెట్టిన,వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించవద్దని, గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఒక వేళ ఎవరైనా రౌడీషీటర్లు అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడిన చట్టరీత్య కఠిన చర్యలు తుంటాయని హెచ్చరించారు.

## నిశ్చితార్థ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

**హనుమంతునిపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని మహమ్మదాపురం గ్రామ పగడాల విజయభాస్కర్రెడ్డి కుమారుడి నిశ్చిత్యార్థ వేడుకలకు కనిగిరిఎమ్మెల్యే డాక్టర్ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై నూతన జంటకుఅక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గాయం రామిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



7_7.qxd 8/18/2025 12:10 AM Page 1



## పుట్టవారిపాలెం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**సంతమాగులూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పార్టీ లకు, కులాలకు అతీతంగా ఘనంగా జరిపారు.ఉదయం నుండి శ్రీకృష్ణ బగవానునికి పూజ కార్యక్రమం, ఊరేగింపు,ప్రసాదనం పంపిణీ ఉట్టి కొట్టే కార్యక్రమంతో సంబరంగా జరిగాయి.ఉట్టిని కార్తీక్ అనే యువకుడు కొట్టటంతో గ్రామ సర్పంచ్ గురుయాదవ్, కమిటీ సభ్యులు యూత్ లీడర్స్ కార్తీక్‌ని సన్మానించారు.

## బిజేపి నాయకుల ఆధ్వర్యంలో మధుకర్ జన్మదిన వేడుకలు



**గిద్దలూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా జనరల్ సెక్రటరీ జెవి నారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ విస్తరణలో ఆయన కృషి అనిర్వచనీయమని అందువలన ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖశాంతమైన జీవితాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.

## మద్దిమాను గుర్రప్ప స్వామిని దర్శించుకున్న కృష్ణకిశోర్ రెడ్డి




**గిద్దలూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
కడప జిల్లా పోరుమామిళ్ళ మండలం రంగ సముద్రం పంచాయితీ వడ్లమాను గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ మద్దిమాను గుర్రప్ప స్వామికి కొమరోలు మండలం బెడుసుపల్లి గ్రామానికి చెందిన పునుగుపాటి రమేష్ కుటుంబ సభ్యులు మొక్కుబడులు సమర్పించుకోగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా గుర్రప్ప స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆయనకు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోడి ఓబుల్ రెడ్డి, మాదాల నగేష్, మాదాల సురేష్, బోయిళ్ళ బాలిరెడ్డి, ముత్తుముల యల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమిలో భాగంగా ఉట్టి వేడుకలు




**సంతనూతలపాడు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
సంతనూతలపాడుఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆదివారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమిలో భాగంగా రోహిణి నక్షత్రాన్ని పురష్కరించుకుని ఘనంగా ఉట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నేలబట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించారు. స్థానిక ముఠామేస్త్రీ నల్లగట్ల అనిల్ ఉట్టి వేడుకల్లో ఉట్టిని కొట్టారు. నెల్లూరుకు చెందిన చెందూరి వెంకట కృష్ణయ్య ఈ వేడుకలకు ఉభయ దాతగా వ్యవహరించారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.


## మోటార్ సైకిల్ ఢీ.. ఒకరు దుర్మరణం

**తాళ్లూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం నుంచి శివరాంపురం వెళ్లే రోడ్డులో సోమవరప్పాడు పోలేరమ్మ గుడి సమీపంలో ఆదివారం ఎదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్ళు ఢీ కొన్న సంఘటనలో ఓ వృద్దుడు మృతి చెందాడు. వివరాలు.. శివరాంపురం గ్రామానికి చెందిన గోనుగుంట చిన సుబ్బారావు (బాబురావు)(74) గత కొన్ని ఏళ్ల క్రితం తూర్పు గంగవరం వచ్చి స్థిరపడ్డాడు. అయితే శివరాంపురం వద్ద ఉన్న ఆయన పొలాన్ని



చూసేందుకు ఆదివారం తన బైక్‌పై వెళ్లు సమయంలో ఎదురుగా వస్తున్న యువకుల బైక్ ఢీ కొంది. దీంతో ఎగిరి పక్కన ఉన్న కల్వర్టు మీద పడి మృతి చెందాడు. అయితే ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్సై మోహనరావు తెలిపారు.

# ఘనంగా జరుగుతున్న రేణుకమ్మ తల్లి కొలుపులు వేడుకలు




**సంతనూతలపాడు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పి.గుడిపాడు గ్రామంలో ఘనంగా రేణుకమ్మ తల్లి కొలుపులు వేడుకలు జరుగుతున్నాయి. ఆదివారం నాడు జరిగినమా తుడుపువేడుకలకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌ఖుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సంద్భంగా రేణుకమ్మ అమ్మవారిఆలయంలో వేదపండితులు ఎస్.రవి కుమార్, ఆలయ అర్చకులు కుంచల వెంకట స్వామిలు ఆధ్వర్యంలో ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈనెల 12వ తేదీ నుండి 14 గ్రామాల పరిధికి సంబంధించి గుడిపాడు గ్రామంలో కుంచాల వారి ఇలవేల్పు రేణుకమ్మ తల్లి కొలుపులు గనంగా జరుగు తున్నాయి.ఈ నెల 20వ తేదీతో ముగియ నున్నాయి.హైదరాబాద్ తదితర కేంద్రాల నుండి ఈ కొలుపులకు విశేషంగా తరలివచ్చారు. రేణుకమ్మ తల్లి కొలుపులు గుడిపాడు గ్రామంలో ఒక పండుగ వాతావరణంలో జరుగుతున్నాయి. అనంతరం వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలను రేణుకమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయఅభివృద్ధి ప్రతినిధులు కుంచాల వెంకట స్వామి, కుంచాల సుబ్బారావు, రమణయ్య, వెంకటరావు, రామయ్య తదితరులు పర్యవేక్షించారు. మా తుడుపు పూజా వేడుకల్లో వందలాది మంది దంపతులు కూర్చున్నారు. అనంతరం రేణుకమ్మ అమ్మవారికి గుడిపాడుగ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు .ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌తో పాటు సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ డైరక్టర్ మల్లవరపు రామకృష్ణారెడ్డి, ఒంగోలు డైరీ మాజీ డైరక్టర్ అబ్బూరి శ్రీనివాసరావు,గ్రామస్తులు పసుపులేటి మోహన్‌రావు,కుంచాలరాజు, ఆంజనేయులు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. పలు కేంద్రాల నుండి ఈ రేణుకమ్మ తల్లి కొలుపులు వేడుకలకు వేలాది మంది తరలివచ్చారు.

# ఘనంగా నాగభైరవ పురస్కార ప్రధానోత్సవం 2025

**ఒంగోలుటౌన్ ప్రభాతవార్త**
డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేరుమీద ప్రతి సంవత్సరం చేసినట్లే ఈ సంవత్సరం కూడా నాగభైరవ సాహిత్య పీఠం పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రదానం చేసింది. ఈ సభకు డా.నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఆదివారం ఒంగోలు రెడ్ క్రాస్ భవనంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీనటులు రఘుబాబు మాట్లాడుతూ నాగభైరవ కోటేశ్వర రావుని తాను చిన్నప్పుడు తాత అని పిలిచే వాడనని అంటూ వారితో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తుచ తప్పకుండా నాగభైరవ కోటేశ్వరరావు పేరిట పురస్కారాలను ప్రదానం చేయడం సముచితంగా ఉందని తెలియజేస్తూ, ఈ పనిని మనస్ఫూర్తిగా చేస్తున్న ఆదినారాయణను అభినందించారు. మరొక అతిథిగా పాల్గొన్న ఈదర హరిబాబు మాట్లాడుతూ చరిత్ర ప్రసిద్ధి గాంచిన కోటేశ్వరరావు పేరిట అమూల్యమైన పుస్తకాలకు పురస్కారాలను అందించడం ఎంతో బాగుందనిపేర్కొన్నారు. తర్వాత కళామిత్రమండలి అధ్యక్షుడు డా.నూనె అంకమ్మరావు నాగభైరవ గురించి ప్రసంగిస్తూ సంస్కారవంతమైన కదిలించే కవిత్వాన్ని కళ్ళముందుంచి ఆయన కవిత్వమే ఊపిరిగా బతికారని, పద్యాన్ని హృద్యంగా,గద్యాన్ని సేద్యంగా సమపాళ్లలో రంగరించి రచనలు చేసిన గొప్ప సాహితీవేత్త నాగభైరవ అని కొనియాడారు. వీరవల్లి సుబ్బారావు సాహిత్యపీఠం చేస్తున్న సాహిత్య సేవను అభినందించారు. కుర్రా ప్రసాద్ బాబు నాగభైరవతో తన పరిచయాన్ని వివరించారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు కళా పురస్కార గ్రహీత కె.కె.ఎల్.స్వామి గురించి, డాక్టర్ నూనె అంకమ్మరావు నాగభైరవ ఆత్మీయ పురస్కార గ్రహీత గిరిబాబు గురించి, సాహిత్య పురస్కార గ్రహీతలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి (నెత్తురునది) గురించి తేళ్ళ అరుణ, కోనేరు కల్పన(దర్పణం)గురించి డాక్టర్ బీరం సుందరరావు విపులంగా చెప్పారు. పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ పురస్కార ప్రదాతలు గుళ్ళపల్లి సుబ్బారావు, చుండి వెంకన్నరావులు అనువాదం ప్రక్రియలో బహుమతులు పొందిన




రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కోనేరు కల్పనలకు వరుసగా రు.10,000/, 5,000/, చొప్పున నగదు బహుమతులతో సన్మానం చేశారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, చుండి బేబీ సుజాతలు కలిసినాగభైరవ కళాపురస్కారం (రు.10,000/ ) కె.కెఎల్. స్వామికి,నాగభైరవ ఆత్మీయ పురస్కారం గిరిబాబు పక్షంలో రఘుబాబుకి ప్రదానం చేశారు. సభను డాక్టర్ నూనె అంకమ్మరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, కె.బాలకోటయ్య, వి.ఝూన్సీదుర్గ,బీరం అరుణ, కేయస్వీ ప్రసాద్,పోతినేని వెంకటేశ్వర్లు, బెజవాడ రామారావు,డాక్టర్ నాగభైరవ ఆంజనేయులు ఇంకా ఒంగోలులోని కవులు, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు. అందరి సమక్షంలో పురస్కార ప్రధాన సభ ఘనంగా జరిగింది.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు




**తాళ్లూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలసిన జిల్లాలో ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు,పుచ్చకాయల విజయలక్ష్మీ అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వరశర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు . కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించు కోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ పక్కన ఉన్న పుట్ట,నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జి.వాసు బాబు, ఛైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఆర్‌ఏ కాటూరి ప్రసాదు,సిబ్బంది పర్యవేక్షించారు. అలాగే మాధవరం గ్రామ యాదవ్‌లు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ మహిళలు గుంటి గంగాభవాని, పోలేరమ్మ అమ్మవారికి పొంగళ్లు నైవేద్యం చెల్లించారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యుజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుక

## - కేక్ కట్ చేసి సాంఘీక సంక్షేమ విద్యార్థుల వసతి గృహంలో పండ్లు పంపిణీ




**సంతమాగులూరు ,ఆగష్టు 17, ప్రభాతవార్త**
ఏపీయూడబ్ల్యుజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుక రాష్ట్ర సంగం పిలువు మేరకు సంతమాగులూరు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని పాత్రికేయ మిత్రులు స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల నడుమ యూనియన్ 69వ ఆవిర్భావ వేడుకలు జరిపారు. విద్యార్థుల సమక్షంలో యూనియన్ ఆవిర్భావ కేక్‌ను కట్ చేసి పంచుకున్నారు అనంతరం విద్యార్థులకు పండ్లు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మల్టీ మీడియా అసోషియేషన్ గౌరవ అద్యక్షులు గుర్రాల రామ్మోహన్, అద్యక్ష ,కార్యదర్శులు అంగలకుదిటి కోటేవ్వరరావు, షేక్ నాగూర్‌వలి,సన్నెగంటి ఆంజనేయులు, వినోద్, ఖాదర్‌మస్తాన్, అనిల్ పాల్గొన్నారు. యూనియన్ పిలుపును పాటించి కార్యక్రమం విజవంతంగా నిర్వహించిన పాత్రికేయులను సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యుజే ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బలుపునూరి కృష్ణారెడ్డి, సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అద్యక్షులు కంచర్ల సుబ్బారావు, కార్యదర్శి షేక్ కాలేషావలి ,మొగిలి సుబ్బారావు, బాలాంజనేయులు, నాగూర్, దూళ్ళిపాళ్ల వేణుబాబు తదితరులు అభినందించారు. ఇలాంటి యూనియన్ కార్యక్రమాలు భవిష్యత్‌లో మరింత విజయ వంతంగా జరపుకునేందుకు పానరతికేయు లందరూఐకమత్యంగా ముందుకు సాగాలనిసీనియర్ పాత్రికేయుడుబి.కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.

8_8.qxd 8/18/2025 12:09 AM Page 1



## కనిగిరి వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల



**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీలోని ఇందిరా కాలనీకి చెందిన షేక్ పాచ్చావలి - ఖాజా మస్తాన్‌బి కుమార్తె హబి బున్నీసా వివాహంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మాజీ కౌన్సిలర్ పోలిచర్ల రహీం,ముప్పర్లపాటి శంషీర్‌భాష, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, గోడినారాయణరెడ్డి, షేక్ సంధాని,షేక్ ఖాదర్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన మహిళకు అండగా నిలిచిన దద్దాల నారాయణయాదవ్

**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**



కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ మానవత్వం చాటు కున్నారు. వెలిగండ్ల మండలం కొటాలపల్లి - మరపగుంట్ల మార్గ మధ్యంలో రంగనపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ ప్రమాదవశాత్తు బైక్ మీద నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో వివాహ కార్యక్రమానికి జమాజరవుతున్న దద్దాల నారాయణ యాదవ్ ప్రమాదాన్ని గమనించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన మహిళకు తక్షణ చికిత్స అందేలా 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించే విధంగా చొరువ చూపారు. దద్దాల నారాయణ వెంట పల్నాటి భాస్కర్‌రెడ్డి, స్వర్ణ ఏడుకొండలు, ఆవుల భాస్కర్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు. సకాలంలో స్పందించి ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషించినందుకు స్థానికులు, గ్రామస్తులు దద్దాల నారాయణ యాదవ్‌ను అభినందిస్తూ 'మానవత్వం మూర్తిరూపం' అని కొనియాడారు.


## దివాకరపల్లిలో బయోగ్యాస్ ప్లాంట్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గం పెద్ద చెర్లోపల్లి మండలంలోని దివాకరపల్లిలో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్‌పనులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం పరిశీలించారు .ఈసందర్భం గా ఆయన ప్లాంట్ నిర్మాణం, జరుగుతున్న పనులపురోగతిని సమీక్షించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు ఉపాధిఅవకాశాలు కల్పించేలా పర్యావరణానికి మేలు చేసేలా ఈ ప్లాంట్ ఉపయోగకరంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో ఇటువంటి పరిశ్రమలు కీలకమని, ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి హామీ ఇచ్చారు.

## వంటిపెంట సాయికృష్ణ - లక్ష్మీ వివాహానికి హాజరైన జడ్పీటీసీ కస్తూరిరెడ్డి



**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
కనిగిరి మండలం మాచవరం గ్రామానికి చెందిన వంటిపెంట శ్రీనివాసరెడ్డి- రాధా దంపతుల కుమారుడు సాయికృష్ణ లక్ష్మీల వివాహ వేడుక ఆదివారం కనిగిరి మైత్రి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ కస్తూరిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బొర్రారెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, బోగాల మాలకొండారెడ్డి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## కాకిపిచ్చుక పాఠశాలలో చిన్నారులకు వినూత్నబోధన

### - కోతులు వడ్డించే రెస్టారెంట్‌తో సృజనాత్మక పాఠం

**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని కాకి పిచ్చుక పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు వినోదాత్మకంగా ఆసక్తికరంగా బోధన నిర్వహించారు. పాఠశాల డైరక్టర్ ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విశేషాలను చిన్నారులకు పరిచయం చేశారు. అందులో భాగంగా ఆయన జపాన్ దేశంలోని ఉట్స్ నోమియా పట్టణం లో ఉన్న కయబుకియా టవెర్న్ రెస్టారెంట్ ప్రత్యేకతను వివరించారు. ఈ రెస్టారెంట్‌లో మానవుల్లా యూనిఫార్మ్‌లు వేసుకున్న కోతులు కస్టమర్లకు డ్రింక్స్, స్నాక్స్, బిర్యానీలు, టవెల్స్ వడ్డిస్తాయని తెలిపారు. కస్టమర్లు ఆ కోతులతో సెల్ఫీలు దిగుతూ వినూత్న అనుభూతిని ఆస్వాదిస్తారని, భోజనం చేసిన తర్వాత వారికి ఉడికించిన సోయాబీన్స్‌తో పాటు బహుమతులు అందజేస్తారని ఆయన వివరించారు. అదే విధంగా థాయిలాండ్, మలేషియా దేశాల్లో కోతులకు చిన్నప్పటి నుంచే కొబ్బరి చెట్ల నుండి బొండాలు దించడానికి ప్రత్యేక శిక్షణ ఇస్తారని చెప్పారు. మనుషులు చెట్లెక్కడం వలన జరిగే ప్రమాదాలను నివారించడమే కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నాయని ఉదాహరణలు చూపించారు. భారతదేశంలో కూడా ఇలాంటి శిక్షణా విధానాలు చేపట్టి, ఆర్థిక లాభాలతో పాటు దేశ ప్రగతికి తోడ్పడవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తరువాత చిన్నారులు సాంప్రదాయ ఆటలు ఆడుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. పిల్లికి చెలగాటం- ఎలుకకు ప్రాణసంకటం అనే సామెతను విద్యార్థులు దృశ్య రూపంలో ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొని వినూత్న బోధన పద్ధతిని ఆస్వాదించారు.



## ప్రజాస్వామ్య రక్షణలో యువత భాగస్వాములు కావాలి

### - సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి

**దర్శి, ఆగస్టు 17, ప్రభాతవార్త**






భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని ఎల్‌బీజీ భవన్‌లో జిల్లా స్థాయి క్లాసులు నిర్వహించటం జరిగింది. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహారించడం జరిగింది. ఈ క్లాసులలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ నేటి ప్రజాస్వామ్యం చెడు మార్గాలకి తావిస్తుందని నేటి యువత చెడు మార్గాలలో కాకుండా ప్రజాస్వామ్య రక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నాయని రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత యువకులకు శాశ్వత నిరుద్యోగ సమస్యల పరిష్కార మార్గం చూపాలన్నారు. డ్రగ్స్ అంతం డీవైఎఫ్ఐ పంతం అనే నినాదంతో యువత పాటుపడాలన్నారు. లౌకికవాదం రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాల గడుస్తున్నప్పటికి దేశంలో పేదరికం తగ్గకుండా పెరుగుతావుందని పట్టించుకున్న నాధుడే లేరన్నారు. ప్రజాస్వామ్యంలో ఫాస్ లిస్టు సమాజం కోసం యువత అడుగులు వేసి వారి బంగారు భవిష్యత్తును మార్చుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వానికి సంస్థలు బలపడితేనే నిరుద్యోగం కాదనీ దేశం సస్యశ్యామలం అవుతుందని ఈ విధంగా యువత పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేఎఫ్ బాబు, జిల్లా నాయకులు పి.నరేంద్ర, ఎం.కొండయ్య, పి.కిరణ్, నవీన్ కుమార్, పీరా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ

### ప్రధాన కార్యదర్శిగా కపురం శ్రీనివాసరెడ్డి



**దర్శి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
పొదిలిలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి మానవత సంస్థ వ్యవస్థాపకుడు ఎన్.రామచంద్రారెడ్డి విచ్చేసిన శుభ సందర్భంలో భాగంగా ప్రకాశం జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ సభ్యులచే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు దర్శి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్‌గా పని చేస్తున్న కపురం శ్రీనివాసరెడ్డిని ప్రకాశం జిల్లా జిల్లా మానవత సంస్థకు ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని 10 శాఖల మానవతా మూర్తులందరిచేత ఏకగ్రీవంగా ఎన్నుకోబడి ఈ రోజు కపురం శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలన్న ఆలోచన బలంగా ఉండబట్టే సుదీర్ఘ రాజకీయాలను సైతం పూర్తిగా వదులుకొని ఈ సంస్థ చెంతకు రావడం జరిగిందని, సేవ చేస్తే దేనిలో దక్కని ఆత్మసంతృప్తి దీనిలో దొరుకుతుందని, మానవుని ఆయుష్ పెరుగుతుందని కపురం శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రసంగించారు.

## మెండా వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఆదిమూలపు, మాదాసి





**టంగుటూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం బాబూజీ కాలనీ నంనదు మెండాకోటేశ్వరరావు, సుబ్బరతమ్మ దంపతుల ఆహ్వానంతో వారి కుమారుని వివాహ మహోత్సవ వేడుకలలో మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ ఆదిమూలపు సురేష్, వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్యలు పాల్గొని నూతన వధూవరులు సతీష్‌బాబు, సౌందర్యలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## బాలు వారి వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఉగ్ర, బజాజ్ ఓబుల్‌రెడ్డి



**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
కనిగిరి మండలం తాళ్లూరు గ్రామంలో బాలు కోటేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బజాజ్ ఓబుల్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, అంబటి శ్రీనివాసులు, గ్రామంలోని ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొని కొత్త వధూవరులను ఆశీర్వదించారు.

## జిల్లా స్థాయి యోగాసనా పోటీలు ప్రారంభం

**ఒంగోలు, ప్రభాతవార్త**
యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ ఆధ్వర్యంలో ఆదివారం జరుగుతున్న జిల్లా స్థాయి యోగాసనా పోటీలు ఆంధ్ర కేసరి కాలేజీలో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ పీఠ్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ బాలుజీ యోగాచార్య గంధవళ్ల పాల్గొని ఈ పోటీల్లో గెలుపొందిన వాళ్లు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయి ఏషియన్ గేమ్స్‌లో కూడా పార్టిసిపేట్ చేసి ఒలంపిక్స్ దాకా వెళ్ళవచ్చని యోగాన్ని స్పోర్ట్స్‌లో కలిపారని మూడు శాతం ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్ కూడా కల్పించినట్లుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందేనని చెప్పారు. అలాగే ఈ ఫ్రోగ్రాంలో హెల్త్ ఆఫీసర్ గంగరాజు నాగేశ్వరరావు పతంజలి కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి సాధించిన వాళ్లు 21వ తేదీ తాడేపల్లిగూడెంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి వెళ్తారు. అలాగే సెప్టెంబర్ 25వ నేషనల్ స్థాయి పోటీలు విజయవాడలో జరుగుతున్నట్టు కార్యక్రమ నిర్వహకులు సోమా సుబ్బారావు, బోయపాటి రవి, ఉపాధ్యక్షులు అడ్వకేట్ దేవకుమారి, జాయింట్ సెక్రటరీ కేవీ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు

**బల్లికురవ, ఆగస్టు 17, ప్రభాతవార్త**



శ్రావణ ఆదివారం సందర్భంగా గ్రామ దేవతల ఆలయాలలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని బల్లికురవ, గొర్రెపాడు, ఈర్ల గంగమ్మ దేవాలయం, గుంటుపల్లి పోలేరమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు కొనసాగాయి. ఈ సందర్భంగా బల్లికురవలో అమ్మవారి భక్తుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడంతో పాటు పట్టు వస్త్రాలతో విశేష అలంకరణలు చేశారు. సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగింది. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నందిపాడులో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

### - భక్తులకు అన్నదానం





**మద్దిపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నందిపాడు దళితవాడలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. నందిపాడు గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. గత మూడు రోజుల నుండి సాంప్రదాయ బద్ధంగా హోమాలు నిర్వహించారు. ఎంతో భక్తి భావంతో గ్రామస్తులు ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు పోతినేని శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, రాయపాటి శ్రీనివాసరావు, కొర్రపాటి మాధవరావు, గడ్డం రవి, మండవ ప్రతాప్, చిన్నబ్బాయి, దళితవాడ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మరో అల్పపీడనం..

**దొనకొండ,ఆగస్టు 17,ప్రభాతవార్త**




తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..బంగాళాఖాతంలో ఈ నెల 18, 23 తేదీల్లో అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వీటి ప్రభావంతో రాగల మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీవర్షాలు కురవనున్నాయి. సోమవారం తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. 18, 19 తేదీల్లో అత్యంత అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది..బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు..ప్రధాన పోర్టుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ..విశాఖ,గంగవరం, కాకినాడ, నిజాంపట్నం,మచిలీపట్నం..కృష్ణపట్నం పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ..ఐదురోజులు వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేశారు.

## ఫ్రీ బస్ స్కీమ్.. ఆధార్ జిరాక్స్, సాఫ్ట్ కాపీలకు అనుమతి ?

**దొనకొండ,ఆగస్టు 17,ప్రభాతవార్త**
స్త్రీ శక్తి స్కీమ్ అమలులో భాగంగా RTC బస్సుల్లో ఆధార్ జిరాక్స్, సెల్ఫోన్లో సాఫ్ట్ కాపీని అనుమతించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.పథకం అమలు తీరుపై CM చంద్రబాబు సమీక్షించారు. ఘాట్ రోడ్లలోనూ ఉచిత ప్రయాణానికి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. గడచిన 30 గంటల్లో 12 లక్షల మందికి పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు అధికారులు తెలిపారు. ఎల్లుండి నుంచి రద్దీ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

## గంటవారి వివాహ వేడుకలో ఇన్‌ఛార్జీ దద్దాల



**హనుమంతునిపాడు, ఆగష్టు 17, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో హనుమంతునిపాడు గ్రామం గంట లక్ష్మీరెడ్డి, విజయలక్ష్మీ దంపతుల కుమారుడు అభిలాష్‌రెడ్డి వివాహ వేడుకలో కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యక్కంటి శ్రీనివాసరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, గోడి నారాయణరెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, కలికాయి నారాయణ, గంట లక్ష్మీరెడ్డి, చిన్నయ్య, రుద్రపాటి సాల్మన్‌రాజు, గోపి, గంట నాగార్జునరెడ్డి, కంది వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పెన్షన్లను తొలగించవద్దు

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వం దివ్యాంగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పెన్షన్ కోల్పోయిన దివ్యాంగులను ప్రత్యక్షంగా కలిసివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లు నిలిపివేస్తూ, అంగవైకల్య శాతం తక్కువగా ఉందని అనర్హులుగా ప్రకటించడం సబబు కాదన్నారు. నిజంగా అంగవైకల్యం ఎక్కువగా ఉన్న వారిని పెన్షన్‌ల నుంచి తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రస్తుతం పెన్షన్ కోల్పోయిన వారు మళ్లీ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకుని దరఖాస్తులు సమర్పించుకోవాలని సూచనలు ఇస్తున్నా, కనిగిరి ప్రాంతానికి చెందిన దివ్యాంగులు ఇతర ప్రాంతాల్లోని ఏరియా వైద్యశాలలకు వెళ్లడం వల్ల ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గఫార్ తెలిపారు. అందుకే కనిగిరిలోనే ప్రత్యేక సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి, దివ్యాంగుల అంగవైకల్యం శాతం నిర్ధారించే అవకాశం కల్పించాలని, అర్హత గల దివ్యాంగుల పెన్షన్లను ప్రభుత్వం తొలగించవద్దని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని కోరారు.



18-8Pg5 9th page_18-8Pg5.qxd 8/17/2025 11:29 PM Page 1



# ఓట్ల చోరీకి మరోసారి బిజెపి కుట్ర

## బీహార్ ఓట్ అధికార యాత్రలో రాహుల్ గాంధీ



**పాట్నా, ఆగస్ట్ 17:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కొత్త కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బీహార్‌లోని సాసారాం లో ఓట్‌అధికార్ యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర ఆరోపణలు సంధించారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించడం, జోడించడం ద్వారా ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి కొత్త కుట్ర జరుగుతోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకే తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఇలాగే ఓట్లు చోరీకి గురయ్యాయని ఆందోళన చెందారు. బీహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల దొంగిలించేందుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. దీని ద్వారా దేశ ప్రజలకు ఎన్నికల సంఘం ఎలా ఓట్లను చోరీ చేస్తుందో అర్థమవుతుందని చెప్పారు. అయితే ఓటుచోరీపై తాను ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత అఫిడవిట్ సమర్పించాలని తనను ఎన్నికల సంఘం కోరిందన్నారు. కానీ బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై మాత్రం ఎన్నికల సంఘం స్పందించ లేదన్నారు. బీహార్‌లో ఓట్లు చోరీని తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి ఓటు ఒకటే అధికారమని తెలిపారు. వారి ఓటును లాక్కొనే అధికారం ఎవరికి లేదన్నారు. ఇక ప్రతి ఎన్నికల్లో బిజెపినే ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. మహారాష్ట్రతోపాటు పలు ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని పలు ఒపినియన్ పోల్స్ స్పష్టం చేశాయని గుర్తుచేశారు. 2024, సార్వత్రిక ఎన్నికల్లోనే కాదు.. అంతకు ముందు జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండియా కూటమిదే అధికారమని తేల్చి చెప్పాయని పేర్కొన్నారు. కానీ ఆ ఎన్నికలన్నింటిలో బిజెపి భాగస్వామ్య పక్షాలే గెలిచాయని వివరించారు. దాదాపు కోటి ఓట్లను కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చడం ద్వారా ఈ గెలుపు సాధ్యమైందని ఎంపీ రాహుల్ గాంధీ వివరించారు. అయితే బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఆందోళన చేస్తాయని తెలిపారు. మరికొన్ని నెలల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. వాటి లక్ష్యంగా ఓటు హక్కు తొలగించేందుకు ఎన్నికల సంఘం తన వంతు ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ అధికార్ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్రీయ జనతాదళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్‌తోపాటు ఇండియా కూటమికి చెందిన నేతలు పలువురు పాల్గొన్నారు. ఆగస్ట్ 17వ తేదీన సాసారాంలో ప్రారంభమైన ఈ యాత్ర సెప్టెంబర్ 1వ తేదీతో పట్నాలో ముగియనుంది.

## కతువా జిల్లాలో భారీ వరదలకు నలుగురి మృతి

**శ్రీనగర్, ఆగస్టు 17:** జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గత రాత్రి కురిసిన భారీ వర్షాలు నలుగురి ప్రాణాలను బలితీసుకున్నాయి. మరికొందరు గాయపడ్డారు. వరద ప్రవాహం కారణంగా ఒక గ్రామానికి బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లింది. రైల్వే ట్రాక్‌తో పాటు జాతీయ రహదారి కూడా దెబ్బతిన్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌పైనా వరద ప్రభావం పడిందని ఆయన 'ఎక్స్'లో వెల్లడించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పౌర, సైనిక, పారామిలిటరీ బలగాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో కతువా జిల్లా యంత్రాంగం ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. నదులు, వాగులు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఆకస్మిక వరదల ముప్పు పొంచి ఉన్నందున అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## పాకిస్థాన్‌లో పట్టాలు తప్పిన ప్యాసింజర్‌రైలు

**కరాచి, ఆగస్టు 17:** పొరుగుదేశంలో ప్యాసింజర్‌రైలు పట్టాలు తప్పింది. ఆదివారం పెషావర్ నుంచి కరాచీకి వచ్చే ప్యాసింజర్‌రైలులోని నాలుగు బోగీలు ఆకస్మికంగా పట్టాలు తప్పాయి. లోధ్రాన్ రైల్వేస్టేషన్ సమీపంలో ప్రయాణీకులతో బయలుదేరిన ప్యాసింజర్‌రైలు ఆకస్మికంగా పట్టాలు తప్పింది. ఈరైలు కరాచీకి చేరుకునేలోపే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్నవెంటనే రైల్వే అధికారులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. పట్టాలు తప్పిన బోగీల్లో ఉన్న ప్రయాణీకులను బయటకు తీసారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. లోధ్రాన్ డిప్యూటి కమయిషనర్ డాక్టర్ లుబ్నా నజీర్‌ప్రకారం మరో ఇద్దరు వ్యక్తులపరిస్థితి విషమంగా ఉంది. వీరంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి గల కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. ప్రమాదం తర్వాత ఈమార్గంలో కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిపివేసారు. ట్రాక్ పునరుద్ధరించి తర్వాతనే రైళ్ల రాకపోకలు ప్రారంభం అయ్యాయి.



## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు దక్షిణ కొరియా మద్దతు

### జైశంకర్ ధన్యవాదాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** పహల్గామ్ ఉగ్రదాడి, ఉగ్రవాదంపై పోరాటంలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ భారత్‌కు సంఘీభావం ప్రకటించారు. భారత ప్రభుత్వం, ప్రజలతో తమ దేశం నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చో హ్యూన్ దక్షిణ కొరియా ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విషయంలో తాము చాలా కఠినంగా, దృఢంగా ఉన్నామన్నారు. ఏదైనా ఉగ్రవాద దాడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. భారత ప్రభుత్వం, భారత ప్రజలతో ఉంటామన్నారు.

## హిమాలయ రాష్ట్రాల్లో క్లౌడ్‌బరస్ట్‌లతో అతలాకుతలం



**శ్రీనగర్, ఆగస్టు 17:** జమ్మూకాశ్మీర్‌లో గత కొన్ని రోజుల నుంచి క్లౌడ్ బరస్ట్‌లు వరుస విషాదాలకు దారి తీస్తున్నాయి. గత గురువారం కిస్త్వార్‌లోని చషోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో 60 మంది చనిపోయారు. శనివారం కథువా జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇలా జమ్మూకాశ్మీర్‌లో విలయం సృష్టిస్తున్న క్లౌడ్ బరస్ట్‌తో అపారనష్టం జరిగింది. అతి తక్కువ సమయంలో,అతి తక్కువ భౌగోళిక ప్రాంతంలో, అతి ఎక్కువ వర్షపాతం పడటాన్ని క్లౌడ్ బరస్ట్‌అని అంటారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటలకు 10 సెంటీమీటర్ల వర్షపాతం పడితే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ఒక్కోసారి ఉరుములు, పిడుగులతో భారీ స్థాయిలో కురిసే వర్షాల కారణంగా వరదలు సైతం వస్తుంటాయి. స్వల్ప పరిధిలో రెండు గంటల వ్యవధిలో 5 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం పడితే మినీ క్లౌడ్ బరస్ట్ అంటారు. అయితే, తక్కువ సమయంలో కురిసే అన్ని భారీ వర్షాలను క్లౌడ్ బరస్ట్‌లు అనలేము. కొన్ని వాతావరణ పరిస్థితులు ఉంటేనే క్లౌడ్ బరస్ట్ అంటాము. రుతు పవనాలు దేశంలోకి ప్రవేశం చినపుడు అరేబియా సముద్రంలోనుంచి తేమతో కూడిన గాలులు వీస్తాయి. ఇవి అధిక తేమ కలిగిన మేఘాలుగా మారతాయి. వాతావరణం లో వేడి వల్ల ఈ మేఘాలు కరుగుతూ ఉం టాయి. అలా కరిగి, కరిగి మేఘాలు బరువెక్కుతాయి. ఏదో ఒక చోట పేలిపోతాయి. అలా తక్కువ ప్రాంతంలో, తక్కువ సమయంలో భారీ వర్షం పడి వినాశనం జరుగుతుంది. 1970లో ఉత్తరాఖండ్‌లోని అలకనందా లోయలో క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ విధ్వంసం జరిగింది. అలకనందా నదికి వరద నీరు పొటెత్తటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. 1993లో ఉత్తరాఖండ్‌లోని పితోరాఘర్ జిల్లా, మల్ప గ్రామంలో క్లౌడ్ బరస్ట్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కైలాష్ మానస సరోవర్ యాత్రకు వెళుతున్న భక్తులు చాలా మంది చనిపోయారు. 2003 నుంచి 2004 మధ్య కాలంలో ఉత్తరాఖండ్‌లోని కులు, చమలీ ఏరియాలో మినీ క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో కొండ ప్రాంతంలో ఆస్తి నష్టం సంభవించింది. 2010లో లడఖ్‌లోని లేహ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. దాదాపు 200 మంది చనిపోయారు. వందల మంది గాయపడ్డారు. 2022 జమ్మూకాశ్మీర్‌లో అమర్‌నాథ్ గుహ దగ్గర క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు చనిపోయారు.

## తెరుచుకున్న శబరిమలై: ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధానాచార్యులు





**పతనంతిట్ట, ఆగస్టు 17:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. వార్షిక చింగం మాస పూజల కోసం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ పూజారులు తలుపులు తెరిచారు. ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి తంత్రి కందరరు మహేష్ మోహనరు సమక్షంలో ఆలయ దీపాలను, ఆళి (పవిత్ర అగ్నిగుండం)ను వెలిగించారు. వేలాది మంది అయ్యప్ప భక్తులు భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వేడుకను తిలకించారు. చింగం మాస పూజలను పూర్తి అయ్యే వరకు పడిపూజ కార్యక్రమం ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటలకు జరుగుతుంది. అదే సమయంలో సెప్టెంబర్ 20న పంబా నది ఒడ్డున గ్లోబల్ అయ్యప్ప సమావేశం జరుగుతుందని దేవాదాయ శాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రకటించారు. ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి కాబట్టి, ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనుందని తెలిపారు. వివిధ దేశాల నుంచి 3,000 మంది ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నట్లు తెలిపారు. రూ.1,300 కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్ సిద్ధంచేసామన్నారు. శబరిమల ప్రపంచ ఖ్యాతిని పెంచే లక్ష్యంతో జరిగే ఆ సమావేశంలో కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటారు. శబరిమల సంప్రదాయాలను కాపాడుతూ, భక్తుల ప్రయోజనాలను గౌరవిస్తూ, శబరిమలని ప్రపంచ తీర్థయాత్ర కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి వాసవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.1,300 కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిందని తెలిపారు. అందులో శబరిమల విమానాశ్రయం, కొత్త రైల్వే లైన్ సహా వివిధ ప్రణాళికలు ఉన్నాయి. విమానాశ్రయం 2028 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో పథనంతిట్టలో ప్రధాన నిర్వాహక కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. పంబా, పెరునాడ్, సీతాథోడ్‌లలో అదనపు కార్యాలయాలు ఉంటాయి. ప్రతినిధులకు బస్సుల ద్వారా రవాణా, వసతి ఏర్పాట్లు చేయనున్నారు. పంబాతో సహా ఆ ప్రాంతంలోని ఆసుపత్రులలో ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించనున్నారు. వాహనాల పార్కింగ్ కొండపై ఉండనుంది. స్వచ్ఛంద సంస్థలు పారిశుధ్యం, శుభ్రపరిచే విషయంలో సహాయం చేస్తాయి.

## ప్రియురాలికోసం కట్టుకున్న భార్యనే కడతేర్చిన బిజెపినేత

**అజ్మీర్, ఆగస్టు 17:** ప్రియురాలితో కలిసి జీవించేందుకు కట్టుకున్న భార్యనే అత్యంత దారుణంగా హత్య చేశాడో భర్త. ఈ ఘోరాన్ని కప్పిపుచ్చేందుకు దోపిడీ నాటకం ఆడినా, పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. బిజెపినేత అయిన భర్తే ఈ దారుణానికి పాల్పడటం గమనార్హం. అజ్మీర్‌కు చెందిన బిజెపి నాయకుడు రోహిత్ సైనీకి సంజు అనే మహిళతో వివాహమైంది. అయితే, అదే ప్రాంతానికి చెందిన రీతూ సైనీ అనే మరో మహిళతో రోహిత్‌కు కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఈ క్రమంలో తమ బంధానికి భార్య సంజు అడ్డుగా ఉందని భావించారు. ఈ నెల 10న సంజు అనుమానాస్పద స్థితిలో ఇంట్లో మరణించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా రోహిత్ పొంతనలేని సమాధానాలు చెప్పాడు. ఇంట్లోకి చొరబడిన దొంగలు, తన భార్యను హత్య చేసి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారని పోలీసులను నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే, అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో నేరాన్ని అంగీకరించాడు. ఈ కేసు వివరాలను అడిషనల్ ఎస్పీ (రూరల్) దీపక్ కుమార్ మీడియాకు వెల్లడించారు. "ప్రియురాలు రీతూ ప్రోద్బలంతోనే రోహిత్ తన భార్యను హత్య చేసినట్లు అంగీకరించాడు. తమ మధ్య నుంచి సంజును తొలగించుకోవాలని రీతూ ఒత్తిడి చేయడంతో ఈ దారుణానికి పాల్పడినట్లు తెలిపాడు.

ఘటన జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించామని ఆయన వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రోహిత్ సైనీతో పాటు, హత్యకు ప్రేరేపించిన అతని ప్రియురాలు రీతూ సైనీని కూడా అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని మరింత లోతుగా విచారిస్తున్నారు.

## న్యూయార్క్‌లో కాల్పుల కలకలం.. ముగ్గురి మృతి

**వాషింగ్టన్, ఆగస్టు 17:** అమెరికాలో కాల్పుల ఘటన కలకలం రేపింది. న్యూయార్క్ సిటీలోని రద్దీగా ఉన్న ఓ క్లబ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. న్యూయార్క్ సిటీలో తుపాకీ హింస రికార్డు స్థాయిలో తగ్గిపోయిన వేళ ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో క్లబ్‌లో ఓ వివాదం చెలరేగిన తర్వాత పలు ఆయుధాలతో ఈ కాల్పులు జరిగినట్లు అనుమానిస్తున్నామని న్యూయార్క్ పోలీసు కమిషనర్ జెస్సికా టిష్ వెల్లడించారు.

ఘటనాస్థలం నుంచి 36 షెల్ కేసింగ్‌లను, సమీపంలోని వీధిలో ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మృతుల వయసు 27 నుంచి 61 యేళ్ల మధ్యలో ఉంటుందని చెప్పారు. గాయపడిన వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారని, వారంతా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



## పదవీ కాంక్షలేదు: ఆసిఫ్ మునీర్


**ఇస్లామాబాద్, ఆగస్టు 17:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ తనను తాను రక్షకుడిగా చెప్పుకునేందుకు తాపత్రయపడుతున్నారు. రాజకీయాలు, అత్యున్నత స్థానాలపై పదవీ కాంక్ష లేదని ప్రకటించడం గమనార్హం. దేశ సేవ కోసమే భగవంతుడు తనను పుట్టించాడని.. ప్రజలను కాపాడటం తప్ప తనకు మరో ఆలోచన ఉండదని అన్నారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని బలవంతంగా గద్దెదించి దేశ సైనిక దళాల ప్రధానాధికారి ఆసీం మునీర్ ఆ స్థానాన్ని ఆక్రమించనున్నారంటూ గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజకీయగా ఉద్రిక్తతలను సృష్టించడానికి కొందరు ఇటువంటి వార్తలను ప్రచారం చేస్తున్నారన్నారు.

## గాజా పౌరులకు వీసాలు నిలిపివేసిన యుఎస్

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాజా ప్రజలపై మరో పిడుగు పడింది. ఇకపై గాజా ప్రజలకు వీసాలు నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడిన అనేకమంది ప్రజలు చికిత్స కోసం యుఎస్‌కు వస్తున్నారని ట్రంప్ యంత్రాంగానికి ఫిర్యాదు అందడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక వైద్య-మానవతా వీసాలను జారీ చేయడానికి ఉపయోగించే ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా గాజా ప్రజలకు అన్నిరకాల వీసాలు నిలిపివేస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది.







## భారత్ గడ్డపైకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

### ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులు ఘనస్వాగతం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** యాక్సియం-4 మిషన్‌తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యోమగామి శుభాంశు శుక్లా భారత్‌కు చేరుకున్నారు. అంతరిక్ష యాత్ర విజయవంతమయ్యాక అమెరికాలో ఉన్న ఆయన, ఆదివారం తెల్లవారుజామున స్వదేశానికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు భార్య కామ్నా శుక్లా, కుమారుడు సమక్షంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా శుభాంశుకు ఘన స్వాగతం పలికారు. శుక్లాశుభాంశు స్వదేశానికి చేరుకోవడం భారత్‌కు గర్వకారణమైన క్షణంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభివర్ణించారు. భారతదేశానికి గర్వకారణమైన క్షణం అని ఇస్రోకు కీర్తినిచ్చే క్షణం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇందుకు దోహదపడిన వ్యవస్థకు కృతజ్ఞత తెలుపుతూ, దేశ అంతరిక్ష పరిశోధనలు భారత్‌సైతం చేయగలిగిందన్నారు. భారతమాత దిగ్గజ పుత్రుడు శుభాంశు శుక్లా ఈరోజు తెల్లవారుజామున ఢిల్లీలో అడుగుపెట్టారు. ఆయనతో పాటు మిషన్ గగన్‌యాన్‌కు ఎంపికైన వ్యోమగాముల్లో ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ కూడా ఉన్నారని మంత్రి తెలిపారు. యాక్సియం4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్‌కు వస్తున్నానంటూ శుక్లా శనివారం పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు చెప్పారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబసభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని అన్నారు. అయితే భారత్‌కు వచ్చిన శుక్లా, సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి. ఇటీవల నిర్వహించిన యాక్సియం4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపి మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది. ఆ వెంటనే వ్యోమగాములను క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ (పోలండ్), టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

## బిగ్‌బాస్ విజేత ఎల్విస్ యాదవ్ ఇంటివద్ద కాల్పులు




**గురుగ్రామ్, ఆగస్టు 17:** ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ ఓటీటీ 2 విజేత ఎల్విష్ యాదవ్ నివాసం వద్ద కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉన్న ఆయన ఇంటిపై ఈ తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఉదయం 5 నుంచి 6 గంటల మధ్య బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు ఎల్విష్ యాదవ్ ఇంటిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. దాదాపు 25 నుంచి 30 రౌండ్ల వరకు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని వారు తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో ఎల్విష్ యాదవ్ (27) పని నిమిత్తం హర్యానా బయట ఉన్నట్లు తెలిసింది. అయితే, ఆయన కుటుంబ సభ్యులు, ఇంటి కేర్‌టేకర్ మాత్రం ఇంట్లోనే ఉన్నారు. ఈ భవనంలోని రెండు, మూడు అంతస్తుల్లో ఎల్విష్ కుటుంబం నివాసం ఉంటోంది. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే గురుగ్రామ్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సెక్టార్56 పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ ఘటనా స్థలం నుంచి ఫోరెన్సిక్ ఆధారాలను సేకరించింది. దుండగులను గుర్తించేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై ఎల్విష్ యాదవ్ కుటుంబ సభ్యులు ఇంకాఅధికారికంగా పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలిసింది. దుండగులు ఎందుకు కాల్పులకు తెగబడ్డారనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### 4 కిలోమీటర్ల టార్గెట్‌ను ఛేదించిన ఉక్రెయిన్ సైనికుడు

#### రష్యా సైనికుడిని హతమార్చి రికార్డు



**హైదరాబాద్, ఆగస్టు 17:** రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు చెందిన ఓ స్నైపర్ అసాధారణ ప్రతిభతో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసు కున్నాడు. ఏకంగా 13,000 అడుగుల (దాదాపు 4 కిలోమీటర్లు) దూరం నుంచి రష్యా సైనికుడిని గురితప్పకుండా కాల్చిచంపి చరిత్ర సృష్టించాడు. ఈ విషయాన్ని కీవ్‌పోస్ట్ పత్రిక అధికారికంగా ప్రకటించింది. పొక్రొవస్క్ ప్రాంతంలో ఆగస్టు 14న ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సైనిక వర్గాలు తెలిపాయి. స్థానికంగా తయారు చేసిన శక్తివంతమైన ఎలిగేటర్ 14.5 ఎంఎం రైఫిల్‌తో ఈ స్నైపర్ ఇద్దరురష్యాసైనికులను మట్టుబెట్టినట్లు సమాచారం. ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డ్రోన్ టెక్నాలజీనిఉపయోగించుకున్నట్లు మిలిటరీ జర్నలిస్ట్ యూరి బుటోస్వ్ ధ్రువీకరించారు.

### ఒడిశాలో 20 మెట్రిక్ టన్నుల బంగారం నిక్షేపాలు



**భువనేశ్వర్, ఆగస్టు 17:** ఒడిశాలో భారీ స్థాయిలో బంగారు ఖనిజ నిక్షేపాలు బయటపడినట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ప్రకటించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సుమారు 10 నుంచి 20 మెట్రిక్ టన్నుల నిక్షేపాలను గుర్తించినట్లు తెలిపింది. సుందర్‌గఢ్, నవరంగ్ పూర్, కియోంజర్, దేవగఢ్ జిల్లాల్లో ఇప్పటికే బంగారు నిక్షేపాల వెలికితీత పెద్ద ఎత్తున కొనసాగుతోంది. ఈ క్రమంలో మైనింగ్ కార్పొరేషన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ పరిశోధనలు చేపట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధర చుక్కలను అంటుతున్న వేళ ఒడిశాలో బంగారు నిక్షేపాల సంగతి బయటపడడంతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయ తాలిబన్ 'ఆర్ఎస్ఎస్'

### కాంగ్రెస్ సీనియర్‌నేత బికె హరిప్రసాద్



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)ను 'ఇండియన్ తాలిబన్లు'గా అభివర్ణిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత బీకే హరిప్రసాద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆరెస్సెస్‌పై ప్రశంసలు కురిపించిన నేపథ్యంలో హరిప్రసాద్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై అధికార బిజెపి తీవ్రంగా స్పందించింది. జాతీయవాద సంస్థలను అవమానించడం, నిషేధిత సంస్థలను ప్రేమించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని ఘాటుగా బదులిచ్చింది. కర్ణాటక ఎమ్మెల్సీ అయిన బీకే హరిప్రసాద్ మాట్లాడుతూ "దేశంలో శాంతికి భంగం కలిగించేందుకు వారు (ఆరెస్సెస్) ప్రయత్నిస్తున్నారు. నేను ఆరెస్సెస్‌ను తాలిబన్లతో మాత్రమే పోలుస్తాను. వాళ్లు భారతీయ్కతాలిబన్లు. అలాంటి వారిని ప్రధాన మంత్రి ఎర్రకోటనుంచి ప్రశంసిస్తున్నారని విమర్శించారు.

## 13 మంది చనిపోయారు: అంగీకరించిన పాకిస్థాన్

**కరాచి, ఆగస్టు 17:** భారత వాయుసేన జరిపిన ఆపరేషన్ సిందూర్ మెరుపు దాడుల్లో తమకు భారీ నష్టం వాటిల్లిన విషయాన్ని పాకిస్థాన్ ఎట్టకేలకు పరోక్షంగా అంగీకరించింది. ఈ సైనిక చర్యలో 13 మంది సైనిక సిబ్బంది సహా 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు ఘటన జరిగిన మూడు నెలల తర్వాత అంగీకరించింది. తమ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరణించిన సైనికులకు మరణానంతరం శౌర్య పతకాలను ప్రదానంచేసి, ఈ నిజాన్ని ప్రపంచం ముందుఒప్పుకుంది. అధ్యక్ష భవనంలో జరిగిన ఒకార్యక్రమంలో ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆపరేషన్ సిందూర్ సమయంలో మరణించిన సైనిక సిబ్బందికి మరణానంతరం పురస్కారాలు అందజేశారు. ఈదాడుల్లో భోలారీ ఎయిర్‌బేస్‌పై జరిగిన దాడిలో మరణించిన స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్‌కు 'తమ్ఘాఇబసాలత్' పురస్కారాన్ని ప్రకటించారు. ఆయనతో పాటు హవల్దార్ ముహమ్మద్ నవీద్,నాయక్ వకార్ ఖాలిద్, లాన్స్‌నాయక్ దిలావర్ ఖాన్‌లకుమరణానంతరం ఈ పురస్కారాన్ని ఇచ్చారు. భారత దాడులు జరిగిన నూర్‌ఖాన్, సర్గోధా, జాకోబాబాద్, భోలారీ,షోర్‌కోట్ వైమానిక స్థావరాల్లో పలువురు గాయపడినట్లు కూడా సమాచారం.

18-8Pg6exHMNWJQE 10_18-8Pg6exHMNWJQE.qxd 8/18/2025 12:43 AM Page 1



# పి4 నుంచి మరో 'విజయ'ప్రస్థానం

## 5,465 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా కృష్ణా మిల్క్ యూనియన్

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న పీ4 విధానంలో మరో మైలురాయిగా నిలుస్తోంది ఈ "విజయ" ప్రస్థానం. విజయ బ్రాండ్ పేరిట పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తూ.. పాడి రైతుల సంక్షేమంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ పీ4లో మేము సైతం అంటూ 5,465 గ్రామీణ బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చింది. ఈ మేరకు కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు తాజాగా నందిగామ మండలం, మునగచర్లలో జరిగిన సామూహిక గోకులం కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ప్రమాణ పత్రాలు అందజేశారు. వత్సవాయి మండలం నుంచి 1,524 బంగారు కుటుంబాలు, పెనుగంచిప్రోలు మండలం నుంచి 1,192, విస్సన్నపేట మండలం నుంచి 1,255, విజయవాడ గ్రామీణ మండలం నుంచి 747, చందర్లపాడు నుంచి 747 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంజనేయులు ప్రకటించారు. బంగారు కుటుంబాల ఆర్థికస్థితిగతులను అధ్యయనం చేసి వారి జీవితాలను సాధికారత దిశగా నడిపించేందుకు అవసరమైన చేయూత అందించనున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువుల కొనుగోలుకు కేడీసీసీ ద్వారా ఇచ్చే రూ. లక్ష చొప్పున రుణాలకు సంబంధించి వడ్డీని యూనియన్ భరిస్తుందన్నారు. పశు గ్రాసంతో పాటు పశు వైద్యసేవలు వంటి విషయాలపై యూనియన్ ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని.. అవసరం మేరకు సామూహిక గోకులాలు ఏర్పాటుచేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపిస్తామన్నారు. మహిళా పాడి రైతులను కూడా పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని.. పాడితో కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి అడుగులువేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు చెందిన సభ్యులకు అవసరం మేరకు ఆరోగ్య సేవలు కూడా అందిస్తామని వివరించారు. మేలు జాతి పశు సంతతి, పాల ఉత్పత్తి వృద్ధికి వీలుగా పెయ్యి దూడలు పుట్టేలా లక్ష డోసుల లింగ నిర్ధారిత వీర్యాన్ని అందించేందుకు రూ. కోటి సహాయాన్ని కూడా కృష్ణా మిల్క్ యూనియన్ ప్రకటించింది. రూ. 150 విలువైన ఒక్కో డోసుకు రూ. 100 రాయితీ ఇవ్వనున్నట్లు వివరించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చే సత్తా పాడి పరిశ్రమకు ఉందని.. ఈ నేపథ్యంలో పాడితో పేదరికాన్ని తరిమికొట్టాలనే సంకల్పంతో వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన కృష్ణా మిల్క్ యూనియన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఇదే స్ఫూర్తితో మరిన్ని యూనియన్లు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వ్యక్తు లు, ఇలా మనసున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు.


పీ4 ప్రమాణ పత్రాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశకు అందిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ నాయకులు



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## సొసైటీలు అన్నదాతలకు ఉత్తమ సేవలందించాలి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట, (నెల్లూరు), ఆగష్టు 17, ప్రభాతవార్త:** అన్నం పెట్టే అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేటలో ఉన్న అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, డైరక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్, డైరక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని ఆమె అన్నారు. అమరేంద్రరెడ్డికి ఎలక్షన్ టైంలో మంచి పదవి ఇవ్వాలని ఆలోచించామని, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అని, అందుకే సొసైటీ చైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవతో రైతుల ఖాతాలో నగదు జమ చేశారని, తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఇటీవల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మాట నిలబెట్టుకున్నారని వెల్లడించారు. సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

రైతులకు ఎరువులు, పురుగు మందులు, ఆక్వా సాగు అధికంగా ఉన్న ప్రాంతాల్లో రైతులకు చేపల మేతకు కూడా సొసైటీ అందిస్తుందని చెప్పారు. కొత్త చైర్మన్ రైతుల అవసరాలను దృష్టిలో రైతుల ప్రయోజనాలను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడ తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బ్యాంకు చైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి, డైరక్టర్ పెనుబల్లి కృష్ణ చైతన్య, డైరక్టర్ శూదలగుంట ప్రేమలత, జడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మీ, ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు పవన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రావిళ్ళ వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల విద్యకు కార్యాచరణ

## 125 అటిజం కేంద్రాల ఏర్పాటుకు ఎస్ఎస్ఏ చర్యలు

**విజయవాడ, ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు చదువు నేర్పడంతో పాటు వారి భవితకు బాటలు వేసేందుకు ఏపీ ప్రభుత్వం కీలక కార్యచరణ అమలె చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కృషి చేస్తోంది.ఇలాంటి విద్యార్థులను సాధారణ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి సమాన అవకాశాలు కల్పిస్తోంది. ట్యాబ్‌లలో 33 రకాల యాప్‌లను ఇన్స్టాల్ చేసి,బోధన చేయిస్తోంది. ఫ్యామిలీ యాప్‌కు పిల్లల ఐడీని లింక్ చేయడం ద్వారా విద్యార్థి ఎంత సేపు యాప్ ఉపయోగించారో పర్యవేక్షిస్తున్నారు. దివ్యాంగ విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇప్పటికే 679 భవిత కేంద్రాలు ఏర్పాటు చేయగా...దేశంలో తొలిసారి అటిజం పిల్లల కోసం పట్టణాల్లో 125 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 85,046 మంది ప్రత్యేకావసరాలు కల్గిన విద్యార్థులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నారు.ఏటా బడి బయట ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు సర్వే చేస్తారు. గుర్తించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేస్తున్నారు.భవిత కేంద్రాల్లో పిల్లలకు ఫిజియోథెరపీ,స్పీచ్‌థెరపీలతో పాటు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో చెప్పిస్తున్నారు.తీవ్రమైన వైకల్యంతో పాఠశాలలకు రాలేని పిల్లలకు ప్రతి శనివారం వారి ఇంట్లోనే బోధన చేస్తున్నారు.చదువుకు సహాయంగా భత్యంగా ఇస్తున్నారు.దివ్యాంగ పిల్లలకు నెలకు రూ.600 చొప్పున రవాణా భత్యాన్ని అందిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో 3,932,సెకండరీ స్థాయిలో 4,058 మందికి ఈ భత్యాన్ని ఇస్తున్నారు. బాలికలకు నెలకు రూ.200 అదనంగా ఇస్తున్నారు. సొంతంగా బడికి రాలేని వారికి సహాయకుల భత్యాన్ని అందిస్తున్నారు. 1-8 తరగుల్లో నమోదై 40% హాజరు ఉన్న పిల్లల సహాయకులకు నెలకు రూ.600 చొప్పున ఇస్తున్నారు.ఇంటివద్దనే ఉండే వారికి పది నెలలకు రూ.3 వేలు ఇస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో 6,790 మంది ఈ సహాయాన్ని పొందుతున్నారు.

వారంలో 3 రోజులు ఫిజియోథెరపిస్టులు భవిత కేంద్రాలను సందర్శించి సేవలు అందిస్తున్నారు.క్రీడల కోసం ప్రత్యేకంగా జిల్లాకు రూ.లక్ష వరకు వ్యయం చేస్తున్నారు.భవిత కేంద్రాల్లో రూ.7వేల చొప్పున గౌరవ వేతనమిస్తూ సహాయకులను నియమించారు.

## అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వఉద్యోగుల సమాఖ్య

# జాతీయ ఉపాధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్ ఎన్నిక

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్ ఎన్నికయ్యారు.న్యూఢిల్లీలో జరుగుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎన్‌జిజిఓ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడుని జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడు రోజుల తారీకులలో న్యూఢిల్లీ ఫరీదాబాద్ లో జరుగుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గ సమావేశంలో 29 రాష్ట్రాల నుంచి రాష్ట్ర సంఘ నాయకులు పాల్గొన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సుకుమార్ ఎన్నికను ప్రతిపాదిస్తూ అలపర్తి విద్యాసాగర్ పేరును జాతీయ ఉపాధ్యక్షుడిగా సూచించారు. జాతీయ కార్యవర్గ సభ్యులందరు.రాష్ట్రాల ప్రతినిధులు ఎన్నికను ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఎన్నికను ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆలపర్తి విద్యాసాగర్ జాతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ తన బాధ్యతలో మరింత పెరిగాయని, జాతీయ స్థాయిలో జరిగే ఉద్యమాల కార్యాచరణ బాధ్యత కూడా తన మీద ఉంటుందని, ముఖ్యంగా జాతీయస్థాయిలో జరిగే సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, లేబర్ కోడ్ వంటి అంశాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమాన్ని, ఎన్నికలు నడిపించిన చైర్మన్ సుభాష్ లాంబ, ప్రధాన కార్యదర్శి సుకుమార్ కు జాతీయ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన విద్యాసాగర్ ను సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ, ఆల్ ఇండియా వుమెన్ సబ్ కమిటీ కన్వీనర్ రాజ్యలక్ష్మి, విబివివీ నాయకులు రవిశంకర్, కిషోర్ మరియు మాజీ నాయకులు మహమ్మద్ ఇక్బాల్ అభినందనలు తెలిపి సత్కరించారు.

# కొందరు పార్టీ రాష్ట్ర నేతలకు బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం ఇష్టం లేదు: రాజాసింగ్

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవిని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావుకు అప్పగించడాన్ని నిరసిస్తూ నిరసనగా రాజాసింగ్ బిజెపి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. వెంటనే శాసనసభ్యుడు రాజాసింగ్ రాజీనామాను అధిష్ఠానం కూడా ఆమోదించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బిజెపి పార్టీపై గోషామహల్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.రాజాసింగ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన ఓ మీడియా చానల్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రాదు అని మరోసారి సంచలమైన వ్యాఖ్యలు చేశారు.ప్రతి జిల్లాలో నా మనిషే అంటే ఎన్నో ఏళ్ల నుండి ప్రాణంపెట్టి పని చేసిన పాత కార్యకర్తలు ఎక్కడికి పోవాలి అన్నారు.బిజెపి అధిష్టానం కూడా తెలంగాణ రాష్ట్రంపై దృష్టి సారించడం లేదని,ఇతర రాష్ట్రాల మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంపై లేదన్నారు.బిజెపి అధిష్టానానికి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఇష్టం లేదని మరోసారి సంచలమైన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలోని పెద్ద బాబులు చెప్పిందే అధిష్టానం వింటుందన్నారు.వాళ్ల పేర్లు చెప్పలేను అన్నారు. వాళ్ల వల్ల తెలంగాణ బిజెపికి చాలా నష్టం జరుగుతుందని శాసన సభ్యులు రాజాసింగ్ తీవ్రఆరోపణలు చేశారు. బిజెపి గతంలో రాజా సింగ్ రాజీనామాను అమోదించి నప్పటికి మరోసారి తాజాగా చేసిన వ్యాఖ్య లపై అధిష్టానం ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

# 20 నుంచి సిపిఐ రాష్ట్ర మహాసభలు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సమసమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరగనున్నాయి.

# వరస వివాదాల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### నిన్న దగ్గుబాటి, ప్రభాకర్ చౌదరి మధ్య మాటల యుద్ధం

### నేడు జూనియర్ ఎన్టీఆర్, లోకేష్‌ను ఉద్దేశించిన ఎమ్మెల్యే ఆడియో వైరల్

### అందరి చూపు అధిష్టానం పైనే

**అనంతపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం అర్బన్ శాసనసభ స్థానం నుంచి గత ఎన్నికల్లో మొదటి సారిగా ఎన్నికైన పారిశ్రామికవేత్త దగ్గుబాటి వెంకట ప్రసాద్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్న టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని ఉద్దేశించి పరోక్షంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకరుల సమయం ఏర్పాటు చేసి ఆరోపణ స్పందిస్తే అదే రోజు అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కూడా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేరు చెప్పి డైరెక్టుగా ఘాటుగా స్పందించి కడిగిపారేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 14 నెల కాలంలో ఏదో విధంగా తనను బదనానం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని, కొందరి టిడిపి నాయకులు ఆత్మహత్య చేసుకున్నారని, మహిళా తాళిబొట్టులు తెంచారని, సొసైటీ భూములను కాజేశారని తదితర ఆరోపణలను తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఉద్దేశించి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పలు ఆరోపణ లు చేశారు.. ఎమ్మెల్యే ఆరోపణలకు ప్రభాకర్ చౌదరి స్పందిస్తూ ఏడాదిన్నర కాలంలో అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే దగ్గుబాటి పార్టీని భ్రష్టు పట్టించారని, అనంతపురం ఎమ్మెల్యే చర్యల వల్ల ఇతరు నియోజకవర్గాల్లో కూడా పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, కార్యకర్తలను, ఇతరులను ఎమ్మెల్యే ఏ విధంగా బెదిరించాలన్నది నా వద్ద ఆరోపణలు ఉన్నాయని వెల్లడించారు. పార్టీకి చెడ్డ పేరు వస్తుందని నేను ఇంతవరకు చెప్పలేదని, ఇద్దరిపై వచ్చిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమని, తేల్చుకునేందుకు సిద్ధమని ప్రభాకర్ చౌదరి సవాలు విసిరారు. ఇద్దరి మధ్య నెలకొన్న వివాదంపై టిడిపి అధిష్టాన వర్గం ఎలా స్పందిస్తుందో అన్నది పార్టీ క్యాడర్ లో చర్చ జరుగుతోంది.. సహజంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై గత కొన్ని నెలలుగా వివిధ ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే వర్గీయులు కబ్జాలకు పాల్పడుతున్నారు అని, కార్యకర్తలను బెదిరిస్తున్నారు అని, స్థల వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని, మద్యం షాపుల నిర్వహణలో దౌర్జన్యంగా వ్యవహరి స్తున్నారు అని, తదితర ఆరోపణలు బలంగా వచ్చాయి.. ఇందులో భాగంగా మద్యం మాఫియా డాన్ గా పేరున్న అనంతపురం టిడిపి నేత సుధాకర్ నాయుడు ను ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వర్గీయులు హత్యకు ప్లానింగ్ చేసిన సంఘటన గతంలో చర్చనీయాంశం అయింది. ఈ విషయంలో సుధాకర్ నాయుడు జిల్లా ఎస్పీ జగదీష్ ని కూడా కలిసి ఫిర్యాదు చేశారు. పత్రికల్లో, టీవీల్లో ఈ సంఘటన వార్తలు అప్పట్లో ప్రముఖంగా వచ్చారు. ఆ సమయంలో రాయల సీమ జిల్లాల టిడిపి పరిశీలకుడు జోక్యం చేసుకొని ఎమ్మెల్యేను, సుధాకర్ నాయుడుని విజయవాడకు పిలిపించుకొని గట్టిగా మందలించారు. ఆ సంఘటనపై పార్టీ పెద్దలు జోక్యం చేసుకోవడం తో ఆ వివాదం సమీసి పోయి టీ కప్పులో తుఫానుగా మారిపోయింది. ఈ నేపథ్యంలో మొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకున్నారు. ఇది మర్చిపోకముందే ఆదివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఆడియో వైరల్ అయ్యింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్2 సినిమా ను అనంతపురంలో ఆడించే ప్రశ్నలేదని, తదితర విషయాలపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి మరో వ్యక్తితో మాట్లాడిన ఆడియో వివాదం ఆదివారం చర్చనీయాంశమైంది. ఆ ఆడియోతో తమకు సంబంధం లేదని ఎమ్మెల్యే చేసినప్పటికీ టిడిపిలో రసవత్తల చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయి అనంతపు రం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. అనంతపురం తో పాటు మరో రెండు అసెంబ్లీ స్థానాల్లో వివాదం వివాదాలు నెలకోడంతో ముగ్గురు ఎమ్మెల్యేలపై పార్టీ విచారణకు ఆదేశించింది.

# వరద ముంపు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలి : కమిషనర్ ధ్యానచంద్ర



## నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించమని విజ్ఞప్తి

### వినకపోతే పోలీసు,రెవెన్యూ శాఖలసహకారంతో పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 17,ప్రభాతవార్త:** కొండ ప్రాంతాల్లో,వరద ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని,మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆదివారం సాయంత్రం శాఖాధిపతులు,స్పెషల్ ఆఫీసర్లతో ఆయన టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి గురయ్యే అవకాశమున్న ఇల్లులు ఎన్ని,అందులో నివసిస్తున్న ప్రజలు ఎంతమంది ఉన్నారు అని అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లను అడగ్గా సర్కిల్-1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రబోస్ కొండ ప్రాంతాల్లో ప్రమాదానికి గురయ్యే ఇళ్ళు 10 ఉన్నాయని,సర్కిల్-3 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు 15 ఉన్నాయని,15లో అత్యంత ప్రమాదానికి గురిఅయ్యే ఇల్లు రెండు ఉన్నాయని, వారికి ఎంత అవగాహన కల్పించినా వారు ఇప్పుడు కాదు తర్వాత వెళ్తామని దాటేస్తున్నారని తెలిపారు. దాంతో కొండ ప్రాంతాల్లో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న ఇళ్ళను పూర్తి స్థాయిలో పరిశీలించి సంపూర్ణ నివేదికను తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వరద హెచ్చరికలు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన దగ్గర నుంచి విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు వరద ముంపు కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, సురక్షిత ప్రదేశాలకు తరలిరావాలని అవగాహన కల్పిస్తున్నప్పటికీ వారు వినని పక్షంలో పోలీసు, రెవిన్యూ శాఖ సహకారంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ముంపు ప్రాంతానికి దగ్గరలో అన్ని వసతులు కల్పించిన ఒక పునరావాస కేంద్రం ఉండేటట్లు ఖచ్చితంగా చూసుకోవాలని,ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్‌ను ఆదేశించారు. ప్రతి పునరావాస కేంద్రంలో ప్రజలకు భోజన సదుపాయాలను ముందుగానే ఏరాపటు చేసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఆఫీసరుల తమ తమ వార్డుల్లో గల వర్షపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఖచ్చితంగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

# అద్దెకు దిగుతామంటూ ఇళ్ల యజమానుల బ్యాంకు ఖాతాలు వివరాల సేకరణ

## కొత్తపద్ధతిలో మోసానికి సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలా జరుగుతుందో తెలియకుండా వుండడంతో ఏ పాపం తెలియని అమాయకులు కేసుల్లో ఇరుక్కుని ఇక్కట్లు పడుతుండగా సైబర్ నేరగాళ్లు మాత్రం దర్జాగా అందినంత దోచుకుంటూ జల్సాగా జీవి స్తున్నారు. కొత్త తరహాలో వెలుగు చేసిన సైబర్ నేరాల్లో ముఖ్యమైనది అద్దె ఇంట్లో దిగుగూ ఇళ్ల యజమానుల ఆధార్ కార్డులు, బ్యాంకుల ఖాతాల వివరాలు తీసుకుని, వాటిని సైబర్ నేరాలకు సంబంధించిన లావాదేవాలకు వాడడం. ఈ తరహా నేరాల్లో సైబర్ నేరగాళ్లు మొదట అద్దె ఇంట్లోకి ది గుతారు. ఇంటి యజమాని ఆధార్ కార్డును తీసుకుంటారు. ఇంటి యజమాని ఆధార్ కార్డు వుంటేనే తాము పలానా వ్యక్తి ఇంట్లో అద్దెకు వుంటునా న్నమని, తమ కంపెనీ నమ్ముతుందని, ఇంటి అద్దె ఇస్తుందని నమ్మబలుకుతారు. దీని తరువాత ఇంటి యజమాని బ్యాంకు ఖాతాను, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులు తీసుకుంటారు. వీటి ఆధారంగా లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌లు తీసుకుంటారు. వీటి ఆధారంగా సైబర్ నేరగాళ్లు నేరాలకు శ్రీకారం చుడ తారు. ఇంటి యజమాని బ్యాంకు ఖాతాల ద్వారా సైబర్ నేకాలకు సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తారు. ఈ విషయం ఎప్పుడో కానీ ఇంటి యజమానులకు తెలియదు. తీరా తెలిసే సమయానికి పోలీసులు కేసు నమోదు చేసి వారిని నిందితులుగా చూపుతారు. అవసరం అయితే అరెస్టు చేసి వారిని జైళ్లకు కూడా పంపుతున్నారు. నగరంలోని సనత్‌నగర్‌కు చెందిన ఓ ఆటో డ్రైవర్ తన సొంత బావమరిదికి అడగగా ఆధార్ కార్డు, బ్యా ంకు ఖాతా వివరాలు, డెబిట్ కార్డు ఇచ్చాడు. మూడు నెలల తరువాత సదరు ఆటో డ్రైవర్ బ్యాంకు ఖాతాలో సైబర్ నేరాలకు సంబంధించి లక్ష లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి విచారణకు పిలిచారు. తనకు ఇదంతా ఏమీ తె లియదని, తన బావమరిది అడిగితే ఇచ్చానని చెప్పగా అదంతా నీవు...నీ బావమరిది తేల్చుకోవాలి...అంటూ ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు పోలీసులు. ఇటువంటిదే శివార్లలో వెలుగు చూసింది. 20 వేల రూపాయలకు పెద్ద ఇంటిని తీసుకున్న సైబర్ నేరగాళ్లు ఈ క్రమంలో ఇం టి యజమానిని దోస్తీ చేసుకుని అతని బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని వీటి ద్వారా సైబర్ నేరాలకు దిగారు. ఈ కేసులో ఇంటి య జమాని బ్యాంకు ఖాతాలో 25 లక్షల రూపాయల సైబర్ నేరాల లావాదేవీలు జరిగినట్లు తేలింది.

ఈ నేరం వెలుగుచూసే సమయానికి సైబర్ నేరగాళ్లు ఉడాయించగా ఇంటి యజమాని పోలీసు కేసులో ఇరుక్కుని ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చింది. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా అనేకచోట్ల వెలుగు చూడడం ఆయా ప్రాంతాలలో సంచలనం రేపింది. బడా సైబర్ నేరగాళ్లు విదేశాల్లో వుంటుండగా వారికి అనుచరులుగా వుంటున్న వారు భారత్‌లోని ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో వుంటున్నారు. వీరికి ఏజెంట్లుగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారుంటున్నారు. ఈ ఏజెంట్లు కొందరు సబ్ ఏజెంట్లను నియమించుకుని తెలివిగా ఆయా బస్తీలలో వుండే ఆటో డ్రైవర్లు, సామాన్య కూలీల చేత బ్యాంకు ఖాతాలు తెరిపించి, వారికి కొంత క మీషన్ ఇస్తున్నారు.

ఇలాంటి కేసుల్లో కూలీలు, ఆటో డ్రైవర్లు పోలీసు కేసుల్లో ఇరుక్కోగా తాజాగా ఇళ్ల యజమానుల వంతు వచ్చింది. ముందుగా ఆయా ప్రాంతాలలో అద్దెకు వుండే ఇళ్లను కనుగొని సైబర్ నేరగాళ్లు అక్కడ దిగుతున్నారు. ఇంటి యజమాని అడిగినంత అద్దె ఇచ్చేందుకు సిద్ధమవ డంతో పాటు ఐదారు నెలల అడ్వాన్స్ కూడా ముందుగానే ఇచ్చేస్తున్నారు. అనంతరం వారి నమ్మకాన్ని చూరగొని ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా లను, డెబిట్ కార్డులను తీసుకుని వీటి ఆధారంగా సైబర్ నేరాలకు సంబంధించిన లావాదేవీలు నడుపుతున్నారు. ఇక పోలీసులు కేసు నమోదు చేసి బ్యాంకు ఖాతాదారులను అరెస్టు చేసే సమయానికి నేరాలకు పాల్పడిన వారు ఉడాయిస్తున్నారు. ఎవరికి పడితే వారికి బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డులు, డెబిట్ కార్డులు ఇవ్వకూడదని వారు హెచ్చరిస్తున్నారు.

# విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్న భారత్

### ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యానికి శ్రేయస్కరం

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం

### ఎంతో ప్రయోజనం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**వర్గల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో దేశం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టగా, వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సింగాయ పల్లిలో క్రిస్టల్ విత్తనోత్పత్తి సంస్థను పరిశీలించి వివిధ విభాగాలను ప్రారం భించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షిం చారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాగా, క్రిమిసం హారక మందుల వినియో గాన్ని తగ్గించి కంపోస్టు ఎరువుల వాడకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ విధానంతో విత్తన ఎంపిక నుండి పంట కోత వరకు ప్రయోజనం, అలాగే నీరు, ఎరువుల వినియోగం సరైన మోతాదులో ఉంటుందన్నారు. ముఖ్యం గా క్రిమిసంహారక మం దులు అధిక ఎరువుల వినియోగంతో సాగు నేల ఆరోగ్యం దెబ్బ తింటుం దని, దీనిని దృష్టిలో పెట్టుకొని సహజ పద్ధ తుల్లో పండించే సాగులో కంపోస్ట్ ఎరువులు వినియోగించి పర్యావరణానికి హాని కలగకుండా ఆరోగ్యకర పంట ఉత్పత్తులు చేసుకోవచ్చని చెప్పారు. అంతేకాకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించే నూతన వంగడాలను ప్రోత్సహించి వాతావరణ మార్పులు, తెగుళ్ళ నుండి పంటలు కాపాడుకోవాలని కోరారు. కేంద్ర వ్యవసాయ, డైరీ రంగాన్ని ప్రోత్సహిస్తూ అవసరమైన నిధులు కేటాయించడంతో పాటు ఎంఎస్పీ పెంచుతూ పంటల బీమా పథకం వర్తింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఎదుర్కొనే క్రమంలో నీరు వృధా చేయకుండా భూమిలో చేర్చేందుకు దృష్టి పెట్టాలని, తద్వారా ప్రతి ఒక్కరికి ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడిపై ఎంత వత్తిడి వస్తున్నప్పటికీ ఇతర దేశాల పంట ఉత్పత్తుల దిగుబడుల జోలికి వెళ్లకుండా, దేశీయ వ్యవసాయం, రైతులను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్‌ను గొప్ప ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతూ అమెరికా వంటి దేశాలకు ధీటైన సమాధానం చెబుతున్నట్లు వివరించారు.


క్రిస్టల్ విత్తనోత్పత్తి సంస్థలో పలు విభాగాలను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

18-8P g7exHMNWJQE 11_18-8P g7exHMNWJQE.qxd 8/18/2025 12:42 AM Page 1



# ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్ లేదు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 17:** పదేపదే చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, కేవలం తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజాధనం వృధా అవుతుందని ఆయన ఆరోపించారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ, తాను రెండేళ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటోందని, చివరికి అధికారులు కూడా దీనిని అంగీకరిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మసిటీ కోసం 20,000 ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేసింది, స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను హైదరాబాద్ ఫార్మసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. అయితే కొంతమంది తమ భూములు ఇవ్వడం పైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కనపెట్టి, ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్ కు మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దీని వల్ల ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.

# యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వానికి తెలంగాణ రైతు సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని.. తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతులకు యూరియా కొరత లేకుండా, అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్ చేశారు. వర్షాలు సకాలంలో రావడంతో జలాశయాలు, చెరువులు, కుంటల్లో నీళ్లు ఉండడంతో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని.. ఈ నేపథ్యంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలన్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో యూరియా కోసం సహకార సంఘాలు, డీలర్ షాపుల దగ్గర రైతులు బారులు తీరి నిలబడి ఉంటున్నారని అన్నారు.

సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. యూరియా కొరతను అదునుగా చూపించి అనేకమంది డీలర్లు 40 కిలోల యూరియా బస్తాకు రూ. 267 వసూలు చేయాల్సి ఉండగా .. అదనంగా వసూలు చేస్తున్నట్లు రైతాంగం చెబుతున్నారని తెలిపారు.

కృత్రిమ కొరత సృష్టించి కూడా డీలర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్-జూన్ నెలలకు 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని.. కానీ వాస్తవంగా కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే అందించిందన్నారు. దీంతో 1.94 లక్షల టన్నుల లోటు ఏర్పడిందన్నారు. .ప్రస్తుతం ఈ లోటు 2.24 లక్షల టన్నులకు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన కోటా ప్రకారం యూరియాను, ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు రైతాంగం పూనుకుంటుందన్నారు.

# వరంగల్ పంచాయతీపై నలుగురు సభ్యుల కమిటీ

## పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డికి పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం మల్లు రవి మీడియాతో మాట్లాడారు. రాజగోపాల్ రెడ్డి

# సమస్య పునరావృతమైతే రాజగోపాల్‌రెడ్డి చర్యలు తప్పవు

చేసిన వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తనతో మాట్లాడారని చెప్పారు. చాలా సేపు చర్చించినట్లు తెలిపారు. సమస్య రిపీట్ కాకుండా ఒకసారి చెప్పి చూస్తాం, మళ్లీ రిపీట్ అయితే తప్పకుండా రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకుంటామని మల్లు రవి తెలిపారు. అనంతరం వరంగల్ పంచాయితీపై మల్లు రవి వివరణ ఇచ్చారు. వరంగల్‌కి నలుగురిని పంపించబోతున్నట్లు తెలిపారు. ఎవరెవరు వెళ్లాలి అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అన్నారు. వరంగల్ జరుగుతున్న అంశాలపై సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కమిటీ వేయమని టిపిసిసి చీఫ్‌కు లేఖ రాశానని తెలిపారు. తాను పార్టీలో మంటలు పెట్టడానికి లేను, నా పని ఫైరింజన్ అని చెప్పారు. మంత్రి పదవి విషయంలో పదే పదే రాజ్ గోపాల్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యల్ని కమిటీ సీరియస్‌గా తీసుకుందన్నారు. ఇక మరోవైపు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా మురళి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఆయన వైఖరిపై క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. దీనిపైనా క్రమశిక్షణ కమిటీ సమావేశంలో చర్చించారు. గజ్వేల్ దగ్గర డిసిసి నర్సా రెడ్డిదాడి చేశాడని మా దృష్టికి వచ్చింది దానిపై వివరాలు సేకరించామన్నారు. నలుగురు సభ్యులతో కూడిన కమిటీశ్యాం మోహన్ కమిటీ కన్వీనర్‌గా ఉంటారు. వచ్చే మంగళవారం సమావేశమై రాజగోపాల్ రెడ్డి అంశంపై చర్చిస్తామని మల్లు రవి స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి యూరియా అందజేతపై కేంద్రం తీరు బాగా లేదు

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** రాష్ట్రానికి యూరియా ఇచ్చే విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వైఖరి కారణంగానే తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఉందన్నారు. కేంద్రమంత్రి నడ్డాకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాను ఐదారు సార్లు లేఖలు కూడా రాశానని తెలిపారు. యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని కేంద్రమంత్రి అధికారులను ఇచ్చారని, అయినప్పటికీ ఇంతవరకు మంత్రి చెప్పినట్లు ఎరువులు రాష్ట్రానికి సరఫరా కాలేదన్నారు. రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్‌కు 9.80లక్షల మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉందన్నారు. జులై వరకు 6.60లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉంది, కానీ ఇప్పటి వరకు ఇచ్చిన యూరియా కేవలం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు. మకర్ ద్వారా ప్రొటెస్ట్ కూడా చేస్తాం....కచ్చితంగా రైతుల పక్షాన పోరాటం చేస్తాం...కేంద్రంపై ఒత్తిడి పెంచుతామని అన్నారు.

# అలసత్వం వద్దు.. అంతా అప్రమత్తంగా ఉండండి

## పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంతో మంత్రి సీతక్క విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క ఆదివారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సమావేశంలో నివిది ఎన్. అశోక్‌తో పాటు చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.వర్షాలు, వరదల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తూ, ఇప్పటివరకు మొత్తం 86.55 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని మంత్రికి నివేదించారు. ఈ రహదారుల తాత్కాలిక పునరుద్ధరణకు ఆరున్నర కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.143 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తంగా రహదారులు మరియు ఇతర మౌలిక వసతుల పునరుద్ధరణకు రూ.150 కోట్ల వరకు అవసరమవుతుందని అధికారుల నివేదిక వెల్లడించింది.అలాగే వర్షాలు, వరదల కారణంగా 66 రహదారులు, 83 క్రాస్ డ్రైన్ పనులు, 60 చోట్ల గండ్లు పడినట్లు వివరించారు. అంతేకాకుండా శిథిలావస్థలో ఉన్న 36 భవనాలు గుర్తించామని, వాటిలో నివసిస్తున్న ప్రజలను ఇతర సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నామని మంత్రికి తెలియజేశారు.గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా రవాణా సంబంధాలు తెగిపోయిన కొన్ని గ్రామాలకు మళ్లీ కనెక్టివిటీ పునరుద్ధరించినట్లు అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా భీమిలి మండలంలోని కర్జిభీంపూర్ గ్రామానికి, అదే మండలంలోని రాజారం గ్రామానికి రవాణా సంబంధాలను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. అసిఫాబాద్ జిల్లా, అసిఫాబాద్ మండలంలోని రాజూర్ గ్రామానికి కూడా కనెక్టివిటీ పునరుద్ధరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్నవారు పనిప్రదేశాలను వదిలి వెళ్లరాదని సూచించారు. వర్షాలు తగ్గిన వెంటనే తాత్కాలిక మరమ్మతు పనులను తక్షణం పూర్తి చేయాలని ఆదేశిస్తూ, కలెక్టర్ల వద్ద ఇప్పటికే నిధులు అందుబాటులో ఉన్నందున వాటిని వినియోగించి తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.



# పేకాట ఆడుతూ దొరికిన ప్రముఖులు

## భారీగా నగదు స్వాధీనం.. 11 మంది అరెస్ట్

## పట్టుబడిన వారిలో ఓ ఎమ్మెల్సీ తండ్రి, కార్పొరేటర్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** పేకాట ఆడుతూ పలువురు ప్రముఖులు పోలీసులకు చిక్కారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం రాత్రి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైష్ణవికాలనీలో ఓ గెస్ట్‌హౌస్‌లో పేకాట ఆడుతున్నారనే సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్వోటీ పోలీసులు పేకాట శిబిరంపై దాడిచేసి, 11 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2.52 లక్షల నగదుతో పాటు 11 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను కూకట్‌పల్లి పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పట్టుబడిన వారిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు(72), ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్(64), కూకట్‌పల్లికి చెందిన ప్రముఖులు, వ్యాపార వేత్తలు నాయినేని తులసిరావు(58), గన్నమనేని బాలరావు(61), వడ్డేల భాస్కర్(60), కల్వకుంట్ల రంగారావు(57), అవధూత నాగేశ్వరరావు(61), మురళి మోహన్ కృష్ణ కుమార్(79), చింతపట్ల అనిల్‌కుమార్(55), తీగల శ్రీనివాస్ రావు (55), సిహెచ్.భాస్కరరావు(62)లు ఉన్నారని పోలీసులు తెలిపారు.

# కట్టిన ఇల్లులా.. పెట్టిన పొయ్యిలా కాళేశ్వరం!



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యం: మాజీమంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కట్టిన ఇల్లులా పెట్టిన పొయ్యిలా కాళేశ్వరం ఉంటే ఈ ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి వదిలి పడావు పెట్టిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన రాజకీయాల కోసం రైతులపై పగా,ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. ఎద్దైన ఉంటే మాపై కక్షసాధింపు చేయాలి తప్పా రైతులపై కాదని తెలిపారు.

అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేయాలి తప్ప కీడు చేయకూడదన్నారు.నంది మేడారంలో కటక ఒత్తితే రోజుకు రెండు టీఎంసీల నీళ్లు వచ్చి మిడ్ మానేరు లో పడతాయన్నారు. వారం రోజుల క్రితమే ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఉత్తరం రాశానన్నారు. అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయి. నీళ్లను ఒడిసి పట్టండి వెంటనే మోటర్లు ఆన్ చేయండి అని ప్రభుత్వానికి విన్నపం చేశాము అయిన ప్రభుత్వం మోటర్లు ఆన్ చేయలేదు. ఇప్పుడు ఎల్లంపల్లి గేట్లెత్తి నీళ్లను సముద్రంలోకి వదులుతున్నారన్నారు.నీళ్ళ విలువ రైతులకు తెలుస్తది కాని ఉత్తంకుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డికి ఏం తెలుసన్నారు.కేసిఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నా, ముఖ్యమ ంత్రిగా ఉన్నా వ్యవసాయం చేసే ఒక రైతు ఆయన రైతు గనుకే ప్రతి చుక్కను ఒడిచి పట్టి నీళ్లను రైతులకు అందించారు.

కాంగ్రెస్ నేరపూరిత నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర రైతాంగానికి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. కాళేశ్వరం కూలిందని చేసిన దుష్ప్రచారాన్ని కప్పిపుచ్చు కోవడానికే మోటర్ల ఆన్ చేయడం లేదు. వరద కాలువ ఒపెన్ చేసి మిడ్ మానేరు ఎల్ఎండి ఎందుకు నింపడం లేదో తెలపాలన్నారు. రిజర్వాయర్లన్ని నింపితే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంట పండుతుందన్నారు. ఎరువులు, పంట భీమా,కరెంటు ఇవ్వడానికి ఆఖరికి నీళ్లను ఇచ్చేందుకు కూడా ఈ ప్రభుత్వం రైతులను గోసపెట్టుకుంటుదన్నారు. పదేళ్ళలో ఎన్నడు రైతులు ఎరువు బస్తాల కోసం అరుగుల మీద పడుకోలేదని,కాంగ్రెస్ వచ్చింది మార్పు వచ్చింది మళ్ళీ పాత రోజులు వచ్చాయన్నారు.

చెప్పులను లైన్లో పెట్టి ఆరుగుల మీద పడుకునే రోజులొచ్చాయన్నారు.నేను రాజకీయాల కోసం మాట్లాడటం లేదు రైతుల కోసం మాట్లాడుతున్నా రైతుల పక్షాన మాట్లాడుతన్నా మాజీ నీటి పారుదలశాఖ మంత్రిగా అవగాహనతో మాట్లాడుతున్నానని ధ్వజమెత్తారు. ఇప్పటికెనా కాళేశ్వరం మోటర్లను ఆన్ చేయడం చేతకాకపోతే మేమే వేలాది మంది రైతులతో కదిలి వెళ్లి మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు.

# ఆర్‌ఎస్‌ఎస్‌పై రాహుల్‌గాంధీ విమర్శలు తగదు

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఆర్ఎస్ఎస్‌పై రాహుల్‌గాంధీ విమర్శలు చేయడం తగదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ పతాక ఆవిష్కరణ తర్వాత జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఆర్ఎస్ఎస్ సేవలను కొనియాడుతూ ప్రస్తావించారు. దీనిపై రాహుల్ గాంధీ రకరకాల విమర్శలు గుప్పించారని, రకరకాల మాటలు కూడా మాట్లాడారన్నారు. రాహుల్‌గాంధీ చరిత్ర తెలిసి మాట్లాడాడా? లేక చరిత్ర తెలియక మాట్లాడాడా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో తాను కొత్త పంథాను చూపించుకోవడం కోసం మాట్లాడాడా? అన్నది అర్థం కావడం లేదన్నారు. స్వయంగా ఆయన తాత జవహర్ లాల్ నెహ్రూ, చైనా యుద్ధ సమయంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు చేసిన సేవలను గమనించి, జవాన్లకు అందించిన సహకారాన్ని గుర్తించారన్నారు. ఆ తీరును దృష్టిలో పెట్టుకొని, 1963 జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు స్వయంగా భారత ప్రధాని నెహ్రూ ఆర్ఎస్ఎస్‌ను పాల్గొనాలని కోరుతూ ఆహ్వానించారన్నారు. ఈ విషయం రాహుల్ గాంధీకి తెలియనట్టుందని, దీనికి సంబంధించి దృశ్యాలు చూడవచ్చునని అన్నారు. చైనా భారత్‌పై ఆక్రమణ చేస్తుందని పలు సార్లు హెచ్చరికలు వచ్చాయి. కానీ ప్రభుత్వం, ప్రసార మాధ్యమాలు దానిని సీరియస్‌గా తీసుకోలేదు. చివరికి 1962లో చైనా భారత్‌పై ఆక్రమణ చేసింది. అలాగే భారత్-పాకిస్తాన్ యుద్ధాలలో కూడా స్వయంసేవకులు ప్రభుత్వం, సైన్యానికి అన్ని విధాలా సహకారం అందించారు. కొన్ని సంవత్సరాల తర్వాత గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడానికి పండిట్ నెహ్రూ స్వయంగా సంఘాన్ని ఆహ్వానించారు. సంఘంలోని వారు కూడా దేశభక్తులే అని నెహ్రూ అన్నారన్నారు.

# పేట్‌బషీరాబాద్ సరోగసి కేసు సంచలనం

## ఏజెంట్లుగా నిందితులు .. పలు ప్రైవేట్ ఆస్పత్రులకు నోటీసులు



**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఆగస్టు 17, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సరోగసి కేసులు వేల సంఖ్యలో వెలుగులోకి వస్తుండటం, అటూ అధికారులను, ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ.. ముందుకు దూసుకెళ్తున్నారు. తాజాగా మేడ్చల్ సరోగసి కేసును సుమోటో కేసుగా తీసుకుని పేట్ బషీరాబాద్ పోలీసులు ఎస్ఐఆర్ నమోదు చేశారు. పేట్ బషీరాబాద్ పరిధిలో వెలుగులోకి వచ్చిన సరోగసి రాకెట్ కేసు దర్యాప్తు వేగం అందుకుంది. ఈ కేసులో నిందితురాలు లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్ రెడ్డి పలు ప్రైవేట్ ఆస్పత్రులకు ఏజెంట్లుగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీసులు పలు ప్రముఖ ఆస్పత్రులు, ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు హెగ్డే హాస్పిటల్, లక్స్ హాస్పిటల్, అను టెస్ట్ ట్యూబ్ సెంటర్, ఈవీఎఫ్ ఐవిఎఫ్ సెంటర్, ఫర్టి కేర్, శ్రీ ఫెర్టిలిటీ, అమూల్య ఫెర్టిలిటీ సెంటర్‌లకు శనివారం నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సరోగసి ముఠా ఈ ఆస్పత్రుల ద్వారా దందా కొనసాగించిన అవకాశాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై స్పష్టత కోసం ఆయా ఆస్పత్రుల యాజమాన్యానికి నోటీసులు పంపినట్లు సమాచారం.

**ఇంకా వెలుగులోకి రాబోయే అంశాలు..**

దర్యాప్తు కొనసాగుతున్న దశలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరి ఆర్థిక అవసరాలు, ఇబ్బందులను, మరొకరి సంతాన సాఫల్యత కలను క్యాష్ చేసుకుంటున్నాయి. ఒకరు భర్తప్రాణాలను రక్షించుకునేందుకు సరోగసికి ఒప్పుకుంటే.. మరొక యువతి కుటుంబ అవసరాల కోసం అండం డొనేట్ చేసేందుకు ఒప్పుకుంది. ఇలాంటి అనేక విషయాలు సరోగసి అక్రమ దందా కేసులో వెలుగులోకి వస్తున్నాయి.

**కిడ్నీ ఆపరేషన్ కోసం..**

సరోగసి అక్రమ దందా కేసులో గర్భవతిగా ఉన్న ఓ మహిళ తన భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు సరోగసికి ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన ఈమెకు ఇప్పటికే ఇద్దరు పిల్లలున్నారు. భర్తకు రెండు కిడ్నీలు పాడవడంతో ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఎవరూ సహకరించకపోవడంతో ఆమె సరోగసి దందా చేస్తున్న నారెడ్డుల లక్ష్మీరెడ్డిని సంప్రదించింది.

మహిళ అవసరాన్ని తెలుసుకుని అందుకు సహకరిస్తానని చెప్పి అన్నట్టుగానే భర్తకు ఆపరేషన్ చేయించింది. దీనికి సుమారు రూ.15 లక్షల వరకు చెల్లించినట్లు తెలుస్తుంది. తర్వాత బాధిత మహిళకు సరోగసి చేయించి ఆమెను పద్మానగర్‌లో ఉన్న తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించింది.

**అండానికి రూ.10 వేలు..**

సరోగసి అక్రమ దందా చేస్తున్న మహిళ ఒక్కో అండదానానికి రూ.10 వేలు చెల్లిస్తున్నట్లు చెబుతున్నారు. నెలలో ఓ మహిళ మూడు అండాలను ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి మొత్తంగా రూ.30 వేలు బాధిత మహిళలకు అందిస్తుంది. ఈ క్రమంలోనే ఓ యువతి వద్ద నుంచి అండం సేక రిస్తున్న క్రమంలో విషయం బయటకు వచ్చినట్లు సమాచారం. దీని ఆధారంగానే పోలీసులు ఆకస్మిక తనిఖీలకు వెళ్లి సరోగసి అక్రమ దందా వ్యవహారాన్ని బట్టబయలు చేశారు.

# నకిలీ సరుకుల కేరాఫ్‌గా మారుతున్న న్యూఢిల్లీ

## ఖరీదైన విదేశీ సిగరెట్ల పేరిట కల్తీ వస్తువుల తయారీ

## నికోటిన్ సహా ప్రమాదకర రసాయనాలతో ఇ-సిగరెట్ల తయారీ

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీ నగరం కల్తీ వస్తువుల తయారీకి కేరాఫ్‌గా మారుతోంది. నిన్నటి వరకు కొన్ని రకాల నకిలీ వస్తువుల తయారీ వరకే పరిమితమైన ఢిల్లీ నగరం నేడు ఖరీదైన విదేశీ సిగరెట్ల పేరిట నాసిరకం పొగాకుతో కల్తీ వస్తువుల తయారీతో పాటు నికోటిన్ సహా ప్రమాదకర రసాయనాలతో ఈ..సిగరెట్ల తయారీ కూడా ఎక్కువగా జరుగుతుండడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ఢిల్లీ నగరంలో తయారవుతున్న కల్తీ సరుకు హైదరాబాద్ సహా దేశంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతుండగా ఆయా నగరాలలోని చోటా వ్యాపారులు, నేరగాళ్లు వీటికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ మార్కెట్లను శాసించే స్థాయికి చేరుకోవడం విశేషం. ఢిల్లీ సరుకు అంటే ఒకప్పుడు కచ్చితంగా మంచిదనే పేరుండేది. కానీ నేడు అక్కడ నుంచి వచ్చే సరుకంతా నకిలీదిగా వుంటోందని పోలీసులకు అందుతున్న ఫిర్యాదులు చెబుతున్నాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల దుస్తుల ఉత్పత్తులు మొదలుకొని విద్యుత్ ఉపకరణాలు, సిగరెట్లు, గృహోపకరణాలు, ఆహార వస్తువులు ఇలా అనేక రకాల ఉత్పత్తుల నకిలీకి ఢిల్లీ కేంద్రంగా మారడం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. హైదరాబాద్‌లోని కోఠి, బేగంబజార్ సహా అనేక ప్రాంతాలలో నగర పోలీసులతో పాటు ఢిల్లీ పోలీసులు బడా కంపెనీల ప్రతినిధులతో కలిసి నకిలీ ఉత్పత్తులను అమ్మేవారి కోసం తరచూ సోదాలు జరుపుతున్నారంటే వీటి చలామణి మార్కెట్లో ఏ స్థాయిలో వుందో ఊహించుకోవచ్చు. ఒక్క హైదరాబాదే కాదు దేశంలోని అన్ని ప్రముఖ నగరాలలోనూ ఇదే తరహాలో నకిలీలు రాజ్యమేలుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటీవల కాలంలో నకిలీ ఉత్పత్తుల వెల్లువలో ఎక్కువగా పట్టుబడుతున్నవి నకిలీ విద్యుత్ ఉపకరణాలు, దుస్తులు, నూనెలు, సబ్బులు, ఆహార వస్తువులతో పాటు ఖరీదైన విదేశీ సిగరెట్ల పేరిట నకిలీ, నాసిరకం సిగరెట్లు, నికోటిన్ సహా ప్రమాదకర రసాయనాలతో తయారవుతున్న ఈ..సిగరెట్లు వుంటున్నాయి. ఇతర వస్తువుల విషయం ఎలా వున్నా ఆహార వస్తువులతో పాటు నకిలీ సిగరెట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిని చలామణి చేస్తున్న నేరగాళ్లు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. ముఖ్యంగా గడచిన రెండేళ్ల కాలంలో నకిలీ విదేశీ సిగరెట్లు, నకిలీ ఈ..సిగరెట్ల వరుసగా పట్టుబడుతుండడం గమనార్హం. భారత్‌లో సిగరెట్ ప్రియులకు కొదవలేదన్న సంగతి బహిరంగ రహస్యమే. ఇందులో విదేశీ సిగరెట్లు అంటే మోజుపడే వారు మరింత మంది వుండేది విదితమే. సరిగ్గా ఈ అంశాన్ని సొమ్ము చేసుకుంటున్న స్మగ్లర్లు బీడీల తయారీలో వాడే నాసికరం పొగాకును వాడుతూ అందులో కొంత రంగు, వాసన కలిపి విదేశీ సిగరెట్ల మాదిరిగా చక్కగా ప్యాకింగ్ చేస్తూ వాటిని అనేక నగరాలలోని ఇష్టారాజ్యంగా పంపిణీ చేస్తున్నారు. పట్టుమని అర్థ రూపాయి కూడా ఖరీదు చేయని నకిలీ సిగరెట్లు డీలర్లకు రెండు రూపాయల నుంచి మూడు రూపాయలకు ఇస్తున్నారు. వీటిని కొంటున్న వ్యాపారులు 25 రూపాయల నుంచి 40 రూపాయల వరకు అమ్ముతూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. విదేశీ సిగరెట్ల పేరిట దమ్ము పీలుస్తూ రింగు రింగులుగా పొగ వదులుతున్న పొగరాయుళ్లు తాము తాగేది నకిలీ సిగరెట్ అనేది తెలియక తమ ఆరోగ్యాన్ని తామే పాడు చేసుకుంటున్నారు. సాధారణంగా విదేశీ సిగరెట్లు అంటే ఫారిన్, బ్రిటీష్, జర్మనీ దేశాల సరుకుకు బాగా డిమాండ్ వుంటుంది. ఇదే క్రమంలో నకిలీ సరుకును తయారుచేస్తున్న స్మగ్లర్లు సిగరెట్ ప్రియుళ్ల ఆరోగ్యాన్ని హరిస్తున్నారు.

**కల్తీ ఆహార వస్తువులు, నకిలీ సిగరెట్లతో ప్రమాదంలో ప్రజల ఆరోగ్యం: వైద్య నిపుణులు**

ఇదిలా వుండగా కల్తీ ఆహార వస్తువులతో పాటు నకిలీ సిగరెట్లతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆహార వస్తువుల తయారీ, విక్రయాల విషయంలో సర్కారీ విభాగాలు కఠినంగా వుండాలని వారంటున్నారు. ఇదే సమయంలో నకిలీ సిగరెట్ల క్రయవిక్రయాల లోనూ ఇదేరీతిన వుండాలని వారు చెబుతున్నారు. సిగరెట్ పీల్చడమే ప్రమాదకరం అయినపుడు నకిలీ సిగరెట్ మరింత ప్రమాదకరమని క్యాన్సర్ ఆసత్రి వైద్యులు చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని నగరాలలో నకిలీ సిగరెట్ల అమ్మకాలపై తమకు సమాచారం వుందని, ఈ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులతోపాటు పౌర విభాగాల అధికారులు కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు. కల్తీ సిగరెట్ల వాడకం వల్ల నోటి క్యాన్సర్, గుండె క్యాన్సర్, రక్త క్యాన్సర్‌వంటి ప్రమాదకర జబ్బులు వచ్చే అవకాశాలున్నాయని వారంటున్నారు. సిగరెట్లు వాడుతున్న వారు క్యాన్సర్ బారినపడుతూ నిత్యం తమ వద్దకు వస్తున్నారని, ఇందులో నకిలీ సిగరెట్ల బారిన పడ్డ వారు కూడా వున్నారని వైద్య నిపుణులు తెలిపారు.

18-08pg10 12 ONG_18-08pg10.qxd 8/17/2025 11:33 PM Page 1



# ఆసియా కప్ అత్యధికసార్లు భారత్‌కే

## 16 ఎడిషన్లలో 8 సార్లు విజయం

## శ్రీలంక 6, పాక్2 సార్లు విన్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సందడి మొదలైంది. క్రికెట్ అభిమానుల ఆసక్తి అంతా ఇప్పుడు ఏషియా కప్‌పైనే ఉంది. ఈ మెగా టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి అదే నెల 28 వరకు యూఏఈలోని దుబాయ్, అబుదాబి నగరాల్లో జరగనుంది. ఈసారి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ టోర్నీని నిర్వహిస్తోంది. ఇది ఆసియా కప్ 17వ ఎడిషన్ కావడం విశేషం. ఈసారి ఈ టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. వాస్తవానికి, ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగడం ఇది మూడోసారి మాత్రమే. మిగిలిన 14 సార్లు వన్డే ఫార్మాట్‌లో జరిగింది. ఇప్పటి వరకూ జరిగిన ఏషియాకప్‌లో టీమిండియాదే అత్యధిపత్యం. ఆసియాలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ అయిన ఆసియా కప్‌ను 1984లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రారంభించింది. 2016 నుంచి ఈ టోర్నమెంట్ ఐసీసీ ప్రధాన టోర్నమెంట్ల ఫార్మాట్‌కు అనుగుణంగా వన్డే లేదా టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నమెంట్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించడంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియా కప్ చరిత్రలో భారత్, శ్రీలంక, పాకిస్తాన్ జట్లు ఆధిపత్యం చెలాయించాయి. ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, శ్రీలంక మధ్య జరిగే మ్యాచ్‌లు ఎప్పుడూ థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ఈ టోర్నీలో అత్యధికంగా విజయం సాధించిన జట్టుగా భారత్ నిలిచింది. ఇప్పటివరకు టీమిండియా ఏకంగా 8 సార్లు (1984, 1988, 1991, 1995, 2010, 2016, 2018, 2023) విజేతగా నిలిచింది. ఆ తర్వాత శ్రీలంక 6 సార్లు (1986, 1997, 2004, 2008, 2014, 2022) ట్రోఫీని గెలుచుకుంది. పాకిస్తాన్ కూడా 2 సార్లు (2000, 2012) విజేతగా నిలిచింది. బంగ్లాదేశ్ మూడు సార్లు ఫైనల్‌కు చేరినా, ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేకపోయింది. ఈసారి ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. వీటిని ఒక్కో గ్రూప్‌లో నాలుగు జట్ల చొప్పున రెండు గ్రూప్‌లుగా విభజించారు. భారత్ తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఈ టోర్నీలో అత్యంత ఆసక్తికరమైన విషయం భారత్‌పాకిస్తాన్ మ్యాచ్‌లు. ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, రెండు జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. అంటే కనీసం లీగ్ దశలో ఒక మ్యాచ్ ఆడతాయి. ఒకవేళ ఇరు జట్లు సూపర్ ఫోర్ రౌండ్‌లోకి వెళ్తే, అక్కడ మరోసారి తలపడతాయి. ఇక ఫైనల్‌కు కూడా చేరితే, టైటిల్ కోసం మరోసారి పోరాడతాయి. ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య మూడు హైటెన్షన్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది.

# డ్యూరాండ్ కప్‌లో ఇండియన్ నేవీ ఎఫ్‌టి ఓటమి

## సెమీఫైనల్స్‌కు షిల్లాంగ్



**న్యూఢిల్లీ:** డ్యూరాండ్ కప్ తొలి క్వార్టర్ ఫైనల్‌లో షిల్లాంగ్ లాజోంగ్ ఎఫ్‌సి 2-1 తేడాతో ఇండియన్ నేవీ ఎఫ్‌టిని ఓడించి వరుసగా రెండో సెమీఫైనల్‌కు చేరుకుంది. విజయ్ మరాండి తొలి అర్ధభాగంలో భారత నేవీకి ఆధిక్యాన్ని అందించిన తర్వాత, దమైట్‌ఫాంగ్ లింగ్డో, ఎవర్‌బ్రైట్‌సన్ సనా మైలియంప్డా రెండవ అర్ధభాగంలో చేసిన గోల్స్ ఆతిథ్య జట్టుకు విజయాన్ని అందించాయి. షిల్లాంగ్ లాజోంగ్ 4-3-3 ఫార్మేషన్‌లో ప్రారంభమైంది. ప్రధాన కోచ్ బీరేంద్ర థాపా ఫ్రాంగ్కీ బువామ్, ఎవర్‌బ్రైట్‌సన్ సనా, షీన్ స్టీవెన్‌సన్‌లను మిడ్‌ఫీల్డ్‌లో దమైట్‌ఫాంగ్ లింగ్డో, ట్రెయిమికి లామురోంగ్, గ్లాడీ ఖర్బులితోను, భారత నేవీ హెడ్ కోచ్ రామన్ రాయ్ తన జట్టును సాంప్రదాయ 4-4-2 ఫార్మేషన్‌లో రంగంలోకి దించారు. కెప్టెన్ భాస్కర్ రాయ్ గోల్‌ను కాపాడుతుండగా, శ్రేయాస్ వీజీ, విజయ్ మరాండి బరిలోకి దిగారు. మొదటి అర్ధభాగంలో 35వ నిమిషం వరకు చాలా తక్కువ అవకాశాలు మాత్రమే వచ్చాయి. రెండు నిమిషాల ముగింపులో భారత నేవీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండు ఎండ్లలో గోల్ కీపర్లు అద్భుతమైన సేవ్‌లు చేసేలోపు గోల్ వచ్చింది. రెండవ అర్ధభాగంలో షిల్లాంగ్ లాజోంగ్ సమం చేసే క్రమంలో 69వ నిమిషంలో లక్కీ బ్రేక్‌తో చివరికి దమైట్‌ఫాంగ్ లింగ్డో ఇచ్చిన క్రాస్ బంతి గోల్ చేసింది. 79వ నిమిషంలో యువ ఆటగాడు ఎవర్‌బ్రైట్‌సన్ సనా గెలిచి పెనాల్టీని గోల్‌గా మార్చడంతో షిల్లాంగ్ లాజోంగ్ ఆధిక్యంలోకి వెళ్లి పెనాల్టీని గోల్‌గా మార్చాడు. దీంతో షిల్లాంగ్ లాజోంగ్ సెమీ ఫైనల్‌కు చేరుకుంది.




# స్క్వాష్ బేగా ఓపెన్‌లో.. అనహత్ నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఎస్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్‌లో తొలి పిఎస్ఎ కాపర్ ఫైనల్‌లో అనాహత్ సింగ్ నిష్క్రమించింది. నాల్గవ గేమ్‌లో గాయంతో వాకోవర్ ఇచ్చింది. ఆదివారం ఆస్ట్రేలియాలోని బేగాలో జరిగిన పిఎస్ఎ వరల్డ్ టూర్ ఈవెంట్-2025 ఎస్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్‌లో భారత టీనేజ్ సంచలనం అనహత్ తన తొలి ఫైనల్‌లో రన్నరప్‌గా నిలిచింది. సెమీఫైనల్ సమయంలో చీలమండ గాయం కారణంగా ఆ యువతి తన విజయ పరంపరను కొనసాగించలేకపోయింది, దీంతో ఆమె ఈజిప్టుకు చెందిన హబీబా హానితో జరిగిన నాల్గవ గేమ్‌లో 11-9, 5-11, 8-11, 4-10 తేడాతో ఫైనల్ మ్యాచ్ నుండి వైదొలగాల్సి వచ్చింది. ప్రపంచ 53వ ర్యాంకర్ అనాహత్ ఈ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి వరల్డ్ టూర్‌లో తన తొలి ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆమె మొదటిసారిగా ప్రపంచంలోని టాప్ 50 ర్యాంక్ క్రీడాకారిణుల జాబితాలోకి ప్రవేశించడానికి కూడా సహాయపడుతుంది. ఫైనల్లో, అనాహత్ మెరుగైన ఆరంభాన్ని ఇచ్చి ప్రారంభ గేమ్‌ను 11-9 తేడాతో గెలుచుకుంది. కానీ తర్వాత ఆమె గాయం తీవ్రం కావడంతో ఆమె యువ ఈజిప్షియన్ క్రీడాకారిణి వేగాన్ని అందుకోలేకపోయింది. దీంతో రెండవ గేమ్‌ను కోల్పోయింది. 17 ఏళ్ల ఆమె మూడవ గేమ్‌లో పోరాటం కొనసాగించినా కానీ 8-11తో దగ్గరగా ఓడిపోయింది.

## ఆసియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో

# హృదాన్‌కు స్వర్ణం

## 7 పతకాలతో ముగిసిన భారత్ పోరు




**న్యూఢిల్లీ:** ఆసియా కరాటే యూత్ ఛాంపియన్‌షిప్-2025ను భారత్ 7 పతకాలతో ముగించింది. హ్రిదాన్ జట్టు గతంలో మూడు పతకాలు సాధించిన ప్రదర్శనను మెరుగుపరుచుకోవడంతో ఈ సారి స్వర్ణంతో మెరిసింది. చివరి రోజు ఆదివారం హృదాన్ స్వర్ణంతో టోర్నమెంట్‌ను ముగించాడు. ఈ నెల 12 నుండి చైనాలోని లిన్పింగ్‌లో జరిగిన 2వ ఆసియా యూత్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కరాటే జట్టు స్వర్ణంతో సహా మొత్తం ఏడు పతకాలను గెలుచుకుంది. కుమితేలో 4 మరియు కటాలో 3 పతకాలు గెలుచుకున్న యువ భారత బృందం. అండర్ 14 విభాగంలో హృదాన్ (50 కిలోల కుమితే) స్వర్ణం సాధించగా, కుష్ (40 కిలోల కుమితే) రజతంతో సరిపెట్టుకున్నాడు. క్యాడెట్‌లో లోహిత్ (63 కేజీల కుమితే). రైనా ( అండర్ 10 కటా) కాంస్య పతక విజేతల్లో ఉన్నారు. అండర్ 12 (45 కిలోల కుమితే) విభాగంలో విభు భారత్ పతకాల జాబితాలో మరో కాంస్యం సాధించాడు. హృదాన్, అర్మాన్, కుష్‌లతో కూడిన అండర్ 14 కటా జట్టు, శ్రేయాన్స్, తుషార్, వశిష్ట్‌లతో కూడిన క్యాడెట్, జూనియర్ కటా టీమ్ ఒక్కో కాంస్యం గెలుచుకుంది. కాగా గత ఎడిషన్‌లో భారత బృందం కేవలం మూడు పతకాలు మాత్రమే గెలుచుకుంది.


# మహిళల వన్డేలో భారత్ ఓటమి

## 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం




**న్యూఢిల్లీ:** మహిళల వన్డే మూడో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి చెందింది. 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. అయితే ఇప్పటికే జరిగిన రెండు వన్డే మ్యాచ్‌ల్లో భారత్ గెలుపొంది 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక బ్రిస్బేన్‌లో ఆదివారం జరిగిన మూడో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తడబడింది. ఆస్ట్రేలియా బౌలర్లు తహ్లియా మెక్‌గ్రాత్ (8-0-40-3), అనిక లియారాయ్డ్ (3-0-16-2), ఎల్లా హేవర్డ్ (10-0-40-2), సియన్నా జింజర్ (8.4-0-50-2), లూసీ హ్యామిల్టన్ (10-2-34-1) సత్తా చాటడంతో 47.4 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌట్ అయింది. షెఫాలీ వర్మ (52), యస్తికా భాటియా (42) పోరాటపటిమ కనబర్చి భారత్‌కు ఈ మాత్రం స్కోరైనా అందించారు. వీరు మినహా టీమిండియాలో ఎవరూ రాణించ లేదు. నందిని కశ్యప్ (28), రఘవి బిస్త్ (18) తనుశ్రీ సర్కార్ (17), కెప్టెన్ రాధా యాదవ్ (18), తనుజా కన్వర్ (15) రెండంకెల స్కోర్లు చేయగా, తేజల్ హసబ్నిస (1), మిన్నూ మణి (5), సైమా ఠాకోర్ (0), షబ్నమ్ షకీల్ (7 నాటౌట్) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా ఛేదించింది. ఓపెనరల్ అలిస్సా హీలీ (84 బంతుల్లో 137 నాటౌట్, 23 ఫోర్లు, 3 సిక్సర్లు) సుడిగాలి శతకంతో ఆస్ట్రేలియాను విజయతీరాలకు చేర్చింది. ఆమెకు మరో ఓపెనర్ తహ్లియా విల్సన్ (59), రేచల్ ట్రెనామన్ (21 నాటౌట్) సహకరించారు. కాగా ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ ఈ నెల 21 నుండి ప్రారంభం కానుంది. ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది.

# వాణిజ్యం



## ఇకపై గూగుల్‌లో వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం

### గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వర్చువల్ విధానంలో ఉద్యోగనియామకాలు జరుపుతుంటే నమ్మకం కలిగిన వ్యక్తులు రావడంలేదని గూగుల్‌సిఇఒ సుందర్‌పిచాయ్ అన్నారు. అందుకే గూగుల్‌లో మళ్లీ వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధంచేస్తున్నట్లు వెల్లడించారు. మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నిర్ధారించుకోడానికి అభ్యరునతలను కనీసం ఒకవిడత వ్యక్తిగ ఇంటర్వ్యూలతో పరీక్షించాలని గూగుల్ యోచిస్తోందని పిచాయ్ తెలిపారు. కృత్రిమ మేథ అంటే ఎఐ విస్త1తంగా వ్యాప్తిచెందిందని, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు రిమోట్ జాబ్ ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించవద్దని గూగుల్ ఉదోనయగులు కంపెనీ మేనేజ్‌మెంట్‌ను డిమాండ్‌చేస్తున్నారు. ఉదోనయగంలోకి వచ్చాక అభ్యర్థులు రియల్‌టైమ్ కోడింగ్ సవాళ్లను పరిష్కారించాల్సి ఉంటుందని ఆన్‌లైన్ ఇంటర్వ్యూల సమయంలో కెమేరా బయట ఎఐ సాధనాలను ఉపయోగించడంవల్ల అభ్యర్థుల వాస్తవిక సత్తా తెలియడంలేదన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థుల్లో 50శాతం కంటే ఎక్కువమంది ఎఐ సాధనాలసాయంతోమోసంచేస్తున్నారని నియామక నిర్వాహకులు పేర్కొంటున్నట్లు తెలిపారు. మనమంతా హైబ్రిడ్‌గా పనిచేస్తున్నందున ఇంటర్వ్యూలలో కొంతభాగాన్ని వ్యక్తిగతంగా నిర్వహించడంపై ఆలోచించడం మంచిదని చెపుతున్నారు. గూగుల్ సంస్కృతిని అభ్యర్థులు అర్థంచేస ుకోడానికి ఇది సాయపడుతుందని పిచాయ్ అన్నారు. ఈ సమస్య కేవలం గూగుల్‌కే పరిమితం కాలేదని ఐటిపరిశ్రమ వ్యాప్తం సంక్షోభంగా మారిందన్నారు. ఈ సమస్య సత్వరపరిష్కారానికి కృషిచ ేస్తున్నామని గూగుల్ వైస్‌ప్రెసిడెంట్ బ్రియాన్ ఓంగ్ అన్నారు.



# జిఎస్టీ సంస్కరణలకు రాష్ట్రాలు సహకరించాలి

## ప్రధాని నరేంద్ర మోడీ సూచనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** జిఎస్టీ భావితరం సంస్కరణలకు సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే రాష్ట్రాలకు పంపించామని, వాటి అమలుకు సహకరించాలని ప్రధానిమోడీ విజ్ఞప్తిచేసారు. ఈముసాయిదాలో మార్పులు పేద మధ్యతరగతి ప్రజలతోపాటు వ్యాపారులకు ఎంతోప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఢిల్లీలో రెండు హైవే ప్రాజెక్టుల ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడిన ప్రధానిమోడీ జీఎస్టీ చట్టాన్ని సరళీకృతంచేసి పనున రేట్లను సవరించాలని కేంద్రం భావిస్తోందన్నారు.

ఎన్డీయే దృష్టిలో సంస్కరణలు అనేవి సుపరిపాలన పురోగతిని సూచిస్తాయని సమీప భవిష్యత్తులో వ్యాపార కార్యకలాపాలు మరింత సులువుగా మార్చే లక్ష్యంతోనే సంస్కరణలు అమలుచేసేందుకు నెక్స్ట్‌జెన్ జీఎస్టీతో సిద్ధం అయ్యామని మోడీ అన్నారు. దీపావళినాటికి ఈసంస్కరణలు రెట్టింపు బోనస్ ఇస్తాయన్నారు. జీఎస్టీ సంస్కరణలకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకు కేంద్రం పంపించింది. వీటికి అన్ని రాష్ట్రాలు సహకరిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ఈప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తిచేసారు.

ఈసంస్కరణలప్రతిపాదనలపై చర్చించేందుకు వచ్చేనెలలో జీఎస్టీ కౌన్సిల్‌భేటీ అవుతోందన్నారు. ప్రతిపాదిత రెండు శ్లాబుల విధానాన్ని జీఎస్టీ మండలి ఆమోదిస్తే ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల్లో 12,28 శాతం శ్లాబులు తొలగిపోనున్నాయని 5, 18శాతం శ్లాబులు మాత్రమే ఉంటాయన్నారు. ఇది గేమ్‌ఛేంజర్ సంస్కరణగా మిగిలిపోతుందని నిపుణులు చెపుతున్నారు.


ఆరునెలలపాటు సాగిన చర్చలు డజన్ల సమావేశాల తర్వాత ప్రతిపాది జీఎస్టీ విధానం తెరమీదకు వచ్చిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



## మార్కెట్‌లోకి స్మార్ట్ యమాహా హైబ్రిడ్ స్కూటర్

**చెన్నై, ఆగస్టు 17:** యమాహా దేశీయ మార్కెట్‌లోకి హైబ్రిడ్ స్కూటర్‌ను పరిచయం చేసింది. 125సిసి ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఐదు రకాల్లో లభిస్తోంది. ఫాసినో 125 ఎఫ్‌ఐ హైబ్రిడ్, రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌లు అడ్వాన్స్‌డ్ స్మార్ట్‌ఫీచర్స్, స్టైలిష్ లుక్‌తో తయారుచేసింది. ఈ స్కూటర్‌ప్రారంభ ధర రూ.79,340నుంచి రూ.1,02,790ధరల్లో లభిస్తున్నాయి. స్మార్ట్‌మోటర్ టెక్నాలజీ, సైలంట్ స్టార్ట్ అండ్ స్టాప్ సిస్టమ్, నావిగేషన్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారుచేసింది.

# ఐటి పరిధిలో లేకున్నా రిటర్నులు దాఖిలు చేయాల్సిందే!




**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ గడువు దగ్గర పడుతోంది. ఏటా జూలై ఆఖరు వరకు ఉండే గడువును ఈ సంవత్సరం ప్రభుత్వం సెప్టెంబరు 15 వరకు పొడిగించింది. చాలామంది తాము ఐటిపరిధిలోలేమని రిటర్న్ ఫైల్ చేయాల్సిన అవసరం ఏముందని అనుకుంటారు. అయితే ఆదాయం, పన్ను మినహాయింపు పరిధికి లోబడి ఉన్నా కొన్ని సందర్భాల్లో రిటర్న్ ఫైల్ చేయక తప్పదు. ఆదాయం తక్కువగా ఉన్నా చాలా మంది విదేశీ పర్యటనల్లో జోరుగా ఖర్చు చేస్తుంటారు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ ఖర్చులు రూ.2 లక్షలు లేదా అంతకు మించి ఉంటే వారి ఆదాయం పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా వారు తప్పనిసరిగా ఐటీ రిటర్న్ దాఖలు చేయాలి. ప్రపంచీకరణ పుణ్యమానీ భారతీయులూ పెద్దఎత్తున విదేశాల్లో ఆస్తులు కూడబెడుతున్నారు లేదా విదేశీ కంపెనీల షేర్లు, రుణ పత్రాల్లో మదుపు చేసి వాటిపై వచ్చే డివిడెండ్, వడ్డీ ఆదాయం పొందుతున్నారు. ఇలాంటి వ్యక్తుల ఆదాయం మన దేశంలో పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా.. తప్పనిసరిగా తమ విదేశీ ఆస్తులు, పెట్టుబడులు, ఆదాయ వివరాలతో ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) లో మీ ఆదాయం నుంచి టీడీఎస్ లేదా టీసీఎస్ రూ.25,000 లేదా అంతకు మించి ఉన్నా ఐటీ రిటర్న్ చేయడం తప్పనిసరి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి వ్యాపార అమ్మకాలు, టర్నోవర్, ఆదాయం రూ.60 లక్షలు మించితే ఆ వ్యక్తి తప్పనిసరిగా రిటర్న్ ఫైల్ చేయాలి. అదే వృత్తి నిపుణులైతే వార్షిక ఆదాయం రూ.10 లక్షలు మించితే తప్పనిసరిగా రిటర్న్ దాఖలు చేయాలి. ఆర్థిక సంవత్సరంలో మీ వార్షిక కరెంటు బిల్లు రూ.2 లక్షలు లేదా అంతకు మించి ఉంటే తప్పనిసరిగా ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి. మీ వార్షిక ఆదాయం పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా, ట్యాక్స్ రిఫండ్ ఏమైనా ఉంటే, ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం తప్పనిసరి. ఈ రిటర్న్‌లోని సమాచారాన్ని సరిచూసుకునే ఆదాయ పన్ను శాఖ రిఫండ్ జారీ చేస్తుంది. ఏ వ్యక్తికైనా ఒక ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు కరెంట్ ఖాతాలో అయితే రూ.కోటి లేదా అంతకు మించి, సేవింగ్స్ బ్యాంకు ఖాతాలో అయితే రూ.50 లక్షలు లేదా అంతకు మించి డిపాజిట్లు ఉంటే వారు తప్పనిసరిగా ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి. వార్షిక ఆదాయం పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా పెట్టుబడి లాభాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ) మినహాయింపు కోరుకునే వ్యక్తులూ తప్పనిసరిగా ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి.




# ట్యారిఫ్ భయాలను అధిగమించే కొత్త జిఎస్టీ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రతిపాదిత జిఎస్టీ సంస్కరణలను నెక్స్ట్ జెన్‌జీఎస్టీగా అధికారులు చెపుతున్నారు. సింగిల్ ట్యాక్స్ శ్లాబ్‌గా మారే అవకాశం ఉందని చెపుతున్నారు. కొత్త జీఎస్టీ విధానంలో ఐదుశాతం, 18శాతం శ్లాబులు మాత్రమే ఉండటంతో ఆర్థికవ్యవస్థ ఉత్తేజితం చేస్తుందని సదరు అధికారి తెలిపారు. టారిఫ్ భయాలను అధిగమించేలాచేస్తుందన్నారు జీఎస్టీ మండలి ఆమోదిస్తే ఇకపై 5,18 శ్లాబులు మాత్రమే ఉంటాయని అంటున్నారు. ఇదొక గేమ్‌ఛేంజర్ సంస్కరణ అని చెపుతున్నారు నిత్యావసరాలన్నింటిపైనా ఇక ఐదుశాతం జీఎస్టీ ఉంటుంది. జీఎస్టీ మండలి సమావేశంలో ఆమోదం పొందితేపన్నురేట్ల ఆధిక్యం ముగుస్తుందని, స్థిరత్వాన్ని తెస్తుందని అంచనా. ఇదే కొనసాగితే బహుశా 2047 నాటికి ఒకే శ్లాబ్ జీఎస్టీ స్థాయికి చేరతామనిజీఎస్టీ అధికారులే చెపుతున్నారు. ఇదే విధానం అమలులోకి వస్తే దేశం అభివృద్ధిచెందిన దేశాల జాబితాలోకి మారిపోతుందన్నారు. అప్పుడు ఇక దేశవ్యాప్తంగా ఒకే శ్లాబులో జీఎస్టీ కొనసాగుతుందని అధికారులు చెపుతున్నారు. ప్రతిపాదిత జిఎస్టీ విధానంలో సామాన్యుడి అవసరాలన్నీ కూడా ఐదుశాతం శ్లాబ్‌లోనే ఉంటాయి. ధరలు తగ్గడంతో వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది. తక్కువ పన్నులు విధించడం అంటే ప్రజల జేబుల్లో మరింతగా ఆదాచేయడమేని ప్రభుత్వం చెపుతోంది. ఆరునెలలపాటు జరిగిన సుదీర్ఘ తర్జనబర్జనల తర్వాత ఈ కొత్త నెక్స్ట్‌జెన్ జిఎస్టీ అమలుకువచ్చిందన్నారు.

# ఈవారం ఏడు పబ్లిక్ ఇష్యూలు!




**ముంబయి, ఆగస్టు 17:** మార్కెట్లలోకి ఈవారం ఏడు పబ్లిక్ ఇష్యూలు వస్తున్నాయి. మెయిన్‌బోర్డులో విక్రమ్‌సోలార్, శ్రీజీ షిప్పింగ్, జెమ్ ఏరోమాటిక్స్, పటేల్ రిటైల్ మంగళ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్‌లు ఇష్యూకు వచ్చాయి. వీటిలో మంగళ్ ఎలక్ట్రికల్ 28న స్టాక్ ఎక్ఛేంజిల్లో నమోదు అవుతుండగా మిగిలి నాలుగు కూడా 26న నమోదవుతున్నాయి. ఎస్ఎంఇ విభాగంలో రెండు కొత్త పబ్లిక్ ఇష్యూలు ఉన్నాయి. స్టూడియో ఎల్ఎస్‌డి, ఎల్జీటీ బిజినెస్ కనెక్షన్‌లు ఉన్నాయి. ప్రధాన ఇష్యూల్లో ఈవారం బ్లూస్టోన్ జ్యూయెలరీ 19వ తేదీ రెగాల్ రీసోర్సెస్ 20న నమోదవుతున్నాయి. ఎస్ఎంఇ విభాగంలో 18న ఎఎన్‌బీ మెటల్‌క్యాస్ట్, స్టార్ ఇమేజింగ్; మెడిస్టెప్ హెల్త్‌కేర్, 19న ఇకోడెక్స్ పబ్లిషింగ్, 20న మహీంద్ర రియాల్టర్స్ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌పై నమోదవుతూన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps